# 10 వ తరగతి సాంఘిక శాస్త్రం

# పేపర్ – I మరియు పేపర్ – II

# సమాచార నైపుణ్యాలు మరియు

# పట నైపుణ్యాలు

## Prepared by

K. Venkata Rao, S.A.(S.S.),
M.C.H.School, Kaspa,
Viziangaram Municipal Corporation
PH. NO. 9247166939

ఉపాధ్యాయ మిత్రులకు మనవి:


- ఈ మెటీరియల్ లో ఎక్కడైనా తప్పులు మీరు గమనించినట్లయితే లేదా ఇంకేపైనా సందేహాలు ఉంటే దయచేసి ఈ ఫోన్ నెంబర్ లో సంప్రదించండి.

## 1. భారత దేశం : భౌగోళిక స్వరూపాలు





పటం 1 : ప్రపంచ పటంలో భారతదేశం

1. ఖండాలు ఎన్ని? భారతదేశం ఏ ఖండం లో ఉంది? జ. ఖండాలు ఏడు. భారతదేశం ఆసియా ఖండంలో ఉంది.
2. అతిపెద్ద ఖండం ఏది? అతి చిన్న ఖండం ఏది? జ. అతిపెద్ద ఖండం ఆసియా; అతి చిన్న ఖండం ఆస్ట్రేలియా.
3. మంచుతో కప్పబడిన ఖండం ఏది? జ. అంటార్కిటికా
4. జనం నివసించని ఖండం ఏది? జ. అంటార్కిటికా
5. మహాసముద్రాలు ఎన్ని?అతి పెద్ద సముద్రం ఏది? జ. మహా సముద్రాలు ఐదు. అతి పెద్ద సముద్రం పసిఫిక్ మహాసముద్రం
6. అతి చిన్న సముద్రం ఏది? ఆర్కిటిక్ మహా సముద్రం
7. యూరప్ కి పశ్చిమాన ఉన్న సముద్రం ఏది? జ. అట్లాంటిక్ మహా సముద్రం
8. ఉత్తర అమెరికా కి ఆసియా కి మధ్య ఉన్న సముద్రం ఏది? పసిఫిక్ మహా సముద్రం
9. అక్షాంశాలు ఎన్ని? జ. 181
10. రేఖాంశాలు ఎన్ని? జ. 360
11. కర్కట రేఖ, భూమధ్య రేఖ, మకర రేఖ ఈ మూడూ ఏ ఖండం గుండా పోతున్నాయి? జ. ఆఫ్రికా
12. పూర్తిగా దక్షిణార్థ గోళం లో ఉన్న ఖండం ఏది? జ. ఆస్ట్రేలియా
13. పూర్తిగా ఉత్తరార్థ గోళం లో ఉన్న ఖండాలు ఏవి? జ. ఉత్తర అమెరికా మరియు యూరప్
14. భారతదేశం అక్షాంశాల రీత్యా ఏ అర్థ గోళం లో ఉంది? జ. ఉత్తరార్థ గోళం లో ఉంది.
15. భారతదేశం రేఖాంశాల రీత్యా ఏ అర్ధ గోళం లో ఉంది? జ. తూర్పు అర్ధ గోళంలో లేదా పూర్వార్థ గోళం లో
16. యూరప్ ని, ఆసియా ని కలిపి ఏమంటారు? జ. యూరేసియా
17. ప్రపంచ భూ భాగమంతా ఏ రెండు ప్రధాన భూ ఖండాల నుండి ఏర్పడ్డాయి? జ. అంగారా భూమి, గోండ్వానా భూమి
18. భారతదేశం ఏ ప్రధాన భూ ఖండం నుండి ఏర్పడింది? జ. గోండ్వానా భూమి నుండి ఏర్పడింది.
19. అక్షాంశాల ఉపయోగమేమి? జ. ఉష్ణోగ్రత ను మరియూ ఒక ప్రదేశం యొక్క ఉనికి ని తెలుసుకోవచ్చు.
20. రేఖాంశాల ఉపయోగమేమి? జ. కాలాన్ని మరియూ ఒక ఒక ప్రదేశం యొక్క ఉనికి ని తెలుసుకోవచ్చు.
21. $0^0$ అక్షాంశాన్ని ఏమంటారు? జ. భూ మధ్య రేఖ
22. $0^0$ రేఖాంశాన్ని ఏమంటారు? జ. గ్రీనిచ్ రేఖాంశం




పటం 2 : భారతదేశం-ఉత్తర దక్షిణ, తూర్పు-పడమరల విస్తీర్ణం, ప్రామాణిక రేఖాంశం

1. భారతదేశాన్ని ఇంచుమించు రెండు సమభాగాలుగా చేసే రేఖ ఏది? జ. కర్కాట రేఖ
2. భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఏది? జ. 82 ½ డిగ్రీల తూర్పు రేఖాంశం.
3. 23 ½ డిగ్రీల ఉత్తర అక్షాంశాన్ని ఏమంటారు? జ. కర్కాట రేఖ
4. భారత భూబాగంలో అన్నిటి కంటే ఉత్తరాన ఉన్న అక్షాంశం ఏది? జ. $37^0$ $6^{\mathrm{I}}$ ఉత్తర అక్షాంశం
5. భారత భూభాగంలో అన్నిటి కంటే దక్షిణాన ఉన్న అక్షాంశం ఏది? జ. $8^0$ $4^{\mathrm{I}}$ ఉత్తర అక్షాంశం
6. భారత భూ భాగం లో అన్నిటి కంటే తూర్పున ఉన్నరేఖాంశం ఏది? జ. $97^0$ $25^{\mathrm{I}}$ తూర్పు రేఖాంశం
7. భారత భూ భాగంలో అన్నిటి కంటే పశ్చిమాన ఉన్న రేఖాంశం ఏది? జ. $68^0$ $7^{\mathrm{I}}$ తూర్పు రేఖాంశం
8. భారత దేశం తూర్పు పడమరులుగా ఎన్ని కిలోమీటర్లు కలదు? జ. 2933 కి. మీ.
9. భారతదేశం ఉత్తర దక్షిణలు గా ఎన్ని కిలోమీటర్లు కలదు? జ. 3214 కి. మీ.
10. 23 ½ $^0$ ఉత్తర అక్షాంశం (కర్కట రేఖ) ఎన్ని రాష్ట్రాల గుండా పోతుంది? జ. 8
    (గుజరాత్, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్ఘడ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, త్రిపుర, మిజోరం)
11. 82 ½ $^0$ తూర్పు రేఖాంశం ఎన్ని రాష్ట్రాల గుండా పోతుంది? జ. 5
    (ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్ ఘడ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్)
12. భారతదేశంతో భూ సరిహద్దు గల దేశాలెన్ని? జ. 7
    ( పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్, చైనా, భూటాన్, మయన్మార్, బంగ్లాదేశ్)
13. భారతదేశానికి వాయవ్య భాగం లోని సరిహద్దు దేశం ఏది? జ. పాకిస్తాన్
14. భారతదేశం తూర్పున ఏ దేశంతో సరిహద్దు కలిగి ఉంది? జ. మయన్మార్
15. మూడు వైపులా భారతదేశం సరిహద్దుగా కలిగిన దేశమేది? జ. బంగ్లాదేశ్
16. 82 ½ $^0$ తూర్పు రేఖాంశం మన దేశంతో పాటు ఇంకా ఏ ఏ దేశాల గుండా పోతంది? జ. చైనా, నేపాల్
17. మూడు సముద్రాలు కలుస్తున్న ప్రదేశం ఏది? జ. కన్యాకుమారి
18. లక్ష దీవులు ఏ సముద్రం లో ఉన్నాయి? జ. అరేబియా సముద్రంలో
19. అండమాన్ నికోబార్ దీవులు ఏ సముద్రంలో ఉన్నాయి? జ. బంగాళాఖాతంలో
20. భారత్, మయన్మార్ లతో సరిహద్దు గల దేశం ఏది? జ. బంగ్లాదేశ్ లేదా చైనా





1. నర్మదా నదికి దక్షిణాన ఉన్న త్రిభుజాకార పీఠభూమి ని ఏమంటారు? దక్కన్ పీఠభూమి
2. ద్వీపకల్ప పీఠభూమిని ప్రధానంగా రెండుగా విభజిస్తారు. అవి 1. మధ్య ఉన్నత భూములు రెండవది ఏది?
   జ. దక్కన్ పీఠభూమి
3. మధ్య ఉన్నత భూములు లో ఉన్న ముఖ్యమైన పీఠభూమి ఏది? జ. మాల్వా పీఠభూమి (మధ్య ఉన్నత భూములు లో బుందేల్ ఖండ్ పీఠభూమి, భాగేల్ ఖండ్ పీఠభూమి, చోటానాగపూర్ పీఠభూములు కూడా ఉన్నాయి)
4. ఏ పీఠభూమి ఖనిజ వనరులకు ప్రసిద్ధి? జ. చోటానాగపూర్ పీఠభూమి
5. నీలగిరి పర్వతాలు ఎక్కడ పడమటి కనుమలను కలుస్తాయి? జ. గూడలూరు వద్ద
6. తూర్పు నుంచి పడమరకు ప్రవహించే రెండు నదుల పేర్లు రాయండి? జ. నర్మదా, తపతి
7. దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దు గా ఉన్న పర్వతాలేవి? జ. సాత్పురా పర్వతాలు
8. దక్కన్ పీఠభూమికి దక్షిణ సరిహద్దు గా ఉన్న పర్వతాలేవి? జ. నీలగిరి కొండలు
9. అతి పెద్ద ద్వీపకల్ప నది ఏది? జ. గోదావరి
10. ద్వీపకల్ప పీఠభూమికి వాయవ్యాన ఉన్న పర్వతాలేవి? జ. ఆరావళి పర్వతాలు
11. పశ్చిమ తీర మైదానం ఎక్కడి నుండి ఎంతవరకూ వ్యాపించి ఉంది? జ. రాన్ ఆఫ్ కచ్ నుండి కన్యాకుమారి వరకూ
12. తూర్పు తీర మైదానం ఎక్కడి నుండి ఎంతవరకూ వ్యాపించి ఉంది? జ. మహానది నుండి కావేరీ డెల్టా వరకూ
13. పశ్చిమ కనుమలలో ఎత్తైన శిఖరం ఏది? జ. అనైముడి
14. తూర్పు కనుమలలో ఎత్తైన శిఖరం ఏది? జ. అరోమ కొండ
15. నీలగిరి కొండలలో ఎత్తైన శిఖరం ఏది? జ. దొడబెట్ట
16. దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం ఏది? జ. అనైముడి
17. ముంబయి ఏ రాష్ట్రం లో ఉంది? జ. మహారాష్ట్ర
18. అజ్మీర్ ఏ రాష్ట్రం లో ఉంది? జ. రాజస్థాన్
19. నాగపూర్ ఏ రాష్ట్రం లో ఉంది? జ. మహారాష్ట్ర
20. భారతదేశానికి మధ్య భాగంలో ఉన్న పర్వతాలు ఏవి? జ. వింధ్య, సాత్పురా పర్వతాలు
21. తమిళనాడు లో ప్రవహిస్తున్న ప్రధానమైన నది ఏది? జ. కావేరీ
22. ఒడిసా లో ప్రవహిస్తున్న ప్రధానమైన నది ఏది? జ. మహానది
23. దక్కన్ పీఠభూమి లోని రెండు ముఖ్యమైన నగరాలు ఏవి? జ. హైదరాబాదు, బెంగళూరు
24. నర్మదా నదికి ఉత్తారాన ఉన్న పీఠభూమి ఏది? జ, మాళ్వా పీఠభూమి

24. రెండవ అతి పెద్ద ద్వీపకల్ప నది ఏది? జ. కృష్ణా

25. పశ్చిమ తీర మైదానం లో ఉన్న నగరమేది? జ. ముంబై
26. దక్కన్ పీఠభూమి ఏ వైపుకి వాలి ఉంది? జ. తూర్పు వైపుకి
27. చెన్నై ఏ రాష్ట్రం లో ఉంది? జ. తమిళనాడు
28. పూనే ఏ రాష్ట్రం లో ఉంది? జ. మహారాష్ట్ర
29. తూర్పు తీర మైదానం లో ఉన్న నగరమేది? జ. చెన్నై

# 2. అభివృద్ధి భావనలు




పటం 1 : మానవాభివృద్ధిని సూచించు ప్రపంచ పటం. వివిధ ఖండాలలో మానవాభివృద్ధి తీరుతెన్నులను గమనించండి

1. ఈ పటం దేనిని సూచిస్తుంది?

   జ. వివిధ ఖండాలలోని వివిధ దేశాలలో మానావాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో తెలేయజేస్తుంది.

2. మానవాభివృద్ధి అంటే ఏమిటి?

   జ. మానవుల ఆరోగ్యం, విద్య మొదలైన అంశాలలో జరిగిన అభివృద్ధిని మానవాభివృద్ధి అంటారు.

3. ఉత్తర అమెరికా లోని అత్యధిక మానవాభివృద్ధి గల దేశాలను పేర్కొనండి?

   జ. అమెరికా, కెనడా

4. దక్షిణ అమెరికా లోని అత్యధిక మానవాభివృద్ధి గల దేశాలను పేర్కొనండి?

   జ. అర్జెంటీనా, చిలీ

5. దక్షిణ అమెరికా లోని మధ్యస్థ మానవాభివృద్ధి వర్గానికి చెందిన దేశాలను పేర్కొనండి? జ. బొలీవియా, ఉరుగ్వే

6. యూరప్ లోని అత్యధిక మానవాభివృద్ధి గల దేశాలను పేర్కొనండి?

   జ. యునైటెడ్ కింగ్ డమ్, పోర్చుగల్, స్పెయిన్, ఫ్రాన్స్, జర్మనీ, నార్వే, స్వీడన్, ఫిన్ లాండ్ మొదలైనవి

7. చైనా, రష్యాలు మానవాభివృద్ధి లో ఏ వర్గానికి చెందిన దేశాలు?

   జ. అధిక మానవాభివృద్ధి వర్గానికి

8. భారత దేశం మానవాభివృద్ధి లో ఏ వర్గానికి చెందిన దేశం?

   జ. మద్యస్థ మానవాభివృద్ధి వర్గానికి

9. అల్ప మానవాభివృద్ధి వర్గానికి చెందిన దేశాలేవి?

   జ. నేపాల్, పాకిస్తాన్, నైజీరియా, ఇథియోపియా, సూడాన్ మొదలైన దేశాలు

10. మానవాభివృద్ధి కి సంబంధించిన సమాచారం లేని దేశాలేవి?

    జ. సోమాలియా, దక్షిణ సూడాన్, గ్రీన్ లాండ్ మొదలైనవి.

11. ఏ ఖండం లో అల్ప మానవాభివృద్ధి వర్గానికి చెందిన దేశాలు ఎక్కువగా ఉన్నాయి?

    జ. ఆఫ్రికా ఖండం లో

| **రాష్ట్రం** | **2012 సం. లో తలసరి ఆదాయం (రూ. లో)** |
|---|---|
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్ ప్రదేశ్ | 74,000 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| పాకిస్థాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.6 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

1. మానవ అభివృద్ధి నివేదిక 2013 లో మొత్తం ఎన్ని దేశాలను పోల్చారు? జ. 177
2. మానవ అభివృద్ధి నివేదిక 2013 ను ఎవరు తయారుచేసారు? జ. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు న్ డి పి)
3. మానవ అభివృద్ధి నివేదిక 2013 లో దేశాలను ఏవిధంగా పోల్చారు?
   జ. ప్రజల విద్యాస్థాయి, ఆరోగ్య స్థితి, తలసరి ఆదాయాలను బట్టి పోల్చారు.
4. సగటున బడిలో గడిపిన సంవత్సరాలు ను లెక్కించడానికి ఏ వయసు వారిని తీసుకున్నారు?
   జ. 25 సంవత్సరాల వయసు దాటిని వారిని తీసుకొని, వారు బడిలో గడిపిన సంవత్సాలకు సగటు లెక్కించారు.
5. పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు ను ఏవిధంగా లెక్కించారు?
   జ. ప్రస్తుతం బడిలో పిల్లలు చేరుతున్న దాన్ని బట్టి బడి ఈడు పిల్లలు బడిలో ఎన్ని సంవత్సరాలు ఉంటారన్న అంచనా ను పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు గా తీసుకున్నారు.
6. తలసరి ఆదాయాన్ని ఏ కరెన్సీలో లెక్కించారు? జ. అమెరికన్ డాలర్లలో
7. మానవ అభివృద్ధి నివేదిక సూచికలో భారతదేశం కంటే అన్ని విషయాలలో మెరుగైన స్థానంలో ఉన్న దేశం ఏది? జ. శ్రీలంక
8. మానవ అభివృద్ధి సూచిక తయారీ లో పరిగణనలోకి తీసుకొనబడే అంశాలు ఏవి?
   జ. తలసరి ఆదాయం, ఆయు:ప్రమాణం, సగటున బడిలో గడిపిన సంవత్సరాలు, పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు
9. అతి తక్కువ తలసరి ఆదాయం గల దేశాన్ని పేర్కొనండి. జ. నేపాల్
10. మానవాభివృద్ధి నివేదికలో భారతాదేశం మెరుగుపడడానికి రెండు సూచనలు రాయండి.
    జ. 1. వైద్య సదుపాయాలు మెరుగుపరచాలి. 2. నాణ్యమైన విద్యను అందించాలి.
11. ఆయు: ప్రమాణం అంటే ఏమిటి? జ. వ్యక్తి జీవించే సగటు కాలం
12. భారతదేశం, శ్రీలంక కు ఆయు: ప్రమాణం లో ఎన్ని సంవత్సరాల తేడా ఉంది? జ. 9.3 స.వత్సరాలు (75.1 – 65.8)
13. భారతదేశంకంటే తలసరి ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ, ఆయు: ప్రమాణం లో మెరుగ్గా ఉన్న దేశాలేవి? జ. బంగ్లాదేశ్, నేపాల్
14. భారతదేశం కంటే తలసరి ఆదాయం తక్కువగా ఉన్నప్పటికీ, సగటున బడిలో గడిపిన సంవత్సరాలు లో మెరుగ్గా ఉన్న దేశాలేవి? జ. పాకిస్తాన్, బంగ్లాదేశ్
15. మానవాభివృద్ధి సూచిక లో భారతదేశం యొక్క స్థానం ఎంత? జ. 136
16. మానవాభివృద్ధి నివేదిక లో ఒకే స్థానం లో గ దేశాలేవి? జ. పాకిస్తాన్, బంగ్లాదేశ్
17. పాకిస్తాన్ కంటే తక్కువ తలసరి ఆదాయం కలిగి ఉన్నప్పటికీ, దాంతో సమానమైన స్థానం సంపాదించిన దేశం ఏది? జ. బంగ్లాదేశ్.
18. పాకిస్తాన్ కంటే తక్కువ తలసరి ఆదాయం కలిగి ఉన్నప్పటికీ, దాంతో సమానమైన స్థానాన్ని బంగ్లాదేశ్ పొందడానికి కారణం?
    జ. ఆయు: ప్రమాణం లో, పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు లో పాకిస్తాన్ కంటే బంగ్లాదేశ్ ముందు ఉండడం.

హిమాచల్ ప్రదేశ్ లో ప్రగతి

| | హిమాచల్ ప్రదేశ్ | | భారతదేశం | |
|---|---|---|---|---|
| | 1993 | 2006 | 1993 | 2006 |
| (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 39 | 60 | 28 | 40 |
| (6 సంవత్సరాలు మించిన) మగపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం | 57 | 75 | 51 | 57 |

1. 2006 లో హిమాచల్ ప్రదేశ్ లో (6 సంవత్సరాలు మించిన) ఆడపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం ఎంత? జ. 60%

2. పై పట్టిక ను విశ్లేషించండి.

   జ. 1. 1993 లోనూ మరియూ 2006 లోనూ ఆడపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం భారతదేశం కంటే హిమాచల ప్రదేశ్ లో ఎక్కువగా ఉంది.

   2. 1993 లోనూ మరియూ 2006 లోనూ మగపిల్లల్లో 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం భారతదేశం కంటే హిమాచల ప్రదేశ్ లో ఎక్కువగా ఉంది.

3. 5 సం.ల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన వారి శాతం భారతదేశం కంటే హిమాచల ప్రదేశ్ లో ఎక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?

   జ. హిమాచల్ ప్రభుత్వం, అక్కడి ప్రజలు విద్యపై ఎంతో ఆసక్తి చూపారు. ప్రభుత్వం బడ్జెట్ లో విద్య పై ఎక్కువ మొత్తం ఖర్చు చేసింది. ఎక్కువ సంఖ్యలో పాఠశాలలను తెరిచి, ఉచితంగా లేదా నామమాత్రపు ఖర్చుకి విద్యను అందించారు.

---

**పట్టిక – రెండు దేశాలను పోల్చటం**

| దేశం | 2001 లో పౌరుల నెలసరి ఆదాయం (రూపాయలలో) | | | | | |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | సగటు |
| దేశం "క" | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | 10,000 |
| దేశం "గ" | 500 | 500 | 500 | 500 | 48000 | 10,000 |

1. రెండు దేశాల సగటు ఆదాయం ఒకేలా ఉండడానికి కారణం ఏమిటి?

   జ. రెండు దేశాలలో ప్రజల మొత్తం ఆదాయం, మొత్తం ప్రజల సంఖ్య సమానంగా ఉండడం వలన సగటు ఆదాయాలు కూడా ఒకేలా ఉన్నాయి.

2. దేశం "క" యొక్క జాతీయాదాయం ఎంత? రూ. 50,000
3. దేశం "గ" యొక్క జాతీయాదాయం ఎంత? రూ. 50,000
4. ఏ దేశంలో ప్రజల మధ్య అంతరాలు (తేడాలు) ఎక్కువగా ఉన్నాయి? జ. దేశం "గ" లో
5. ఏ దేశంలో నీవు నివసించాలనుకుంటావు? ఎందుకు?


   జ. దేశం "క" లో నివసించాలనుకుంటాను. ఆ దేశంలో ప్రజల ఆదాయాలు ఇంచుమించు సమానంగా ఉన్నాయి.

6. తలసరి ఆదాయానికి ఉన్న పరిమితి ఏమిటి?

   జ. ప్రజల మధ్య ఈ ఆదాయం ఎలా పంపిణీ అయిందో తలసరి ఆదాయం తెలియచేయదు. అంటే ప్రజల మధ్య అంతరాలను వెల్లడి చేయదు. కాబట్టి కేవలం తలసరి ఆదాయాన్ని బట్టి దేశాలను పోల్చడం సరియైనది కాదు.

# 3.ఉత్పత్తి, ఉపాధి

ఈ కింది చార్టు రెండు వేరు వేరు సంవత్సరాలు, 1972-73, 2009-10లకు భారతదేశ స్థూల దేశీయోత్పత్తి విలువను చూపిస్తుంది. 37 సంవత్సరాలలో మొత్తం ఉత్పత్తి పెరిగిన తీరును మీరు చూడవచ్చు.




గ్రాఫ్ 1 : వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల వారీగా స్థూల దేశీయోత్పత్తి

చార్టు చూసి ఈ ప్రశ్నలకు జవాబులివ్వండి :

- 1972-73లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది?
- 2009-10లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది?
- ఖాళీని పూరించండి :

1972-73, 2009-10 సంవత్సరాల మధ్య భారతదేశంలో మొత్తం వస్తువులు, సేవల ఉత్పత్తి సుమారుగా ........... రెట్లు పెరిగింది.

1. 1972 – 73 లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది? జ. వ్యవసాయ రంగం
2. 1972 – 73 లో వ్యవసాయ రంగం యొక్క ఉత్పత్తి ఎంత? జ. 2,43,082 కోట్ల రూపాయలు.
3. 1972 – 73 లో స్థూల దేశీయోత్పత్తి ఎంత? జ. 5,86,346 కోట్ల రూపాయలు.
4. 2009 – 10 లో సేవల రంగం యొక్క ఉత్పత్తి ఎంత? జ. 25,78,165 కోట్ల రూపాయలు
5. 2009 – 10 లో స్థూల దేశీయోత్పత్తి ఎంత? జ. 45,16,071 కోట్ల రూపాయలు
6. 2009 – 10 లో అధిక ఉత్పత్తి ఉన్న రంగం ఏది? జ. సేవల రంగం
7. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య స్థూల దేశీయోత్పత్తి సుమారుగా ఎన్ని రెట్లు పెరిగింది? జ. 7.7 రెట్లు
8. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య వ్యవసాయరంగంలో ఉత్పత్తి సుమారుగా ఎన్ని రెట్లు పెరిగింది? జ. 3.1 రెట్లు
9. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి సుమారుగా ఎన్ని రెట్లు పెరిగింది? జ. 8.8 రెట్లు
10. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య సేవల రంగంలో ఉత్పత్తి సుమారుగా ఎన్ని రెట్లు పెరిగింది? జ. 12.3 రెట్లు
11. స్థూల దేశీయోత్పత్తి అంటే ఏమిటి?
    జ. ఒక దేశంలో, ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన అన్ని అంతిమ వస్తువులు, సేవల విలువను (మార్కెట్ విలువను) స్థూలదేశీయోత్పత్తి అంటారు. (లేదా) మూడు రంగాల ఉత్పత్తిని కలిపితే స్థూలదేశీయోత్పత్తి వస్తుంది.
12. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య ఏ రంగంలో అభివృద్ధి తక్కువగా ఉంది? జ. వ్యవసాయ రంగంలో
13. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య ఏ రంగంలో అభివృద్ధి ఎక్కువగా ఉంది? జ. సేవల రంగంలో
14. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య సేవల రంగం అభివృద్ధి చెందడానికి కారణం ఏమిటి?
    జ. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి, పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి ప్రాధాన్యత మారడం.
    శాస్త్ర, సాంకేతిక రంగాలలో వచ్చిన మార్పుల వల్ల సేవల రంగంలో అనేక రకాల కొత్త కార్యకలాపాలు చేరడం.
15. అభివృద్ధి చెందిన దేశాలలో ఏ రంగం ఎక్కువగా అభివృద్ధి చెందింది? జ. సేవల రంగం

స్థూలదేశీయోత్పత్తి పెరుగుదల రేటు

| ఆర్థిక సంవత్సరం | స్థూలదేశీయోత్పత్తి రూపాయలు (కోట్లలో) | స్థూలదేశీయోత్పత్తి పెరుగుదల రేటు |
|---|---|---|
| 2009 - 10 | 45,16,000 | --- |
| 2010 - 11 | 49,37,000 | 9.32% |


| | | |
|---|---|---|
| 2011 - 12 | 52,44,000 | 6.22% |
| 2012 - 13 | 55,05,000 | 4.98% |

1. స్థూలదేశీయోత్పత్తి 2012 – 13 లో ఎంత పెరిగింది? జ. 2,61,000 కోట్ల రూపాయలు (55,05,000 – 52,44,000)
2. స్థూలదేశీయోత్పత్తి పెరుగుదల రేటు ను ఏ విధంగా లెక్కిస్తారు?
   జ. {(ప్రస్తుత సంవత్సరం స్థూలదేశీయోత్పత్తి – గత సంవత్సరం స్థూలదేశీయోత్పత్తి) / గత సంవత్సరం స్థూలదేశీయోత్పత్తి} x 100
3. 2011 – 12 లో స్థూలదేశీయోత్పత్తి పెరుగుదల రేటు ఎంత? జ. 6.22%
4. ఏ ఆర్థిక సంవత్సరంలో స్థూలదేశీయోత్పత్తి పెరుగుదల రేటు ఎక్కువగా ఉంది? జ. 2010 – 11 లో
5. ఏ ఆర్థిక సంవత్సరంలో స్థూలదేశీయోత్పత్తి తక్కువగా పెరిగింది? జ. 2012– 13 లో
6. స్థూలదేశీయోత్పత్తి పెరుగుదలకు సూచనలు చేయండి?
   జ. పరిశ్రమలను స్థాపించాలి. వ్యవసాయంలో పంటల దిగుబడిని పెంచాలి. ప్రజలకు సేవారంగంలోని పనులు చేయటకు, యంత్రాలతో సమర్థంగా పనిచేయుటకు శిక్షణ ఇప్పించాలి. ప్రజలకు కొత్త ఉపాధి అవకాశాలను కల్పించాలి.

---

## గ్రాఫ్ – స్థూల దేశీయోత్పత్తి లో వివిధ రంగాల వాటా

*గ్రాఫ్ 2 : స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా*




1. సేవలను తిరిగి ఎన్ని రకాలుగా విభజించారు? జ. మూడు రకాలుగా
2. 1972 – 73 లో స్థూల దేశీయోత్పత్తి లో సేవల రంగం వాటా ఎంత? జ. 35% (12 + 8 + 15)
3. 2009 – 10 లో స్థూల దేశీయోత్పత్తి లో సేవల రంగం వాటా ఎంత? జ. 57% ( 13 + 17 + 27)
4. ఆర్థిక కార్యకలాపాలను ఎన్ని రంగాలుగా విభజించారు? అవి ఏవి?జ. మూడు. అవి 1.వ్యవసాయం 2.పరిశ్రమలు 3. సేవలు
5. సేవలలో ఏ ఉపరంగం బాగా అభివృద్ధి చెందుతోంది? జ. ఆర్థిక, భీమా, స్థిరాస్తి
6. 1972 – 73, 2009 – 10 సంవత్సరాల మధ్య సేవా రంగం లోని ఏ రకమైన సేవలు రెండింతలు కంటే ఎక్కువ పెరిగింది?
   జ. ఆర్థిక, భీమా, స్థిరాస్తి ( 8% నుండి 17% కి పెరిగింది. 8 x 2 = 16; 16% కంటే ఎక్కువగా పెరిగింది)
7. ఏరకమైన సేవలులో పెరుగుదల చాలా తక్కువగా ఉంది?
8. జ. ప్రజా, సామాజిక, వ్యక్తిగత సేవలు(12%నుండి 13%కి పెరిగంది)


**భారతదేశంలో పరిశ్రమల వారీగా కార్మికుల వివరాలు, 2009 – 10 (%)**

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |

| | | | | | |
|---|---|---|---|---|---|
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

1. వ్యవసాయ రంగం లోని అత్యధిక మంది కార్మికులు ఎక్క డ నివసిస్తున్నారు? జ. గ్రామీణ ప్రాంతంలో (68%)
2. చాలా మంది ఏ పనివారు వ్యవసాయ రంగం లో ఉపాధి పొందుతున్నారు? జ. స్త్రీలు (69%)
3. 90% కంటే అధికంగా పట్టణ ప్రాంత పనివారు ఏఏ రంగాలలో ఉపాధి పొందుతున్నారు?
   జ. పారిశ్రామిక, సేవా రంగాల్లో (పారిశ్రామిక రంగంలో 34% + సేవారంగం లో 58% = మొత్తం 92%)
4. స్త్రీ, పురుషుల నిష్పత్తి పోలిస్తే స్త్రీలు ఏఏ రంగాలలో కొద్ది శాతం మాత్రమే ఉపాధి పొందుతున్నారు?
   జ. పారిశ్రామిక, సేవా రంగాలలో. (పారిశ్రామిక రంగంలో 16%, సేవారంగంలో 15%)
5. పట్టణాలలో ఏ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉంది? జ. సేవా రంగం (58%)
6. ఏ రంగంలో పురుషులు తక్కువ మంది పనిచేస్తున్నారు? జ. సేవారంగం (19%)
7. ఉపాధి కల్పన లో సేవారంగం యొక్క స్థానం ఎంత? జ. రెండవ స్థానం
8. ఇపటికీ ఏ రంగం ఉపాధి కల్పనలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది? జ. వ్యవసాయ రంగం ( 53%)
9. గ్రామీణ ప్రాంతాలలో ఏ రంగం ఎక్కువగా ఉంది? జ. వ్యవసాయం (68%)
10. సుమారు 2/3 వ వంతు మంది కార్మికులు గ్రామాలలో ఏ రంగంలో పనిచేస్తున్నారు? జ. వ్యవసాయం
11. సుమారు 1/3 వ వంతు మంది కార్మికులు గ్రామాలలో ఏ ఏ రంగాలలో పనిచేస్తున్నారు? జ. పారిశ్రామిక, సేవా రంగాలలో
12. 50% కంటే అధికంగా పురుషులు ఏ ఏ రంగాలలో ఉపాధి పొందుతున్నారు? జ. పారిశ్రామిక, సేవా రంగాలలో
13. ఈ పట్టిక ను విశ్లేషించుము.
    1. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగమే ప్రధానంగా ఉంది. 68% మంది వ్యవసాయ రంగంలోనే పనిచేస్తున్నారు.
    2. పట్టణ ప్రాంతాలలో సేవా రంగం ఎక్కువ గా ఉంది. 58% మంది సేవారంగంలో పనిచేస్తున్నారు.
    3. ఉపాధి కల్పన లో వ్యవసాయ రంగం మొదటి స్థానంలో ఉంది. 53% మంది కార్మికులు వ్యవసాయ రంగంలో ఉన్నారు.
    4. స్త్రీలు ఎక్కువగా వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. 69% మంది స్త్రీలు వ్యవసాయ రంగంలో ఉన్నారు.
    5. ఉపాధి బదిలీ వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక, సేవారంగాలకు బదిలీ కావలసి ఉంది.

గ్రాఫ్ 3 : మూడు రంగాలలో ఉపాధి వాటా




1. పైన ఇవ్వబడిన రెండు గ్రాఫులను విశ్లేశించుము.

   జ. 1. 1972 – 73 లో వ్యవసాయ రంగంలో ఉపాధి పొందుతున్నవారి శాతం 74% గా ఉండేది. అది 2009 – 10 నాటికి 53% నికి తగ్గింది.

   2. 37 సంవత్సాల కాలంలో వ్యవసాయ రంగం వాటా తగ్గినప్పటికీ, ఇంకనూ ఉపాధి అవకాశాలు కల్పించటంలో వ్యవసాయ రంగం వాటాయే ఎక్కువగా ఉంది.

   3. పారిశ్రామిక రంగం వాటా రెండింతలు అయింది. దీని వాటా 11% నుండి 22% నికి పెరిగింది.

   4. సేవారంగం వాటా 10% పెరిగింది. దీని వాటా 15% నుండి 25% కి పెరిగింది.

   5. వ్యవసాయ రంగం నుండి పారిశ్రామిక, సేవా రంగాలకు ఉపాధి బదిలీ జరుగుతోంది.

   6. వ్యవసాయ రంగం లో ఇంకనూ ప్రచ్చన్న నిరుద్యోగం ఎక్కువగా ఉన్నందున, పారిశ్రామిక, సేవారంగాలలో ఉపాధి అవకాశాలు పెంచవలసి ఉన్నది.


2. ఏ రంగం యొక్క ఉపాధి వాటా రెండింతలు పెరిగింది? జ. పారిశ్రామిక రంగం.
3. ఇప్పటికీ ఏ రంగం ఉపాధి కల్పనలో ప్రధాన పాత్ర పోషిస్తోంది? జ. వ్యవసాయ రంగం
4. ఉపాధి బదిలీ అంటే ఏమిటి? జ. ఒక రంగం లో పనిచేస్తున్న కార్మికులు ఇతర రంగాలలోకి వెళ్ళిపోవడం
5. ఏ రంగం యొక్క ఉపాధి వాటా రెండింతలు కంటే తక్కువగా పెరిగింది? జ. సేవారంగం
6. వ్యవసాయ రంగం యొక్క ఉపాధి వాటా తగ్గుతూ ఉండడానికి కారణం ఏమిటి?

   జ. అనేక పరిశ్రమలు నెలకొల్పడం, సేవారంగంలోని కార్యకలాపాలు విస్తృతం అవుతుండడం వలన వ్యవసాయ రంగంలో అదనంగా ఉన్నవారు, పారిశ్రామిక, సేవారంగాలలోకి వెళ్ళిపోతున్నారు. అందువల్ల వ్యవసాయ రంగం వాటా తగ్గుతూ ఉంది.
7. పై సమాచారాన్ని పట్టిక రూపం లో రాయండి.

   జ.

**మూడు రంగాలలో ఉపాధి వాటా**

| రంగం | 1972 – 73 | 2009 – 10 |
|---|---|---|
| వ్యవసాయం | 74% | 53% |
| పరిశ్రమలు | 11% | 22% |
| సేవలు | 15% | 25% |
| మొత్తం | 100% | 100% |




1. పైన ఇవ్వబడిన రెండు గ్రాఫులను విశ్లేషించుము.

   జ. 1. 1972 – 73 లో వ్యవసాయ రంగంలో స్థూల దేశీయోత్పత్తి వాటా 43% గా ఉండేది. అది 2009 – 10 నాటికి 17% నికి తగ్గింది.

   2. 37 సంవత్సాల కాలంలో వ్యవసాయ రంగం వాటా గణనీయంగా క్షీణించింది.

   3. పారిశ్రామిక రంగం వాటా స్వల్పంగా పెరిగింది. దీని వాటా 22% నుండి 26% నికి పెరిగింది.

   4. సేవారంగం వాటా గణనీయంగా పెరిగింది. దీని వాటా 35% నుండి 57% కి పెరిగింది.

   5. ప్రస్తుతం స్థూల దేశీయోత్పత్తి లో సేవారంగందే ఎక్కువ వాటా.

   6. వ్యవసాయ రంగం యొక్క వాటా స్థూల దేశీయోత్పత్తి లో గణనీయంగా తగ్గినప్పటికీ, ఉపాధిలో వాటా ఆ మేరకు తగ్గలేదు. ఇంకనూ ఉపాధి లో వ్యవసాయ రంగమే ఎక్కువ వాటా కలిగి ఉంది.


   6. సేవా రంగం స్థూల దేశీయోత్పత్తి లో పెద్ద వాటా కలిగి ఉన్నప్పటికీ, ఉపాధి లోవాటా ఆ మేరకు పెరగలేదు. కావున సేవారంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచవలసి ఉంది.

2. ఏ రంగం యొక్క వాటా స్థూల దేశీయోత్పత్తి లో తగ్గుతూ వస్తోంది? జ. వ్యవసాయం
3. 2009 – 10 లో స్థూల దేశీయోత్పత్తి లో ఏ రంగం యొక్క వాటా ఎక్కువగా ఉంది? జ. సేవారంగం
4. ఏ రంగం యొక్క వాటా స్థూల దేశీయోత్పత్తి లో బాగా తక్కువగా ఉన్నప్పటికీ ఉపాధి లో ఎక్కువగా ఉంది? జ. వ్యవసాయం
5. ఏ రంగం యొక్క వాటా స్థూల దేశీయోత్పత్తి లో స్వల్పంగా పెరిగింది? జ. పారిశ్రామిక రంగం లో
6. 2009 – 10 లో స్థూల దేశీయోత్పత్తి లో ఏ రంగం రెండవ స్థానం లో ఉంది? జ. పారిశ్రామిక రంగం
7. పై సమాచారాన్ని పట్టిక రూపం లో రాయండి.


   జ.

**మూడు రంగాలలో** స్థూల దేశీయోత్పత్తి **వాటా**

| రంగం | 1972 – 73 | 2009 – 10 |
|---|---|---|
| వ్యవసాయం | 43% | 17% |
| పరిశ్రమలు | 22% | 26% |
| సేవలు | 35% | 57% |
| మొత్తం | 100% | 100% |



గ్రాఫ్ 3 : మూడు రంగాలలో ఉపాధి వాటా



గ్రాఫ్ 4 : మూడు రంగాలలో స్థూల దేశీయోత్పత్తి (GDP) వాటా

1. పై గ్రాఫుల లోని సమాచారాన్ని పట్టిక రూపం లో రాయండి.

| రంగం | ఉపాధి (%) | | స్థూల దేశీయోత్పత్తి (%) | |
|---|---|---|---|---|
| రంగం | 1972 – 73 | 2009 – 10 | 1972 – 73 | 2009 – 10 |
| వ్యవసాయం | 74% | 53% | 43% | 17% |
| పరిశ్రమలు | 11% | 22% | 22% | 26% |
| సేవలు | 15% | 25% | 35% | 57% |


---

2004 – 05 సంవత్సరంలో వ్యవస్థీకృత రంగం, అవ్యవస్థీకృత రంగం ల పాత్ర

| రంగం | వాటా (మొత్తంలో శాతం) | |
|---|---|---|
| | ఉపాధి | స్థూల దేశీయోత్పత్తి |
| వ్యవస్థీకృత రంగం | 8 | 50 |
| అవ్యవస్థీకృత రంగం | 92 | 50 |
| మొత్తం | 100 | 100 |

1. వ్యవస్థీకృత రంగం అంటే ఏమిటి?
   జ. ఉపాధి షరతులు ఉండి, నమ్మకంగా పని ఉండే ప్రదేశాలు లేదా వ్యాపారాలను వ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు
2. అవ్యవస్థీకృత రంగం అంటే ఏమిటి? జ. ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలను పాటించని చిన్న చిన్న వ్యాపారాలను అవ్యవస్థీకృత రంగంగా వ్యవహరిస్తారు.
3. ఏ రంగం లో కార్మికుల వేతనాలు తక్కువగా ఉంటాయి? జ. అవ్యవస్థీకృత రంగంలో
4. ఏ రంగం లో వారికీ ఉద్యోగ భద్రత ఉంటుంది? జ. వ్యవస్థీకృత రంగంలో
5. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలలో స్థూలదేశీయోత్పత్తి సమానంగా ఉన్నప్పటికీ ఉపాధి లోతేడాలు ఉండడానికి కారణం ఏమిటి?
   జ. వ్యవస్థీకృత రంగంలో బాగా చదువుకున్న, నైపుణ్యాలున్న వ్యక్తులు తక్కువ మంది పనిచేస్తున్నారు. వారు వారి సామర్ధ్యానికి తగ్గట్టుగా పనిచేస్తారు. కాబట్టి ఒక్కొక్కరు చేసే ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. . అవ్యవస్థీకృత రంగంలో తక్కువ నైపుణ్యం ఉన్న, లేదా నైపుణ్యం లేని కార్మికులు ఎక్కువ మంది ఉన్నారు. వారికి వారి సామర్ధ్యానికి తగిన పని ఉండదు. కాబట్టి ఒక్కొక్కరి ఉత్పత్తి తక్కువగా ఉంటుంది.
6. పై గణాంకాల ఆధారంగా ఏమి అర్ధం అవుతున్నది?
   జ. 1. కేవలం 8 శాతం కార్మికులు స్థూల దేశీయోత్పత్తిలో 50% ఉత్పత్తికి దోహదం చేస్తున్నారు. తక్కువ మంది ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నారంటే వారి వేతనాలు, జీతాలు, ఆదాయాలు ఎక్కుగానే ఉంటాయి.
   2. అవ్యవస్థీకృత రంగం లో 92 శాతం కార్మికులు స్థూల దేశీయోత్పత్తిలో 50% ఉత్పత్తికి దోహదం చేస్తున్నారు. ఎక్కువ మంది తక్కువ ఉత్పత్తి చేస్తున్నారంటే వారి వేతనాలు, జీతాలు, ఆదాయాలు తక్కువగా ఉంటాయి.
   3. అవ్యవస్థీకృత రంగం లోని కార్మికుల సంక్షేమానికి ప్రభుతం కృషిచేయాలి.

# 4. భారత దేశ శీతోష్ణస్థితి





1. కొత్త డిల్లీ ఏ అక్షాంశం పై ఉంది? జ. 28.6$^{0}$ ఉత్తర అక్షాంశం
2. కొత్త డిల్లీ యొక్క రేఖాంశం ఏది? జ. 77.2$^{0}$ తూర్పు రేఖాంశం
3. కొత్త డిల్లీ లో అత్యధిక సగటు వర్షపాతం ఏ నెలలో సంభవించింది? జ. ఆగస్టు నెలలో
4. కొత్త డిల్లీ లో వర్షపాతం ఏ ఋతుపవనాల వలన కలుగుతుంది? జ. నైరుతి ఋతుపవనాలు
5. కొత్త డిల్లీ లో అత్యధిక సగటు ఉష్ణోగ్రత ఏ నెలలో నమోదు అయింది? జ. మే నెల లో
6. కొత్త డిల్లీ లో బాగా చలిగా ఉండే నెల (అత్యల్ప సగటు ఉష్ణోగ్రత గల నెల) ఏది? జ. జనవరి

---

1. ఈ గ్రాఫ్ ను విశ్లేషించుము.

   1. ఈ గ్రాఫ్ క్లైమోగ్రాఫ్ . ఇది కొత్త డిల్లీ యొక్క సగటు ఉష్ణోగ్రత, సగటు వర్షపాతంలను తెలియజేస్తుంది.
   2. కొత్త డిల్లీ 28.6$^{0}$ ఉత్తర అక్షాంశం, 77.2$^{0}$ తూర్పు రేఖాంశంల పై ఉంది.
   3. ఇక్కడ నైరుతి ఋతుపవనాల వలన వర్షం కురుస్తుంది.
   4. జులై నుండి సెప్టెంబరు వరకూ వర్షాలు బాగా కురుస్తాయి.
   5. అత్యధిక సగటు వర్షపాతం ఆగస్టు నెలలో సంభవించింది. సుమారు 248 మి.మీ. వర్షపాతం కురిసింది.
   6. ఏప్రిల్, మే, జూన్ నెలలు బాగా వేడిగా ఉండే నెలలు.
   7. అత్యధిక సగటు ఉష్ణోగ్రత మే నెలలో నమోదు అయింది. సుమారు 41$^{0}$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.
   8. డిశంబరు, జనవరి, ఫిబ్రవరి నెలలు బాగా చలిగా ఉండే నెలలు.
   9. అత్యల్ప సగటు ఉష్ణోగ్రత జనవరి నెలలో నమోదు అయింది. సుమారు 6$^{0}$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.
   10. కొత్త డిల్లీ సముద్ర తీరానికి బాగా దూరంలో ఉంటుంది. కాబట్టి ఇక్కడ ఖండాతర్గత శీతోష్ణస్థితి ఉంటుంది. అనగా పగలు, రాత్రి ఉష్ణోగ్రతలలో, వేసవి, శీతాకాలం ఉష్ణోగ్రతలలో వ్యత్యాసాలు ఎక్కువగా ఉంటాయి.

---





1. లెహ్ ఏ అక్షాంశం పై ఉంది? జ. 34.6$^0$ ఉత్తర అక్షాంశం
2. లెహ్ యొక్క రేఖాంశం ఏది? జ. 77.34$^0$ తూర్పు రేఖాంశం
3. లెహ్ లో అత్యధిక సగటు వర్షపాతం ఏ నెలల్లో సంభవించింది? జ. జూలై, ఆగస్టు నెలల్లో
4. లెహ్ లో వర్షపాతం ఏ ఋతుపవనాల వలన కలుగుతుంది? జ. నైరుతి ఋతుపవనాలు
5. లెహ్ లో అత్యధిక సగటు ఉష్ణోగ్రత ఏ నెలల్లో నమోదు అయింది? జ. జూలై, ఆగస్టు నెలల్లో
6. లెహ్ లో బాగా చలిగా ఉండే నెల (అత్యల్ప సగటు ఉష్ణోగ్రత గల నెల) ఏది? జ. జనవరి
7. లెహ్ ఏ కేంద్రపాలిత ప్రాంతం లో ఉంది? జ. లడఖ్ కేంద్ర పాలిత ప్రాంతం లో
8. లెహ్ లో వర్షపాతం తక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?
   జ. లెహ్ ప్రాంతం చుట్టూ హిమాలయ పర్వతాలు ఉన్నాయి. అంటే ఈ ప్రాంతం నైరుతి ఋతుపవనాలకు వర్షాచ్ఛాయా ప్రాంతం లో ఉంది.
9. లెహ్ లో ఉష్ణోగ్రత తక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?
   జ. లెహ్ సముద్ర మట్టాన్నికి సుమారు 3,500 మీటర్ల ఎత్తులో ఉంది. అందుకే ఇక్కడ ఉష్ణోగ్రత తక్కువ.

---

1. ఈ గ్రాఫ్ ను విశ్లేషించుము.
   జ. 1. ఈ గ్రాఫ్ క్లైమోగ్రాఫ్ . ఇది లెహ్ యొక్క సగటు ఉష్ణోగ్రత, సగటు వర్షపాతంలను తెలియజేస్తుంది.
   2. లెహ్ 34.6$^0$ ఉత్తర అక్షాంశం, 77.34$^0$ తూర్పు రేఖాంశంల పై ఉంది.
   3. ఇక్కడ నైరుతి ఋతుపవనాల వలన వర్షం కురుస్తుంది.
   4. లెహ్ ప్రాంతం చుట్టూ హిమాలయ పర్వతాలు ఉన్నాయి. అంటే ఈ ప్రాంతం నైరుతి ఋతుపవనాలకు వర్షాచ్ఛాయా ప్రాంతం లో ఉంది. అందుకే ఇక్కడ వర్షపాతం తక్కువ.
   5. అత్యధిక సగటు వర్షపాతం జూలై, ఆగస్టు నెలల్లో సంభవించింది. సుమారు 15 మి.మీ. వర్షపాతం కురిసింది.
   6. లెహ్ సముద్ర మట్టాన్నికి సుమారు 3,500 మీటర్ల ఎత్తులో ఉంది. అందుకే ఇక్కడ ఉష్ణోగ్రత తక్కువ.
   7. అత్యధిక సగటు ఉష్ణోగ్రత జూలై, ఆగస్టు నెలల్లో నమోదు అయింది. సుమారు 10$^0$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.
   8. అత్యల్ప సగటు ఉష్ణోగ్రత జనవరి నెలలో నమోదు అయింది. సుమారు -14$^0$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.
   9. లెహ్ ప్రస్తుతం లడఖ్ అనే కేంద్రపాలిత ప్రాంతం లో ఉంది.

---




1. చెన్నై వర్షాకాలానికి, జైపూర్ వర్షాకాలానికి మధ్య తేడా ఎందుకు ఉంది?

   జ. నైరుతి రుతుపవనాలవలన జైపూర్ లోనూ, ఈశాన్య రుతుపవనాలవలన (తిరోగమన ఋతుపవనాల కాలంలో) చెన్నై లో వర్షపాతం పడుతుంది. కాబట్టి చెన్నై వర్షాకాలానికి, జైపూర్ వర్షాకాలానికి మధ్య తేడా ఉంది.
2. జైపూర్ లో అత్యధిక ఉష్ణోగ్రత ఏ నెలలో నమోదు అయింది? జ. మే నెలలో
3. ఈ రెండింటి లో ఏ ప్రాంతం అత్యధిక వర్శపాతమును పొందును? జ. చెన్నై
4. పై రెండు ప్రాంతాలు వర్షచ్ఛాయా ప్రాంతాలేనా? ఏ విధంగా దీనిని సమర్ధిస్తావు?


   జ. ఈ రెండూ వర్షచ్ఛాయా ప్రాంతాలే. జైపూర్ ఆరావళి పర్వతాలకు పడమర వైపున ఉంది. నైరుతి ఋతుపవనాల శాఖ అయిన బంగాళాఖాతం శాఖకు జైపూర్ వర్షచ్ఛాయా ప్రాంతంలో ఉంది. కాబట్టి ఇక్కడ వర్షపాతం తక్కువ.

   చెన్నై తూర్పు కనుమలకు తూర్పున ఉంది. నైరుతి ఋతుపవనాల శాఖ అయిన అరేబియా శాఖకు చెన్నై వర్షచ్ఛాయా ప్రాంతంలో ఉంది. కాబట్టి నైరుతి ఋతుపవనాల వలన ఇక్కడ వర్షం తక్కువగా కురుస్తుంది.
5. ఏ ప్రాంతంలో ఖండాతర్గత శీతోష్ణస్థితి ఉంది? ఎందుకు?

   జ. జైపూర్ సముద్ర తీర ప్రాంతానికి దూరం లో ఉంది. కాబట్టి ఇక్కడ ఖండాతర్గత శీతోష్ణస్థితి ఉంది.
6. చెన్నై లో సమ శీతోష్ణస్థితి ఉండడానికి కారణం ఏమిటి?

   జ. చెన్నై సముద్ర తీర ప్రాంతంలో ఉంది. కాబట్టి ఇక్కడ సమ శీతోష్ణస్థితి ఉంటుంది.

---




1. జైపూర్ ఏ అక్షాంశం పై ఉంది? జ. 26.9$^{0}$ ఉత్తర అక్షాంశం
2. జైపూర్ యొక్క రేఖాంశం ఏది? జ. 75.8$^{0}$ తూర్పు రేఖాంశం
3. జైపూర్ లో అత్యధిక సగటు వర్షపాతం ఏ నెలల్లో సంభవించింది? జ. జులై, ఆగస్టు నెలల్లో
4. జైపూర్ లో వర్షపాతం ఏ ఋతుపవనాల వలన కలుగుతుంది? జ. నైరుతి ఋతుపవనాలు
5. జైపూర్ లో అత్యధిక సగటు ఉష్ణోగ్రత ఏ నెలలో నమోదు అయింది? జ. మే నెల లో
6. జైపూర్ లో బాగా చలిగా ఉండే నెల ఏది? జ. జనవరి

---

1. ఈ గ్రాఫ్ ను విశ్లేషించుము.

జ. 1. ఈ గ్రాఫ్ క్లైమోగ్రాఫ్ . ఇది జైపూర్ యొక్క సగటు ఉష్ణోగ్రత, సగటు వర్షపాతంలను తెలియజేస్తుంది.

2. జైపూర్ 26.9$^{0}$ ఉత్తర అక్షాంశం, 75.8$^{0}$ తూర్పు రేఖాంశంల పై ఉంది.

3. ఇక్కడ నైరుతి ఋతుపవనాల వలన వర్షం కురుస్తుంది.

4. జులై, ఆగస్టు నెలల్లో వర్షాలు బాగా కురుస్తాయి.

5. అత్యధిక సగటు వర్షపాతం జులై, ఆగస్టు నెలల్లో సంభవించింది. సుమారు 210 మి.మీ. వర్షపాతం కురిసింది.

6. ఏప్రిల్, మే, జూన్ నెలలు బాగా వేడిగా ఉండే నెలలు.

7. అత్యధిక సగటు ఉష్ణోగ్రత మే నెలలో నమోదు అయింది. సుమారు 41$^{0}$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.


8. డిశంబరు, జనవరి, ఫిబ్రవరి నెలలు బాగా చలిగా ఉండే నెలలు.

9. అత్యల్ప సగటు ఉష్ణోగ్రత జనవరి నెలలో నమోదు అయింది. సుమారు 8$^{0}$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.

10. జైపూర్ సముద్ర తీరానికి బాగా దూరంలో ఉంటుంది. కాబట్టి ఇక్కడ ఖండాతర్గత శీతోష్ణస్థితి ఉంటుంది. అనగా పగలు, రాత్రి ఉష్ణోగ్రతలలో, వేసవి, శీతాకాలం ఉష్ణోగ్రతలలో వ్యత్యాసాలు ఎక్కువగా ఉంటాయి.

11. జైపూర్ ఆరావళి పర్వతాలకు పడమర వైపున ఉంది. నైరుతి ఋతుపవనాల శాఖ అయిన బంగాళాఖాతం శాఖకు జైపూర్ వర్షచ్ఛాయా ప్రాంతంలో ఉంది. కాబట్టి ఇక్కడ వర్షపాతం తక్కువ.

---




1. చెన్నై ఏ అక్షాంశం పై ఉంది? జ. 13.1° ఉత్తర అక్షాంశం
2. చెన్నై యొక్క రేఖాంశం ఏది? జ. 80.3° తూర్పు రేఖాంశం
3. చెన్నై లో అత్యధిక సగటు వర్షపాతం ఏ నెలలో సంభవించింది? జ. నవంబరు నెలలో
4. చెన్నై లో వర్షపాతం ఏ ఋతుపవనాల వలన కలుగుతుంది? జ. ఈశాన్య ఋతుపవనాలు
5. చెన్నై లో అత్యధిక సగటు ఉష్ణోగ్రత ఏ నెలల్లో నమోదు అయింది? జ. మే, జూన్ నెలల్లో
6. చెన్నై లో బాగా చలిగా ఉండే నెల ఏది? జ. జనవరి

---

1. ఈ గ్రాఫ్ ను విశ్లేషించుము.

జ. 1. ఈ గ్రాఫ్ క్లైమోగ్రాఫ్ . ఇది చెన్నై యొక్క సగటు ఉష్ణోగ్రత, సగటు వర్షపాతంలను తెలియజేస్తుంది.

2. చెన్నై 13.1° ఉత్తర అక్షాంశం, 80.3° తూర్పు రేఖాంశంల పై ఉంది.

3. ఇక్కడ ఈశాన్య ఋతుపవనాల వలన వర్షం కురుస్తుంది. అక్టోబర్, నవంబర్ నెలల్లో వర్షాలు బాగా కురుస్తాయి.

4. అత్యధిక సగటు వర్షపాతం నవంబర్ లో సంభవించింది. సుమారు 350 మి.మీ. వర్షపాతం కురిసింది.

5. ఏప్రిల్, మే, జూన్ నెలలు బాగా వేడిగా ఉండే నెలలు.

6. అత్యధిక సగటు ఉష్ణోగ్రత మే, జూన్ నెలల్లో నమోదు అయింది. సుమారు 37° సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.


7. డిశంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.

8. అత్యల్ప సగటు ఉష్ణోగ్రత జనవరి నెలలో నమోదు అయింది. సుమారు 20° సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.

9. చెన్నై సముద్ర తీరంలో ఉంది. కాబట్టి ఇక్కడ సమ శీతోష్ణస్థితి ఉంటుంది. అనగా పగలు, రాత్రి ఉష్ణోగ్రతలలో, వేసవి, శీతాకాలం ఉష్ణోగ్రతలలో తేడా ఎక్కువగా ఉండదు. వాతావరణం సమంగా ఉండి ఆహ్లాదంగా ఉంటుంది.

10. చెన్నై తూర్పు కనుమలకు తూర్పున ఉంది. నైరుతి ఋతుపవనాల శాఖ అయిన అరేబియా శాఖకు చెన్నై వర్షచ్ఛాయా ప్రాంతంలో ఉంది. మరియు బంగాళాఖాతం శాఖకు సమాంతరంగా ఉంది. కాబట్టి నైరుతి ఋతుపవనాల వలన ఇక్కడ వర్షం తక్కువగా కురుస్తుంది.


11. ఈశాన్య ఋతుపవనాల వలన (తిరోగమన ఋతుపవనాల వలన) మరియు బంగాళాఖాతం లో ఏర్పడిన ఉష్ణప్రాంత తుఫానుల వలన చెన్నై లో వర్షాలు కురుస్తాయి.




చిత్రం 4.1 : శీతోష్ణస్థితిపై అక్షాంశాల ప్రభావం.


1. శీతోష్ణస్థితిని అక్షాంశాలు ఏవిధంగా ప్రభావితం చేస్తాయి?
   జ. భూమధ్య రేఖ వద్ద సూర్య కిరణాలు నిట్ట నిలువుగా పడతాయి. ధ్రువాలవైపు వెళుతున్న కొద్దీ ఏటవాలుగా పడతాయి. నిట్ట నిలువుగా పడేటప్పుడు సౌర శక్తి తక్కువ విస్తీర్ణంలో పడడం వల్ల ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. ఏటవాలుగా పడేటప్పుడు సౌర శక్తి ఎక్కువ విస్తీర్ణంలో పడడం వల్ల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుంది.
2. $66.5^0$ ఉత్తర అక్షాంశాన్ని ఏమంటారు? జ. ఆర్కిటిక్ వృత్తం లేదా ఆర్కిటిక్ వలయం
3. $66.5^0$ దక్షిణ అక్షాంశాన్ని ఏమంటారు? జ. అంటార్కిటిక్ వృత్తం లేదా అంటార్కిటిక్ వలయం
4. $23.5^0$ దక్షిణ అక్షాంశాన్ని ఏమంటారు? జ. మకర రేఖ
5. $23.5^0$ ఉత్తర అక్షాంశాన్ని ఏమంటారు? జ. కర్కట రేఖ
6. ఉష్ణోగ్రత దృష్ట్యా భూమిని ఎన్ని ప్రాంతాలుగా విభజించారు? అవి ఏవి?
   జ. ఉష్ణోగ్రత దృష్ట్యా భూమిని మూడు ప్రాంతాలుగా విభజించారు. అవి. 1. ఉష్ణ మండలం 2. సమశీతోష్ణ మండలం 3. ధృవ మండలం
7. సూర్య కిరణాలు ఉత్తరార్ధ గోళంలో ఏ ఏ నెలల్లో నిట్ట నిలువుగా పడతాయి?
   జ. మార్చి నుండి సెప్టెంబర్ వరకూ (మార్చి 22 నుండి సెప్టెంబర్ 22 వరకూ)
8. సూర్య కిరణాలు దక్షిణార్ధ గోళంలో ఏ ఏ నెలల్లో నిట్ట నిలువుగా పడతాయి?
   జ. సెప్టెంబర్ నుండి మార్చి వరకూ (సెప్టెంబర్ 24 నుండి మార్చి 20 వరకూ)
9. భూమధ్య రేఖపై సూర్య కిరణాలు ఎప్పుడు నిట్ట నిలువుగా పడతాయి? జ. మార్చి 21 న మరియు సెప్టెంబర్ 23 న
10. కర్కట రేఖ పై సూర్య కిరణాలు ఎప్పుడు నిట్ట నిలువుగా పడతాయి? జ. జూన్ 21 న
11. మకర రేఖ పై సూర్య కిరణాలు ఎప్పుడు నిట్ట నిలువుగా పడతాయి? జ. డిశెంబర్ 22 న
12. ఉష్ణోగ్రత దృష్ట్యా భారత దేశం ఏ మండలం లో ఉంది?
    జ. కర్కట రేఖకు ఉత్తరాన ఉన్న భారతదేశం సమ శీతోష్ణ మండలం లో ఉంది. మకర రేఖకు దక్షిణాన ఉన్న భారతదేశం ఉష్ణ మండలం లో ఉంది.
13. దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశంలో ఎందుకు సగటు ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి?
    జ. ఉత్తర భారత దేశం సమ శీతోష్ణ మండలం లో ఉండడం వలన సగటు ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.
14. దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశంలో ఎందుకు సగటు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి?
    జ. దక్షిణ భారత దేశం ఉష్ణ మండలం లో ఉండడం వలన సగటు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి.

---





చిత్రం 4.2 : ఈ అంశాలు ఒక ప్రాంత ఉష్ణోగ్రతలలో ఎక్కువ తేడా లేకుండా ఎలా ప్రభావితం చేస్తాయి?

1. గాలి ఏవైపు నుంచి ఏ వైపుకి వీస్తుంది? జ. అధిక పీడన ప్రాంతం నుంచి అల్ప పీడన ప్రాంతం వైపుకి
2. ఎటువంటి ప్రాంతాలు సూర్యరశ్మిని బాగా గ్రహిస్తాయి?
   జ. బాగా పచ్చదనం, చెట్లు ఉండే ప్రాంతాలు
3. ఎటువంటి ప్రాంతాలు సూర్యరశ్మిని ఎక్కువగా తిరిగి వాతావరణంలోకి ప్రసరిస్తాయి?
   జ. మంచుతో కప్పబడి ఉన్న ప్రాంతాలు
4. "నేల మీద నుంచి వీచే గాలులు" (Land Breezes), "సముద్రం మీద నుంచి వీచే గాలులు" (Sea Breezes) ఏర్పడటానికి కారణం ఏమిటి?
   జ. భూమి, సముద్రాలు వేడెక్కడంలో, చల్లబడడంలో తేడాలు ఉండడం వల్ల
5. సముద్ర తీర ప్రాంతాలలో పగలు సముద్రం మీద నుంచి భూమి మీదకు గాలులు వీస్తాయి. కారణం ఏమిటి?
   జ. భూమితో పోలిస్తే సముద్రం చాలా నిదానంగా వేడెక్కుతుంది. నిదానంగా చల్లబడుతుంది. కాబట్టి పగలు సముద్ర తీర ప్రాంత భూమి పై అల్పపీడనం, సముద్రం పై అధిక పీడనం ఏర్పడుతుంది. కాబట్టి పగలు సముద్రం మీద నుంచి భూమి మీదకు గాలులు వీస్తాయి.
6. సముద్ర తీర ప్రాంతాలలో రాత్రి సమయంలో భూమి మీద నుంచి సముద్రం మీదకు గాలులు వీస్తాయి. కారణం ఏమిటి?
   జ. భూమితో పోలిస్తే సముద్రం చాలా నిదానంగా వేడెక్కుతుంది. నిదానంగా చల్లబడుతుంది. కాబట్టి రాత్రి సమయంలో సముద్ర తీర ప్రాంత భూమి పై అధిక పీడనం, సముద్రం పై అల్ప పీడనం ఏర్పడుతుంది. కాబట్టి రాత్రి సమయం లో భూమి మీద నుంచి సముద్రం మీదకు గాలులు వీస్తాయి.
7. సమ శీతోష్ణ స్థితి అంటే ఏమిటి?
   జ. సముద్ర తీర ప్రాంతాలలో పగలు, రాత్రి ఉష్ణోగ్రతలలో, వేసవి, శీతాకాలం ఉష్ణోగ్రతలలో తేడా ఎక్కువగా ఉండదు. ఇటువంటి శీతోష్ణస్థితిని సమ శీతోష్ణస్థితి అంటారు.
8. సమ శీతోష్ణ స్థితి ఉండే తూర్పుతీర ప్రాంతం లోని రెండు ముఖ్య ప్రాంతాలు పేర్కొనండి? జ. విశాఖపట్నం; చెన్నై
9. సమ శీతోష్ణ స్థితి ఉండే పశ్చిమ తీర ప్రాంతం లోని రెండు ముఖ్య ప్రాంతాలు పేర్కొనండి? జ. ముంబై, తిరువనంతపురం





1. జనవరి నెలలో $10^0$ సెం. ఉష్ణోగ్రత గల ఏవైనా రెండు రాష్ట్రాల పేర్లు పేర్కొనండి. జ. హిమాచల్ ప్రదేశ్, సిక్కిం
2. జనవరి నెలలో $25^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖ ఏ ఏ రాష్ట్రాల గుండా పోతుంది?
   జ. మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు
3. జనవరి నెల లో మధ్య భారతం లో సగటు ఉష్ణోగ్రత ఎంత ఉంది? జ $20^0$ సె.
4. జనవరి నెలలో $20^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖ ఏ ఏ రాష్ట్రాల గుండా పోతుంది?
   జ. గుజరాత్, మధ్య ప్రదేశ్, చత్తీస్ ఘడ్ , ఒరిస్సా
5. సగటు ఉష్ణోగ్రతలు $25^0$ సెం.గ్రే. ఉండే ప్రాంతాలకు దగ్గరగా $20^0$ సెం. ఉష్ణోగ్రత ఉండే చిన్న వృత్తాకార ప్రాంతం ఉంది. ఇది ఎలా సాధ్యం?
   జ. సముద్ర మట్టం నుంచి ఎత్తుకు పోయే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది. $20^0$ సెం. ఉష్ణోగ్రత ఉండే చిన్న వృత్తాకార ప్రాంతంలో సుమారు 2,000 మీటర్ల ఎత్తు వరకూ ఉండే పశ్చిమకనుమలు, నీలగిరి కొండలు ఉన్నాయి. కాబట్టి ఇక్కడ ఉష్ణోగ్రత తక్కువగా ఉంది.
6. జనవరి నెలలో $15^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖ ఏ ఏ ఈశాన్య రాష్ట్రాల గుండా పోతుంది?
   జ. మణిపూర్, అస్సాం, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్
7. ఉత్తర భారత దేశం లోని కొన్ని ప్రాంతాలలో జనవరి నెలలో $10^0$ సెం. సగటు ఉష్ణోగ్రత నమోదు కావడానికి కారణమేమిటి?
   జ. భూమధ్య రేఖ నుండి దూరంగా పోయే కొద్దీ సగటు ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. అదేవిధంగా ఎత్తుకుపోయే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఉత్తర భారతదేశలోని ఆ ప్రాంతాలు భూమధ్య రేఖకు దూరంగా ఉన్నాయి. అంతేకాకుండా ఆ ప్రాంతాలలో హిమాలయాలు ఉన్నాయి.
8. ఈ పటం దేనిని తెలుపుతుంది? జ. జనవరి నెలలో భారత దేశ సగటు ఉష్ణోగ్రతలను తెలుపుతుంది.

---




1. ఈ పటం దేనిని తెలుపుతుంది? జ. మే నెలలో భారత దేశ సగటు ఉష్ణోగ్రతలను తెలుపుతుంది.
2. భూ మధ్య రేఖ నుండి ధ్రువాల వైపుకు పోతున్న కొద్దీ సగటు ఉష్ణోగ్రతలు తగ్గాలి. కాని భూ మధ్య రేఖకు దగ్గరగా ఉన్న తమిళనాడు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో మే నెలలో $25^0$ సెం. సగటు ఉష్ణోగ్రత నమోదు అయింది. భూ మధ్య రేఖకు దూరంగా ఉన్న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో మే నెలలో $30^0$ సెం. సగటు ఉష్ణోగ్రత నమోదు అయింది. ఇది ఎలా సాధ్యం?
   జ. సూర్యుడు మార్చి 21 న భూమధ్య రేఖ పైకి వస్తాడు. మార్చి 22 నుండి కర్కట రేఖ వైపు పయనిస్తాడు. మే నెల మధ్య నాటికి సూర్యుడు కర్కట రేఖ కు కొంచెం దగ్గరలో ఉంటాడు. కాబట్టి ఈ కాలంలో (వేసవి కాలంలో) దక్షిణ ప్రాంతం నుంచి ఉత్తర ప్రాంతం వైపుకి వెళుతుంటే సగటు ఉష్ణోగ్రతలు పెరుగుతుంటాయి.
3. మే నెలలో $30^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖ ఏ ఏ దక్షిణ భారత దేశ రాష్ట్రాల గుండా పోతుంది? జ. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్
4. మే నెలలో $30^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖ ఏ ఏ ఉత్తర భారత దేశ రాష్ట్రాల గుండా పోతుంది?
   జ. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ & కాశ్మీర్ (ఇది ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతం)
5. ఏ ఏ దక్షిణ రాష్ట్రాలు $25^0$ సెం. సగటు ఉష్ణోగ్రతలు కలిగి ఉన్నాయి? జ. కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర
6. ఏ ఏ ఉత్తర భారత దేశ రాష్ట్రాలు $25^0$ సెం. సగటు ఉష్ణోగ్రతలు కలిగి ఉన్నాయి?
   జ. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్.
7. మే నెలలో $20^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖ ఏ ఏ ఉత్తర భారత దేశ రాష్ట్రాల గుండా పోతుంది?
   జ. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్
8. మే నెలలో $20^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖా వృత్తం ఏ రాష్ట్రం లో ఉంది? ఎందుకు?
   జ. మే నెలలో $20^0$ సెం. సమ ఉష్ణోగ్రత రేఖా వృత్తం కర్ణాటక రాష్ట్రం లో ఉంది. ఆ ప్రదేశంలో సుమారు 2000 మీటర్ల ఎత్తు వరకూ ఉండే నీలగిరి కొండలు ఉన్నాయి. . సముద్ర మట్టం నుంచి ఎత్తుకు పోయే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది. కాబట్టి ఇక్క డ ఉష్ణోగ్రత తక్కువగా ఉంది.


---




చిత్రం 4.3 : పీడనం, ఋతుపవనాలు


1. ఋతుపవనాలు అంటే ఏమిటి? జ. కాలానుగుణంగా గాలుల దిశ మారటాన్ని ఋతుపవనాలు అంటారు.
2. గాలులు ఏ వైపు నుంచి ఏ వైపుకు వీస్తాయి? జ. అధిక పీడనం నుండి అల్ప పీడనం వైపుకి వీస్తాయి.
3. జనవరి నెల లో ఎక్కడ అధిక పీడనం ఏర్పడుతుంది? జ. టిబెట్ పీఠభూమి లో
4. జనవరి నెలలో వీచే ఋతుపవనాలు ఏవి? జ. ఈశాన్య ఋతుపవనాలు
5. జులై లో అల్పపీడనం ఎక్కడ ఏర్పడింది? జ. టిబెట్ పీఠభూమి లో
6. జులై లో వీచే ఋతుపవనాలు ఏవి? జ. నైరుతి ఋతుపవనాలు
7. జులైలో టిబెట్ పీఠభూమిలో అల్పపీడనం ఏర్పడడానికి కారణం ఏమిటి?
   జ. సూర్యుడు కర్కటరేఖకు దగ్గరగా ఉండడం వలన. సూర్యుడు కర్కట రేఖకు సమీపంలో ఉండడం వలన ఆ పరిసర ప్రాంతాలలో సూర్యకిరణాలు తక్కువ ఏటవాలుతో పడతాయి. కాబట్టి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండి అల్పపీడనం ఏర్పడుతుంది.
8. జనవరి లో టిబెట్ పీఠభూమిలో అధిక పీడనం ఏర్పడడానికి కారణం ఏమిటి?
   జ. సూర్యుడు దక్షిణార్ధ గోళంలో మకర రేఖకు దగ్గరగా ఉండడం వలన. సూర్యుడు దక్షిణార్ధ గోళంలో ఉంటే ఉత్తరార్ధ గోళం లో శీతాకాలం. టిబెట్ పీఠభూమి భూమధ్యరేఖ కు దూరంగా ఉండడం వలన, మరియూ ఇది సముద్ర మట్టానికి బాగా ఎత్తులో ఉండడం వలన ఉష్ణోగ్రత తక్కువగా ఉండి, ఇక్కడ అధిక పీడనం ఏర్పడుతుంది.
9. భారతదేశంలో నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు ప్రవేశిస్తాయి? జ. జూన్ మొదటి వారంలో
10. భారతదేశంలో అత్యధిక వర్షపాతం ఏ ఋతుపవనాల వలన కలుగుతుంది? జ. నైరుతి ఋతుపవనాల వలన
11. కాలానుగుణంగా గాలుల దిశ మారడానికి మాన్ సూన్ అని ఎవరు పేరు పెట్టారు? జ. అరబ్ వర్తకులు
12. ఋతుపవనాలు ఏ ఏ అక్షాంశాల మధ్య ఏర్పడతాయి? జ. $20^0$ ఉత్తర – $20^0$ దక్షిణ అక్షాంశాల మధ్య

---




1. నైరుతి ఋతుపవనాలు ఎన్ని శాఖలుగా విడిపోతుంది? అవి ఏవి?
   నైరుతి ఋతుపవనాలు రెండు శాఖలుగా విడిపోతుంది. అవి. 1. అరేబియా శాఖ 2. బంగాళాఖాతం శాఖ
2. నైరుతి ఋతుపవనాలు మొదటగా ఏ రాష్ట్రాన్ని తాకుతాయి? జ. కర్ణాటక
3. జున్ 1 న షిల్లాంగ్ పీఠభూమి ని తాకే నైరుతి రుతుపవనాల శాఖ ఏది? జ. బంగాళాఖాతం శాఖ
4. జున్ 1 న కేరళ రాష్ట్రాన్ని తాకే రుతుపవనాల శాఖ ఏది? జ. అరేబియా సముద్ర శాఖ
5. నైరుతి ఋతుపవనాలు ఏర్పడడానికి కారణం ఏమిటి?
   జ. వాయవ్య, మధ్య భారతదేశంలోనూ, టిబెట్ పీఠభూమి లోనూ ఉష్ణోగ్రతలు పెరగడం వలన అల్పపీడనం ఏర్పడుతుంది. దక్షిణార్ధ గోళం లో భూమధ్య రేఖా అల్పపీడన ప్రాంతం వైపు వీచే ఆగ్నేయ ఋతుపవనాలు భూ మధ్య రేఖను దాటి కుడి వైపు వంగి భారత ఉపఖండం లో ఏర్పడిన అధిక పీడనం ప్రాంతం వైపు పయనిస్తాయి. ఇవే నైరుతి ఋతుపవనాలు.
6. నైరుతి ఋతుపవనాలు దేశమంతా విస్తరించడానికి ఎంతకాలం పడుతుంది? జ. సుమారు నాలుగు నుంచి ఐదు వారాలు
7. రాన్ ఆఫ్ కచ్ ప్రాంతాన్ని నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు తాకుతాయి? జ. జులై 1 న
8. రాజస్తాన్ లో నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు ప్రవేశిస్తాయి?
   జ. రాజస్తాన్ లోని కొన్ని ప్రాంతాలలో జులై 15 న, మరికొన్ని ప్రాంతాలలో జులై 1 న ప్రవేశిస్తాయి.
9. ఋతుపవనాల ఆరంభం అనగా నేమి?
   జ. 1. వేసవిలో భారత ఉపఖండం లో అల్పపీడనం ఏర్పడుతుంది.
   2. అదే సమయంలో హిందూ మహా సముద్రంలో అధిక పీడనం ఉంటుంది.
   3. జున్ ప్రారంభంలో ఈ అధిక పీడన ప్రాంతం నుండి అల్ప పీడన ప్రాంతానికి ఋతుపవనాలు ప్రవేశించడాన్ని ఋతుపవనాల ఆరంభం అంటారు.
10. నైరుతి ఋతుపవనాల వలన ఏ తీర ప్రాంతం లో వర్షాలు పడవు? జ. కోరమండల్ తీర ప్రాంతంలో


---




పటం 4 : భారతదేశం – నైరుతి ఋతుపవనాల నిష్క్రమణం.


1. తిరోగమన ఋతుపవనాల కాలం ఏది? జ. అక్టోబరు, నవంబరు నెలలు
2. ఉత్తర ప్రదేశ్ నుంచి నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు నిష్క్రమిస్తాయి? జ. అక్టోబరు 1 నుండి
3. నైరుతి ఋతుపవనాలు నిష్క్రమించడానికి కారణం ఏమిటి?
   జ. నవంబర్ ఆరంభం నాటికి బంగాళాఖాతంలో అల్ప పీడన పరిస్థితులు ఏర్పడతాయి. ఇదే సమయంలో మధ్య, వాయువ్య భారత దేశంలో అదిక పీడన పరిస్థితులు ఏర్పడతాయి. అధిక పీడన ప్రాంతం నుంచి అల్ప పీడన ప్రాంతం వైపు గాలులు వీయడం వల్ల నైరుతి ఋతుపవనాలు నిష్క్రమిస్తాయి.
4. తిరోగమన ఋతుపవనాల కాలంలో ఆకాశం ఏవిధంగా ఉంటుంది? జ. నిర్మలంగా ఉంటుంది.
5. తిరోగమన ఋతుపవనాలకు మరొక పేరేమిటి? జ. ఈశాన్య ఋతుపవనాలు
6. బంగాళాఖాతం లో అల్ప పీడన పరిస్థితులు ఎప్పుడు ఏర్పడతాయి? జ. నవంబరు ఆరంభం నాటికి
7. నవంబరు లో తుఫానులు, వాయుగుండాలు ఎక్కడ ఏర్పడతాయి? జ. అండమాన్ ప్రాంతంలో
8. అండమాన్ ప్రాంతంలో ఏర్పడిన ఉష్ణ ప్రాంత తుఫానుల వలన ప్రతీ సంవత్సరం విధ్వంసానికి గురి అయ్యే ప్రాంతాలేవి?
   జ. గోదావరి, కృష్ణా, కావేరీ నదుల డెల్టా ప్రాంతాలు
9. అండమాన్ ప్రాంతంలో ఏర్పడిన ఉష్ణ ప్రాంత తుఫానుల వలన అధిక వర్షపాతం పొందే ప్రాంతం ఏది? జ. కోరమాండల్ ప్రాంతం

---




1. ఏ నెలలో అత్యధిక వర్షపాతం నమోదు అయింది? జ. ఆగస్టు
2. ఏ నెలలలో అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి?
   జ. డిశంబరు నెలలో అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు అయింది. మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది.
3. జూన్, అక్టోబర్ ల మధ్య గరిష్ఠ వర్షపాతం ఎందుకు సంభవిస్తుంది? జ. నైరుతి ఋతుపవనాల వలన
4. మార్చి, మే నెలల మధ్య అత్యధిక ఉష్ణోగ్రత ఎందుకు ఉంటుంది?
   జ. మార్చి 22 నుంచి సూర్యుడు దక్షిణార్ధ గోళం లో ఉన్నందున సూర్య కిరణాలు లంబంగా లేదా తక్కువ ఏటవాలుగా పడతాయి. కాబట్టి సూర్యపుటం ఎక్కువగా ఉండి ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది.
5. ఉష్ణోగ్రత, వర్షపాతాలలో మార్పులకు కారణమయ్యే భోగోళిక అంశాలను పేర్కొనండి.
   జ. అక్షాంశాలు, సముద్రమట్టం నుండి ఎత్తు, సముద్ర సామీప్యం మొదలైనవి ఉషోగ్రత లో మార్పులకు కారణాలు. ఋతుపవనాలు, జెట్ ప్రవాహాలు, పర్వతాలు, తుఫానులు మొదలైనవి వర్షపాతం లో మార్పులకు కారణాలు.
6. హైదరాబాద్ ఏ అక్షాంశం పై ఉంది? జ. 17.4$^{0}$ ఉత్తర అక్షాంశం
7. హైదరాబాద్ యొక్క రేఖాంశం ఏది? జ. 78.5$^{0}$ తూర్పు రేఖాంశం
8. ఈ గ్రాఫ్ ను విశ్లేషించుము.
   జ. 1. ఈ గ్రాఫ్ క్లైమోగ్రాఫ్ . ఇది హదరాబాద్ యొక్క సగటు ఉష్ణోగ్రత, సగటు వర్షపాతంలను తెలియజేస్తుంది.
   2. హైదరాబాద్ 17.4$^{0}$ ఉత్తర అక్షాంశం, 78.5$^{0}$ తూర్పు రేఖాంశంల పై ఉంది.
   3. ఇక్కడ ఈశాన్య ఋతుపవనాల వలన వర్షం కురుస్తుంది.
   4. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు బాగా కురుస్తాయి.
   5. అత్యధిక సగటు వర్షపాతం ఆగస్టు లో సంభవించింది. సుమారు 180 మి.మీ. వర్షపాతం కురిసింది.
   6. ఏప్రిల్, మే, జూన్ నెలలు బాగా వేడిగా ఉండే నెలలు.
   7. అత్యధిక సగటు ఉష్ణోగ్రత మే నెలలో నమోదు అయింది. సుమారు 38$^{0}$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.
   8. డిశంబరు, జనవరి నెలల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా ఉంటాయి.
   9. అత్యల్ప సగటు ఉష్ణోగ్రత డిశంబర్ నెలలో నమోదు అయింది. సుమారు 11$^{0}$ సె.గ్రే. ఉష్ణోగ్రత నమోదు అయింది.
   10. హైదరాబాదు దక్కన్ పీఠభూమిలో ఉంది.

# 5. భారతదేశ నదులు, నీటి వనరులు




పటం 1 : భారతదేశ భౌగోళిక స్వరూపం, నదీ జల వ్యవస్థ

1. భారతదేశ నదీ వ్యవస్థ ఏ ఏ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది?

   జ. హిమాలయాలు, ద్వీపకల్ప  పీఠభూమి, సింధూ-గంగా మైదానం అనే మూడు భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది.

2. పుట్టుక ఆధారంగా భారత దేశ నదీ జల వ్యవస్థను ఎన్ని భాగాలుగా విభజించవచ్చు?

   జ. రెండు భాగాలుగా విభజించవచ్చు. అవి  1) హిమాలయ నదులు  2) ద్వీపకల్ప నదులు

3. ద్వీపకల్ప పీఠభూమి ఎంత ఎత్తు లో ఉంది?  జ. 301 – 1000 మీటర్ల ఎత్తు లో ఉంది.

4. తూర్పుతీరమైదానం ఎంత ఎత్తులో ఉంది?   జ. 0 – 300 మీటర్ల ఎత్తులో ఉంది.

5. గంగా సింధూ మైదానం ఎంత ఎత్తులో ఉంది? జ. 0 – 300 మీటర్ల ఎత్తులో ఉంది.

6. హిమాలయాలు ఎంత ఎత్తు లో ఉన్నాయి?

   జ. హిమాలయాలలో ఉత్తరాన ఉన్నవి 3000 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్నాయి.

   హిమాలయాల్లో దక్షిణాన ఉన్నవి 1001 – 3000  మీటర్ల ఎత్తులో ఉన్నాయి.

7. సింధూనది ఎక్కడ పుట్టింది?

   జ. టిబెట్ లోని మానససరోవరం దగ్గర కైలాస పర్వతాలలో

8. సింధూనది భారతదేశంలోని ఏ ప్రాంతాల గుండా ప్రవహిస్తుంది?

   జ. "లడఖ్", జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాల గుండా

9. సింధూనది ఏ ఏ దేశాల గుండా ప్రవహిస్తుంది?          జ. చైనా, భారతదేశం, పాకిస్తాన్


10. సింధూనది ఏ సముద్రంలో కలుస్తుంది?          జ. అరేబియా సముద్రంలో

11. సింధూనదికి భారత దేశంలో ఉన్న ప్రధానమైన ఉపనదులేవి?     జ. జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్

12. సింధూ నదీ వ్యవస్థ భారత దేశంలోని ఏ ఏ ప్రాంతాలలో ప్రవహిస్తుంది?

    జ. కేంద్రపాలిత ప్రాంతాలైన లడఖ్, జమ్మూ అండ్ కాశ్మీర్, రాష్ట్రాలైన హిమాచల ప్రదేశ్, పంజాబ్ లలో ప్రవహిస్తుంది.

    (వివరణ:- సింధూ నదీ వ్యవస్థ అంటే సింధూ నదీ, దాని ప్రధాన ఉపనదులు అని అర్థం)



పటం 2 : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. గంగా నది ప్రవహించే రాష్ట్రాలేవి? జ. ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్
2. గంగా నది ఉపనదులలో దక్షిణ దిశగా ప్రవహించే నదులేవి? జ. యమునా, గోమతి, గగ్గర, గండక్, కోసి
3. గంగా నది ఉపనదులలో ఉత్తర దిశగా ప్రవహించే నదులేవి? జ. తమ్సా, సోన్
4. యమునా నది ఉపనదులలో ఉత్తర దిశగా ప్రవహించే నదులేవి? జ. చంబల్, సింద్, బేత్వా, కేన్
5. హిమాలయాల్లో పుట్టి గంగా నదిలో కలిసే ఉపనదులలో ముఖ్యమైనవి ఏవి? జ. యమునా, గోమతి, గగ్గర, గండక్, కోసి
6. ద్వీపకల్ప పీఠభూమి లో పుట్టి యమునా నదిలో కలిసే ఉపనదులలో ముఖ్యమైనవి ఏవి? జ. చంబల్, సింద్, బేత్వా, కేన్
7. ద్వీపకల్ప పీఠభూమి లో పుట్టి గంగా నదిలో కలిసే ఉపనదులలో ముఖ్యమైనవి ఏవి? జ. తమ్సా, సోన్
8. గంగానదిని బంగ్లాదేశ్ లో ఏమని పిలుస్తారు? జ. పద్మా నది **(8A) హుగ్లీ నది ఏరాష్ట్రంలో ప్రవహిస్తుంది? జ. పశ్చిమ బెంగాల్**
9. గంగా నది ఎక్కడ రెండు పాయలుగా విడిపోతుంది? జ. ఫరక్కా (పశ్చిమ బెంగాల్ లోని ఫరక్కా దగ్గర)
10. కోల్ కతా ఏ నది ఒడ్డున కలదు? జ. హుగ్లీ నది **(10A) హుగ్లీ నది ఏ నది యొక్క శాఖ (పాయ) ? గంగా నది**
11. దామోదర్ నది ఏ నదికి ఉపనది? జ. హుగ్లీ **(11A) యమునా నది గంగా నది లో ఎక్కడ కలుస్తుంది? జ. అలహాబాద్**
12. యమునా నది ఒడ్డున ఉన్న ముఖ్యమైన నగరాలు ఏవి? జ. డిల్లీ, ఆగ్రా, అలహాబాద్
13. గంగా నది ఒడ్డున గల ముఖ్యమైన నగరాలు ఏవి? జ. కాన్ పూర్, వారణాసి, అలహాబాద్, పాట్నా
**14.** లక్నో ఏ నది ఒడ్డున కలదు? గోమతి **(14A) బనాస్ నది ఏ నదికి ఉపనది? జ. చంబల్**
15. నేపాల్ లో ప్రవహించే నదులేవి? జ. గగ్గర, గండక్, కోసి (ఈ మూడు నదులూ భారతదేశం లోని గంగా నదిలో కలుస్తాయి)
**16.** బ్రహ్మపుత్ర నదిని టిబెట్ లో ఏమంటారు? జ. **"సాంగ్ పో"** **(16A) గౌహతి ఏ నది ఒడ్డున కలదు? జ. బ్రహ్మపుత**
17. టీస్టా (తీస్తా) నది ఏ నది యొక్క ఉపనది? జ. బ్రహ్మపుత్ర (టీస్టా (తీస్తా) నది బంగ్లాదేశ్ లో బ్రహ్మపుత్ర నదిలో కలుస్తుంది)
18. బ్రహ్మపుత్ర నది ఎక్కడ పుడుతుంది? జ. మానససరోవరం దగ్గర కైలాస పర్వతాలలోని "చెమ యుంగ్ డంగ్" హిమానీనదం దగ్గర
19. బ్రహ్మపుత్ర నది టిబెట్ గుండా ప్రవహించి, భారతదేశంలోని ఏ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది? జ. అరుణాచల ప్రదేశ్ లోకి
20. బ్రహ్మపుత్ర నదిని అరుణాచల ప్రదేశ్ లో ఏమని పిలుస్తారు? జ. సియాంగ్, దిహాంగ్ అనే రెండు పేర్లుతో పిలుస్తారు
21. బ్రహమపుత్ర యొక్క ఉపనదులేవి? జ. సుబనసిరి, దిబంగ్, లోహిత్
22. బ్రహ్మపుత్ర నది భారతదేశంలోని ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం
23. బ్రహ్మపుత్ర ఏ ఏ దేశాల గుండా ప్రవహిస్తుంది? జ. చైనా, భారతదేశం, బంగ్లాదేశ్ ల గుండా
24. బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్ లో ఏమని పిలుస్తారు? జ. జమున
25. బంగ్లాదేశ్ లో పద్మా నది (గంగానది) లో, జమున నది (బ్రహ్మపుత్ర నది) కలిసిన తర్వాత దాని పేరేమిటి? జ. మేఘున

## 6. ప్రజలు




1. ఈ పటం దేని ఆధారంగా తయారు చేయబడింది? జ. 2005 లో ఉన్న జనాభా ఆధారంగా
2. భారతదేశం పెద్దది గా చూపబడటానికి కారణం ఏమిటి? జ. జనాభా ఎక్కువ కాబట్టి.
3. ఈ ప్రపంచ పటానికి మిగిలిన ప్రపంచ పటాలకూ తేడా ఏమిటి?

   జ. 1. ఈ ప్రపంచ పటం జనాభా ఆధారంగా తయారుచేయబడింది. మిగిలిన ప్రపంచ పటాలు వైశాల్యం ఆధారంగా తయారుచేయబడ్డాయి.

   2. చైనా, భారత దేశాలు జనాభా లో పెద్ద దేశాలు కాబట్టి వాటిని పెద్దవి గా చూపెట్టారు. అందువల్ల భారతదేశం ఆఫ్రికా ఖండం కంటే దక్షిణానికి విస్తరించినట్టు చూపించడం జరిగింది.

   3. ఆఫ్రికా లో నైజీరియా ను పెద్దది గా చూపించారు. ఎందుకంటే ఇది ఆఫ్రికా లోనే ఎక్కువ జనాభా గల దేశం.


   4. గ్రీన్ లాండ్ ఈ పటం లో లేదు. అక్కడ జనాభా చాలా తక్కువ కాబట్టి చూపించలేదు.

   5. అంటార్కిటికా ఖండాన్ని ఈ పటంలో చూపించలేదు. అక్కడ జనాభా లేరు కాబట్టి చూపించలేదు.

   6. ఈ పటంలో రష్యా, ఆస్ట్రేలియా, అరేబియా ద్వీపకల్పం మొదలగు వాటిని చిన్నవిగా చూపించారు.

4. జనాభా పరంగా ఖండాలను పెద్ద నుంచి చిన్న వరకూ రాయండి.


| | | |
|---|---|---|
| జ. 1. ఆసియా జనాభా | - | 3,905,415,000 (3 బిలియన్ల 905 బిలియన్ల 415 వేలు) |
| 2. ఆఫ్రికా | - | 905,936,000 |
| 3. యూరప్ | - | 728,389,000 |
| 4. దక్షిణ అమెరికా | - | 561,346,000 |
| 5. ఉత్తర అమెరికా | - | 330,606,000 |
| 6. ఆస్ట్రేలియా | - | పటంలో ఇవ్వలేదు |





1. పై గ్రాఫ్ ఏమి తెలియజేస్తుంది? జ. 2011 లో భారత దేశ జనాబా ను వయసులవారీగా, స్త్రీ, పురుషుల వారీగా చూపిస్తుంది.
2. జనగణన ప్రకారం జనాభా ను ఎన్ని వర్గాలుగా విభజించారు? అవి ఏవి?
   జ. మూడు వర్గాలుగా విభజించారు. అవి 1. పిల్లలు 2. పని చేసే వయస్సు 3. వృద్ధులు
3. జనగణన ప్రకారం ఏ వయసు వారిని పిల్లలు గా పరిగణిస్తారు? జ. సాధారణంగా 15 సంవత్సరాలలోపు వారిని
4. జనగణన ప్రకారం పని చేసే వయస్సు ఏది? జ. 15 – 59 సంవత్సరాలు
5. జనగణన ప్రకారం ఏ వయసు వారిని వృద్ధులు గా పరిగణిస్తారు? జ. 59 సంవత్సరాలు పై బడిన వారిని
6. ఏ సమూహపు వయసు (age group) వారు జనాభా లో ఎక్కువ మంది ఉన్నారు? జ. 0 – 5 వయసు వారు
7. జనాభా లో పిల్లల శాతం సుమారుగా ఎంత? జ. సుమారు 33 శాతం
8. జనాభాలో 0 – 5 సంవత్సరాలలోపు పిల్లల శాతం ఎంత? జ. సుమారు 12 శాతం
9. జనాభా లో 6 – 10 సంవత్సరాలలోపు పిల్లల శాతం ఎంత? జ. సుమారు 11 శాతం
10. జనాభా లో 11 – 14 సంవత్సరాలలోపు పిల్లల శాతం ఎంత? జ. సుమారు 10.5 శాతం

-----------------------------------------------------------------------------------------------------

1. ఈ గ్రాఫ్ ను విశ్లేషించుము.
   జ. 1. ఈ గ్రాఫ్ 2011 లో భారత దేశ జనాబా ను వయసులవారీగా వరియూ స్త్రీ, పురుషుల వారీగా చూపిస్తుంది.
   2. సమూహపు వయసుల వారీ గా చూస్తే వయసు పెరుగుతున్న కొద్దీ జనాభా తగ్గుతుంది.
   3. అయుతే 70 – 74 సంవత్సరాల వారి శాతం కంటే 75 – 79 సంవత్సరాల వారి శాతం ఎక్కువగా ఉంది.
   4. 15 సంవత్సరాలలోపు పిల్లలు మొత్తం జనాభా లో సుమారు 33 శాతం ఉన్నారు.
   5. 0 – 5 వయసు వారు జనాభా లో ఎక్కువ మంది ఉన్నారు. వారు జనాభాలో సుమారు 12% ఉన్నారు.
   6. కొన్ని సమూహపు వయసులలో పురుషులు కంటే స్త్రీలు ఎక్కువ మంది ఉన్నారు. ఉదాహరణకు
      75 – 79 సమూహపు వయసు లో పురుషులు కంటే స్త్రీలు ఎక్కువ మంది ఉన్నారు.
   7. మొత్తం జానాభాలో పిల్లలు ఎక్కువగా ఉన్నారు కాబట్టి భవిష్యత్తులో జనాభా పెరిగే అవకాశం ఉంది.
   8. భారత దేశంలో స్త్రీ, పురుష నిష్పత్తి 1000 : 943 గా ఉంది.
   9. స్త్రీల పట్ల వివక్షత తగ్గితే స్త్రీ, పురుష నిష్పత్తి పెరిగే అవకాశం ఉంది.
   10. 2011 జనగణన ప్రకారం భారతదేశ జనాభా సుమారు 121 కోట్లు లేదా 1210 మిలియన్లు




1. పై గ్రాఫ్ దేనిని తెలియజేస్తుంది? జ. 1951 నుండి 2011 వరకూ భారత దేశ జనాభా లోని స్త్రీ, పురుష నిష్పత్తి గురించి
2. 1991 సంవత్సరంతో 2011 సంవత్సరం ను పోల్చినపుడు లింగ నిష్పత్తిలో మార్పు దేనిని సూచిస్తుంది?
   జ. స్త్రీ, పురుష నిష్పత్తి లో పెరుగుదల ను సూచిస్తుంది.
   ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీల సంఖ్య 929 నుండి 943 కు పెరిగింది.
3. లింగ నిష్పత్తి లేదా స్త్రీ పురుష నిష్పత్తి అంటే ఏమిటి? జ. జనాభా లో ప్రతి వెయ్యిమంది పురుషులకు గల స్త్రీల సంఖ్య
4. భారత దేశంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?
   జ. లింగ వివక్షత, మగపిల్లలను కావాలనుకోవడం, ఆడపిల్లలకు సరియైన పోషకాహారం ఇవ్వకపోవడం, ఆడపిల్లల ఆరోగ్యం పట్ల సరియైన శ్రద్ధ చూపకపోవడం, నిరక్షరాస్యత, వరకట్న సమస్య మొదలైనవి.
5. 2011 లో లింగ నిష్పత్తి ఎంత? జ. 1000 : 943
6. అతితక్కువ స్త్రీ పురుష నిష్పత్తి ఏ సంవత్సరంలో నమోదు అయింది? జ. 1991 లో
7. స్త్రీల సంఖ్య 935 కంటే ఎక్కువగా ఎన్ని సార్లు నమోదు అయింది? జ. 3 సార్లు
8. ఏ సంవత్సరంలో స్త్రీ, పురుష నిష్పత్తి అత్యధికంగా ఉంది? జ. 1951 లో
9. 2011 తో పోలిస్తే 1956 లో నే స్త్రీ పురుష నిష్పత్తి మెరుగ్గా ఉంది. కారణం ఏమిటి?
   జ. 1956 నాటికి గర్భ నిర్ధారణ పరీక్షలు వంటి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం
   కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించుకోకుండా ఎక్కువ మంది పిల్లలను కనడం
10. స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి? లేదా లింగ నిష్పత్తి పెరగడానికి ఏమి చేయాలి?
    జ. స్త్రీల పట్ల వివక్షత ఉండకూడదు.
    ఆడశిశువుల భ్రూణహత్యలను ఆపాలి.
    సంరక్షణ, శ్రద్ధలలో, ఆరోగ్య రక్షణలలో బాలురతో సమానమైన ప్రాధాన్యతను బాలికలకు ఇవ్వాలి.
    ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావన ప్రచారం చేయాలి.
    లింగ నిర్ధారణ పరీక్షల చట్టాలను కటినతరం చేయాలి. సక్రమ అమలుకు చర్యలు తీసుకోవాలి.
11. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్ని సార్లు జనగణన జరిగింది? జ. 7 సార్లు




1. పై పట్టికను పరిశీలించి నీ పరిశీలనను రాయుము.

జ. 1. పై గ్రాఫ్ 1951 నుండి 2011 వరకూ భారత దేశ జనాభా లోని స్త్రీ, పురుష నిష్పత్తి గురిచి తెలియజేస్తుంది.

2. జనాభా లో ప్రతి వెయ్యిమంది పురుషులకు గల స్త్రీల సంఖ్య ను లింగ నిష్పత్తి అంటారు.

3. 1951 లో స్త్రీ, పురుష నిష్పత్తి అత్యధికంగా నమోదు అయింది. 1000 : 946

4. 1991 లో అతితక్కువ స్త్రీ పురుష నిష్పత్తి నమోదు అయింది. 1000 : 929

5. 2011 లో స్త్రీ పురుష నిష్పత్తి 1000 : 943 గా నమోదు అయింది.

6. 2001 తో పోలిస్తే 2011 లో లింగ నిష్పత్తి లో 10 శాతం పెరుగుదల కనిపించింది.

7. అక్షరాస్యతా శాతం పెరగడం, ప్రభుత్వం బాలికల విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం, మహిళా సాధికారతకు ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం వలన లింగ నిష్పత్తిలో కొంత పెరుగుదల కనిపించింది.

8. అయితే అమెరికా తో పోలిస్తే భారతదేశ లింగ నిష్పత్తి తక్కువగా ఉంది. ఇది ఆందోళన కలిగించే విషయం.

9. అమెరికా లింగ నిష్పత్తి 1000 : 1056 భారత దేశ లింగ నిష్పత్తి 1000 : 943

10. భారత దేశంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉండడానికి కారణాలు : - లింగ వివక్షత, మగపిల్లలను కావాలనుకోవడం, ఆడపిల్లలకు సరియైన పోషకాహారం ఇవ్వకపోవడం, ఆడపిల్లల ఆరోగ్యం పట్ల సరియైన శ్రద్ధ చూపకపోవడం, నిరక్షరాస్యత, వరకట్న సమస్య, భ్రూణ హత్యలు మొదలైనవి.

11. లింగ నిష్పత్తి పెరగడానికి సూచనలు:-

స్త్రీల పట్ల వివక్షత ఉండకూడదు.

ఆడశిశువుల భ్రూణహత్యలను ఆపాలి.

సంరక్షణ, శ్రద్దలలో, ఆరోగ్య రక్షణలలో బాలురతో సమానమైన ప్రాధాన్యతను బాలికలకు ఇవ్వాలి.

ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావన ప్రచారం చేయాలి.

లింగ నిర్ధారణ పరీక్షల చట్టాలను కఠినతరం చేయాలి. సక్రమ అమలుకు చర్యలు తీసుకోవాలి.

| ప్రాంతం | హర్యానా | పంజాబ్ | ఆంధ్రప్రదేశ్ | కేరళ | అమెరికా |
|---|---|---|---|---|---|

| | | | | | |
|---|---|---|---|---|---|
| **లింగ నిష్పత్తి** | **879** | **895** | **993** | **1034** | **1050** |

**ప్రతి వేయి మంది పురుషులకు స్త్రీలు**


1. లింగ నిష్పత్తి అంటే ఏమిటి? జ. జనాభా లో ప్రతి వెయ్యిమంది పురుషులకు గల స్త్రీల సంఖ్య ను లింగ నిష్పత్తి అంటారు.
2. హర్యానా లో లింగ నిష్పత్తి తక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?
   జ. స్త్రీల పట్ల వివక్షత ఎక్కువగా ఉండడం, అక్షరాస్యతా శాతం తక్కువగా ఉండడం, బాలికల విద్య తక్కువగా ఉండడం, మూడ నమ్మకాలు, భ్రూణ హత్యలు మొదలైనవి.
3. కేరళ లో లింగ నిష్పత్తి ఎక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?
   జ. స్త్రీల పట్ల వివక్షత లేకపోవడం, అక్షరాస్యతా శాతం ఎక్కువగా ఉండడం, బాలికలందరూ విద్యను అభ్యసించడం, స్త్రీలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించడం మొదలైనవి.
4. ఆంధ్రప్రదేశ్ లో లింగ నిష్పత్తి ఎంత? జ. 1000 : 993
5. పై పట్టిక లోని ఏ రాష్ట్రం లో లింగ నిష్పత్తి ఎక్కువగా ఉంది? కేరళ
6. పై పట్టిక లోని రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్న లింగ నిష్పత్తి ఎంత? జ. 1000 : 1034
7. పై పట్టిక లోని ప్రాంతాలలో ఎక్కువగా ఉన్న లింగ నిష్పత్తి ఎంత? జ. 1000 : 1050
8. భారతదేశ లింగ నిష్పత్తి ఎంత? జ. 1000 : 943
9. అమెరికా లింగ నిష్పత్తి ఎంత? జ. 1000 : 1050
10. ఆంధ్రప్రదేశ్ లింగ నిష్పత్తి, భారతదేశ లింగ నిష్పత్తి కంటే మెరుగ్గా ఉందా?
11. జ. అవును. భారతదేశ లింగ నిష్పత్తి - 1000 : 943; ఆంధ్ర ప్రదేశ్ లింగ నిష్పత్తి - 1000 : 993

---

**జనగణన – 2011 ప్రకారం వివిధ పనులు చేసేవారి వివరాలు**

| పనిచేసేవారు | పనిచేసే వారి శాతం |
|---|---|
| రైతులు | 25 |
| వ్యవసాయ కూలీలు | 30 |
| గృహ సంబంధ మరియు చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు | 04 |
| ఇతర పనులు చేసేవారు | 41 |

1. శ్రామిక జనాభా అంటే ఏమిటి? జ. 15 నుండి 59 సంవత్సరాల వయస్సు సమూహాన్ని శ్రామిక జనాభా అంటారు.
2. భారత జనాభా గణన శ్రామిక జనాభాను ఎన్ని భాగాలుగా వర్గీకరించింది? జ. నాలుగు భాగాలుగా
3. రైతులు, వ్యవసాయ కూలీలకు తేడా ఏమిటి?
   జ. సొంత భూమిని లేదా కౌలుకు తీసుకున్న భూమిని సాగుచేస్తున్న వారిని రైతులు అంటారు.
   ఇతరుల వ్యవసాయ భూములలో కూలికి పనిచేసే వారిని వ్యవసాయ కూలీలు అంటారు.
4. వ్యవసాయ రంగం లో పనిచేసే వారి శాతం ఎంత? జ. 55 % ( రైతులు 25% + వ్యవసాయ కూలీలు 30%)
5. శ్రామిక జనాభా లో ఏ వర్గం వారిని చేర్చలేదు? జ. ఇంటి పనులు చేసే గృహిణులను శ్రామిక జనాభా లో చేర్చలేదు.




1. ఏ సంవత్సరం నుండి జనాభా నిరంతరంగా పెరుగుతుంది? జ. 1931 నుండి జనాభా నిరంతరంగా పెరుగుతుంది.
2. రాబోయే జనగణన ను ఏ సంవత్సరంలో నిర్వహిస్తారు? జ. 2021 సంవత్సరం లో నిర్వహిస్తారు.
3. భారతదేశంలో జనగణన ను నిర్వహించే సంస్థ ఏది? జ. సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ
4. 2001 – 2011 దశాబ్ద కాలంలో జనాభా ఎంత పెరిగింది? జ. 181.45 మిలియన్లు లేదా సుమారు 181 మిలియన్లు
5. ఏ సంవత్సరం లో జనాభా పెరుగుదల తక్కువగా నమోదు అయింది? జ. 1921 సంవత్సరంలో
6. ఏ దశాబ్ద కాలంలో జనాభా తగ్గిందో చెప్పండి. జ. 1911 – 1921 దశాబ్ద కాలంలో
7. స్వాతంత్ర్యం తర్వాత జనాభా పెరుగుదలకు కారణమేమి?
   జ. అభివృద్ధి చెందిన వైద్య సదుపాయాలు, జననాల రేటు పెరుగుదల, మరణాల రేటు తగ్గడం, కరువుల ప్రభావాన్ని తగ్గించగలగడం, ఆహార ఉత్పత్తిలో పెరుగుదల, అనేక రోగాలకు వ్యాక్సిన్ లను కనుగొనడం మొదలైనవి.
8. 1921 ను గొప్ప విభాజక సంవత్సరం అని ఎందుకు అంటారు?
   జ. 1921 కి ముందు వరకూ అంటే 1911 వరకూ జనాభా పెరిగింది. 1921 తర్వాత నుంచి అంటే 1931 నుంచి జనాభా పెరిగింది. 1921 లో మాత్రమే జనాభా తగ్గింది. కాబట్టి 1921 ను గొప్ప విభాజక సంవత్సరం అంటారు.
9. సంపూర్ణ జనగణన మొదలైన దగ్గరి నుంచి ఇప్పటికి ఎన్ని సార్లు జనగణన జరిగింది? జ. 14 సార్లు (1881 నుండి 2011 వరకూ)
10. జనగణన ఎప్పుడు మొదలైంది? జ. 1872 సంవత్సరం లో
11. సంపూర్ణ జనగణన ఎప్పుడు మొదలైంది? జ. 1881 సంవత్సరం లో
12. స్వాతంత్ర్యానికి పూర్వం, తర్వాత భారత దేశ జనాభా లో ఏ మార్పును నీవు గమనించావు?
    జ. స్వాతంత్ర్యానికి పూర్వం 1921 లో తప్ప మిగిలిన సంవత్సరాలలో జనాభా పెరిగింది. కాని పెరుగుదల రేటు తక్కువ. స్వాతంత్ర్యం తర్వాత జనాభా నిరంతరంగా పెరుగుతూనే ఉంది. పెరుగుదల రేటు ఎక్కువ గా ఉంది.
13. ఎన్ని సంవత్సరాలకొక సారి జనగణన చేయబడుతుంది? జ. 10 సంవత్సరాల కొక సారి.
14. ప్రస్తుత భారతదేశ జనాభా ఎంత? జ. సుమారు 121 కోట్లు లేదా 1210 మిలియన్లు
15. జనాభా విస్ఫోటనం వాళ్ళ కలిగే సమస్యలేవి? జ. పర్యావరణం పై ఒత్తిడి, నిరుద్యోగం, ఆహార కొరత మొదలైనవి.
16. 1901 - 2001 శతాబ్ద కాలంలో జనాభా ఎన్ని రెట్లు పెరిగింది? జ. సుమారు 4.3 రెట్లు

భారత దేశ జనాభా పెరుగుదల స్వరూపం, శాతం

| సంవత్సరం | మొత్తం జనాభా | జనాభా పెరుగుదల | దశాబ్ద కాలంలో |
|---|---|---|---|

| | (మిలియన్లలో) | (మిలియన్లలో) | మార్పు శాతం |
|---|---|---|---|
| 1951 | 361 | --- | --- |
| 1961 | 439 | 78 | 21.61 |
| 1971 | 548 | 109 | 24.83 |
| 1981 | 683 | 135 | 24.64 |
| 1991 | 846 | 163 | 23.87 |
| 2001 | 1029 | 183 | 21.63 |
| 2011 | 1210 | 181 | 17.59 |

1. పై పట్టిక ను విశ్లేశించుము.

జ. 1. 1951 నుండి 2011 వరకూ ప్రతి దశాబ్దానికి జనాభా పెరుగుదల, దశాబ్ద కాలంలో జనాభా మార్పు శాతం లను ఈ పట్టిక తెలియజేస్తుంది.

2. 1951 నుండి 2011 జనాభా పెరుగుతూనే ఉంది. 3. 1971 వరకూ పెరుగుదల రేటు ఎక్కువగా ఉంది.

4. 1951 – 61 దశాబ్దంలో జనాభా 21.61 శాతం పెరగగా, 1961 – 71 దశాబ్దంలో 24.83 శాతం పెరిగింది.


5. 1971 – 81 దశాబ్దం నుండి వృద్ధి శాతం మెల్లగా తగ్గుతోంది.

6. 1971 – 81 లో 24.64%, 1981 – 91 లో 23.87%, 1991 – 2001 లో 21.63%, 2001 – 11 లో 17.59% జనాభా పెరిగింది.


6. 1981 నుండి జననాల శాతం క్రమేపీ తగ్గుతోంది. అందువల్ల జనాభా వృద్ధి శాతం కూడా తగ్గుతోంది.

7. 2011 లో భారత దేశ జనాభా సుమారు 1210 మిలియన్లు.


---




1. పై గ్రాఫు ఏమి తెలియజేస్తుంది? జ. 1961 – 2011 కాలంలో భారతదేశంలో ఫెర్టిలిటీ రేటు గురించి తెలియజేస్తుంది.
2. ఫెర్టిలిటీ రేటు అంటే ఏమిటి? జ. ఒక మహిళ పునరుత్పత్తి వయస్సు చివరి వరకూ జీవించి ఉండి, ప్రస్తుత తీరు ప్రకారం పిల్లలను కంటే పుట్టే మొత్తం పిల్లలను ఫెర్టిలిటీ శాతం అంటారు.
3. ఫెర్టిలిటీ రేటు 2.7 ఉంటే దాని అర్థం ఏమిటి? జ. ప్రతీ మహిళా సగటున రెండు నుండి ముగ్గురు బిడ్డలకు జన్మనిస్తుందని అర్థం
4. పై గ్రాఫు నుండి మీరు ఏమి గమనించారు? జ. ఫెర్టిలిటీ రేటు క్రమంగా తగ్గుతోంది.
5. 1961 లో ఒక స్త్రీ సగటున ఎంతమందికి జన్మనిచ్చేది? జ. ఆరుగురు.
6. ఫెర్టిలిటీ రేటు క్రమంగా తగ్గడం వల్ల సంభవించే పరిణామమేమిటి? జ. జనాభా పెరుగుదల రేటు తగ్గుతూ ఉంటుంది.
7. 2011 లో భారత దేశ ఫెర్టిలిటీ రేటు (శాతం) ఎంత? జ. 2.7 8. ఆంధ్ర ప్రదేశ్ ఫెర్టిలిటీ రేటు (శాతం) ఎంత? జ. 1.9




1. జన సాంద్రత అంటే ఏమిటి? జ. ఒక ప్రాంత జనాభా ను ఆ ప్రాంత వైశాల్యం తో భాగిస్తే వచ్చే దానిని జన సాంద్రత అంటారు
2. జన సాంద్రత ను ఎంత వైశాల్యానికి తెలియజేస్తారు? జ. ఒక చదరపు కిలోమీటరు కి
3. 2011 జనగణన ప్రకారం భారతదేశ జన సాంద్రత ఎంత? జ. 382
4. అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రమేది? జ. బీహార్ (4A) అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రమేది? జ. అరుణాచల్ ప్రదేశ్
5. 2011 జనగణన ప్రకారం బీహార్ జన సాంద్రత ఎంత? జ. 1106 (5A) అరుణాచల్ ప్రదేశ్ జన సాంద్రత ఎంత? జ. 17
6. అరుణాచల్ ప్రదేశ్ లో తక్కువ జనసాంద్రత ఉండడానికి కారణమేమిటి? జ. భూభాగంలో ఎక్కువగా కొండలు ఉండడం
7. బీహార్ లో ఎక్కువ జనసాంద్రత ఉండడానికి కారణమేమిటి?
   జ. గంగానది ప్రవహిస్తున్న కారణంగా బీహార్ లో సారవంతమైన నేల, సాగునీటి సౌకర్యం ఉండడం వలన జనసాంద్రత ఎక్కువ
8. పై పటాన్ని పరిశీలించి ఎటువంటి ప్రాంతాలలో జన సాంద్రత ఎక్కువగా ఉంటుందో చెప్పండి.
   జ. నదీ తీర ప్రాంతాలలో సముద్ర తీర ప్రాంతాలలో జన సాంద్రత ఎక్కువ గ ఉంటుంది.
9. పై పటాన్ని పరిశీలించి ఎటువంటి ప్రాంతాలలో జన సాంద్రత తక్కువగా ఉంటుందో చెప్పండి.
   జ. కొండలు, పర్వతాలు, ఎడారులు, నీటి సదుపాయం లేని ప్రదేశాలలో జన సాంద్రత తక్కువగా ఉంటుంది.
10. పై పటాన్ని పరిశీలించి చదరపు కిలోమీటరుకు 1 – 4 జన సంఖ్య గల ఏదైనా ఒక రాష్ట్రం పేరు చెప్పండి. జ. హిమాచల్ ప్రదేశ్
11. పై పటాన్ని పరిశీలించి జన సాంద్రత 5 – 24 గల ఏదైనా ఒక ప్రాంతం పేరు చెప్పండి. జ. థార్ ఎడారి
12. ద్వీపకల్ప పీఠభూమి లోని అనేక ప్రాంతాలలో జనసాంద్రత ఎంత ఉంది? జ. 25 - 249
13. భారతదేశ భోగోళిక స్వరూపానికి, జనాభా సాంద్రత కు మధ్య ఏమైనా సంబంధం ఉందా?
    జ. భారతదేశ భోగోళిక స్వరూపానికి, జనాభా సాంద్రత కు మధ్య సంబంధం ఉంది.
    నదీ తీరాలలో , డెల్టా ప్రాంతాలలో, కోస్తా ప్రాంతాలలో జన సాంద్రత ఎక్కువ. గంగా సింధూ మైదానంలో, తీరమైదానాలలో జనసాంద్రత ఎక్కువగా ఉంది. ఎడారులు, కొండలు, పర్వతాలు ఉన్న ప్రాంతాలలో జన సాంద్రత తక్కువ. థార్ ఎడారి, రాన్ ఆఫ్ కచ్, హిమాలయాలు ఉన్న ప్రదేశాలలో జన సాంద్రత తక్కువగా ఉంది.




| స్థానం | జిల్లా | జనసాంద్రత |
|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 462 |
| 2 | విశాఖపట్నం | 384 |
| 3 | విజయనగరం | 358 |
| 4 | తూర్పు గోదావరి | 477 |
| 5 | పశ్చిమ గోదావరి | 508 |
| 6 | కృష్ణా | 519 |
| 7 | గుంటూరు | 429 |
| 8 | ప్రకాశం | 192 |
| 9 | ఎస్.పి.ఎస్ నెల్లూరు | 227 |
| 10 | వై.ఎస్.ఆర్ కడప | 188 |
| 11 | చిత్తూరు | 275 |
| 12 | కర్నూలు | 229 |
| 13 | అనంతపురం | 213 |




1. ఏ జిల్లాలో తక్కువ జనసాంద్రత తక్కువగా ఉంది? జ. వై యస్ ఆర్ కడప
2. ఏ జిల్లాలో ఎక్కువ జనసాంద్రత ఎక్కువగా కలదు? జ. కృష్ణా
3. కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో జనసాంద్రత ఎందుకు ఎక్కువ?
   జ. కృష్ణా జిల్లాలో కృష్ణా నది, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాలలో గోదావరి నది ప్రవహిస్తుండడం వలన సాగునీరు పుష్కలంగా లభిస్తుంది. సారవంతమైన డెల్టా ప్రాంతాలు ఉండడం వలన వ్యవసాయానికి అనుకూలం. ఈ పట్టణాలు అభివృద్ధి చెందడం వలన జనసాంద్రత ఎక్కువ.
4. అనంతపురం, ప్రకాశం, వై. యస్. ఆర్. కడప జిల్లాల్లో జనసాంద్రత ఎందుకు తక్కువ?
   జ. ఈ ప్రాంతాలలో వర్షపాతం తక్కువ. పెద్ద నదులు లేవు. కొండలు ఎక్కువ. కాబట్టి జనసాంద్రత తక్కువ.
5. ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్ని జిల్లాలు కలవు? జ. 13 జిల్లాలు
6. ఆంధ్ర ప్రదేశ్ లో కోస్తా ప్రాంతం లోని జిల్లాలు ఎన్ని? 9 జిల్లాలు
7. విజయనగరం కంటే విశాఖ పట్టణం జన సాంద్రత ఎక్కువ. కారణం ఏమిటి?
   జ. విశాఖ పట్టణం సముద్ర తీర ప్రాంతం లో ఉంది. అక్కడ రేవు పట్టణం, విమానాశ్రయం ఉన్నాయి. అనేక పరిశ్రమలు ఉన్నాయి. కాబట్టి విజయనగరం కంటే విశాఖ పట్టణం జనసాంద్రత ఎక్కువ.


ప్రపంచ జానాభా – గతం, భవిష్యత్తు అంచనా ( మిలియన్లలో)


| ప్రాంతం / సంవత్సరం | 1500 | 1600 | 1700 | 1800 | 1900 | 1950 | 1999 | 2012 | 2050 | 2150 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రపంచం | 458 | 580 | 682 | 978 | 1650 | 2521 | 5978 | 7052 | 8909 | 9746 |
| ఆఫ్రికా | 86 | 114 | 106 | 107 | 133 | 221 | 767 | 1052 | 1766 | 2308 |
| ఆసియా | 243 | 339 | 436 | 635 | 947 | 1402 | 3634 | 4250 | 5268 | 5561 |
| యూరపు | 84 | 111 | 125 | 203 | 408 | 547 | 729 | 740 | 628 | 517 |
| లాటిన్ అమెరికా -కరేబియన్ | 39 | 10 | 10 | 24 | 74 | 167 | 511 | 603 | 809 | 912 |
| ఉత్తర అమెరికా | 3 | 3 | 2 | 7 | 82 | 172 | 307 | 351 | 392 | 398 |
| ఓషియానియా | 3 | 3 | 3 | 2 | 6 | 13 | 30 | 38 | 46 | 51 |

1. ప్రపంచ జనాభా మొదటి సారిగా రెట్టింపు కావడానికి ఎన్ని శతాబ్దాలు పట్టింది?
   ж. మూడు శతాబ్దాలు (1500 లో 458 మిలియన్ల నుంచి 1800 లో 978 మిలియన్లకు పెరిగింది. 458 x 2 = 916)
2. ఏ ఖండం ఎక్కువ కాలం అత్యధిక జనాభాతో ఉంది? జ. ఆసియా
3. ఏ ఖండం యొక్క జనాభా భవిష్యత్తులో తగ్గనుంది? జ. యూరప్ ఖండం
4. ఏ ప్రాంతం లో తక్కువ జనాభా ఉంది? జ. ఓషియానియా (4A) ఆస్ట్రేలియా ఏ ప్రాంతం లోని భాగం? జ. ఓషియానియా
5. ఆఫ్రికా ఖండం లో 1700 లో జనాభా 106 మిలియన్లు నుండి 1800 లో 107 మిలియన్ల కు పెరిగింది. ఇంత తక్కువగా పెరగడానికి కారణం ఏమిటి?
   జ. బానిస వ్యాపారం ఒక కారణం. ఆఫ్రికా ఖండం లోని ప్రజలను బానిసలుగా పట్టుకొని అమెరికాలో అమ్మేవారు. వలస పాలన మరొక కారణం. వలస పాలకులు ఆఫ్రికా ప్రజలను దోచుకోవడం వలన మరణాలు ఎక్కువగా సంభవించాయి.
6. 1800 లో ఏ ఖండం లో జానాభా తగ్గింది? జ. ఓషియానియా
7. 1700 నుంచి 1800 కు ఏ ప్రాంతం లో జనాభా మూడు రెట్లుకు పైగా పెరిగింది? జ. ఉతర అమెరికా లో
8. 2150 నాటికి ప్రపంచ జనాభా ఎంత ఉంటుందని అంచనా ? జ. 9746 మిలియన్లు






1. పై గ్రాఫు దేనిని తెలియజేస్తుంది? జ. 1990 నుండి జనాభా పెరుగుదల, అటవీ నష్టం ను తెలియజేస్తుంది.
2. పై గ్రాఫును పరిశీలించి జనాభా పెరుగుదలకు, అటవీ నష్టానికి గల సంబంధం చెప్పండి.
   జ. సాధారణంగా జనాభా పెరిగితే, అటవీ నష్టం కూడా పెరుగుతుంది. అనగా జనాభా పెరిగితే అటవీ విస్తీర్ణం తగ్గుతుంది.
3. ఏ ఖండం లో అటవీ నష్టం ఎక్కువగా ఉంది? జ. ఆఫ్రికా ఖండంలో





1. బంగ్లాదేశ్ జనసాంద్రత, అల్జీరియా జన సాంద్రత లను పోల్చండి.
   జ. బంగ్లాదేశ్ జనసాంద్రత, అల్జీరియా జనసాంద్రత కంటే ఎక్కువగా ఉంది.
2. బంగ్లాదేశ్ లో జనసాంద్రత ఎక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?
   జ. బంగ్లాదేశ్ లో పద్మానది, జమున నది మొదలైన నదులు ఉన్నాయి. డెల్టా ప్రాంతాలు ఉన్నాయి. ఇవి వ్యవసాయానికి అనుకూలం. దీనికి దక్షిణాన బంగాళాఖాతం ఉంది. సముద్ర తీరప్రాంతాలు రేవు పట్టణాలకు అనుకూలం. అంతర్జాతీయ వ్యాపారానికి అనుకూలం. కాబట్టి ఇక్కడ జనసాంద్రత ఎక్కువ.
3. అల్జీరియా లో జనసాంద్రత తక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?
   జ. అల్జీరియా లో ఎక్కువ భాగం సహారా ఎడారి ఉంది. ఎడారి ప్రాంతాలు నివాసానికి అంత అనుకూలం కాదు. కాదు కాబట్టి జనసాంద్రత తక్కువ.
4. అల్జీరియా ఉత్తరభాగం లో జనసాంద్రత ఎక్కువ గా ఉంది. కారణం ఏమిటి?
   జ. అల్జీరియా ఉత్తరాన మధ్యధరా సముద్రం ఉంది. సముద్ర తీరప్రాంతాలు రేవు పట్టణాలకు అనుకూలం. అంతర్జాతీయ వ్యాపారానికి అనుకూలం. కాబట్టి ఇక్కడ జన సాంద్రత అధికం. మిగిలిన ప్రాంతం లో ఎక్కువ భాగం సహారా ఎడారి ఉంది.
5. బంగ్లాదేశ్ ఏ ఖండం లో కలదు? జ. ఆసియా ఖండం లో కలదు.
6. అల్జీరియా ఏ ఖండం లో కలదు? జ. ఆఫ్రికా ఖండం లో కలదు.
7. బంగ్లాదేశ్ దక్షిణాన ఉన్న సముద్రం ఏది? జ. బంగాళాఖాతం
8. అల్జీరియా కు ఉత్తరాన ఉన్న సముద్రం ఏది? జ. మధ్యధరా సముద్రం
9. తక్కువ జన సాంద్రత గల ప్రాంతాలు బంగ్లాదేశ్ లో ఎక్కడ ఉన్నాయి?
   జ. బంగ్లాదేశ్ లోని నైరుతి ప్రాంతం, ఆగ్నేయ ప్రాంతాలలో
10. అల్జీరియ లో అత్యధిక ప్రాంతం లో జన సాంద్రత ఎంతగా ఉంది? జ. చదరపు కిలోమీటరు కి 1 – 4




1. పైవి గ్రాఫులు వేటిని సూచిస్తున్నాయి?

   జ. 2012 లో స్వీడన్, కెన్యా, మెక్సికో లలో జనాభా ను వయసులవారీగా, స్త్రీ, పురుషుల వారీగా చూపిస్తుంది.

2. ఏ దేశ జనాభా పెరుగవచ్చు?

   జ. 1. మొత్తం జనాభాలో చిన్నవాళ్ళు అధిక సంఖ్యలో ఉంటే రానున్న సంవత్సరాలలో వాళ్ళు ఎదిగి, పెళ్లి చేసుకుని పిల్లల్ని కంటారు. ఫలితంగా భవిష్యత్తు లో జనాభా పెరుగుతుంది.

   2. కెన్యాలో మొత్తం జనాభాలో చిన్న పిల్లలు ఎక్కువగా ఉన్నారు. కావున జనాభా పెరగవచ్చు.

3. ఏ దేశ జనాభా ఇంకా తగ్గవచ్చు?

   జ. 1. మొత్తం జనాభాలో చిన్నవాళ్ళు అధిక సంఖ్యలో ఉంటే రానున్న సంవత్సరాలలో వాళ్ళు ఎదిగి, పెళ్లి చేసుకుని పిల్లల్ని కంటారు. ఫలితంగా భవిష్యత్తు లో జనాభా పెరుగుతుంది.

   2. స్వీడన్ లో మొత్తం జనాభాలో చిన్న పిల్లల సంఖ్య తక్కువగా ఉంది. కావున భవిష్యత్తు లో జనాభా తగ్గవచ్చు.

4. ఏ దేశ జనాభా పిరమిడ్ ఆకారంలో లేదు? జ. స్వీడన్

5. కెన్యా లో 0 – 4 వయసు మగ పిల్లలు ఎంతమంది ఉన్నారు? జ. సుమారు 3.4 మిలియన్లు

6. మెక్సికో లో 0 – 4 వయసు ఆడ పిల్లలు ఎంతమంది ఉన్నారు? జ. సుమారు 5.2 మిలియన్లు

7. స్వీడన్ లో 20 – 24 వయసు వారిలో స్త్రీ, పురుష నిష్పత్తి ఏ విధంగా ఉంది?

   జ. స్వీడన్ లో 20 – 24 వయసు వారిలో స్త్రీ, పురుష నిష్పత్తి అసమానంగా ఉంది. ఈ వయసు వారిలో పురుషులు 335,000 మంది ఉన్నారు. స్త్రీలు సుమారు 310,000 మంది ఉన్నారు.

# 7. ప్రజలు – నివాస ప్రాంతాలు

| నివాసప్రాంత రకం | 2000 సంవత్సరంలో జనాభా అంచనా (లక్షలలో) | నగర మొత్తం జనాభాలో శాతం |
|---|---|---|
| 1. జుగ్గి జోప్డి ప్రాంతాలు | 20.72 | 14.8 |
| 2. మురికివాడలుగా గుర్తించిన ప్రాంతాలు | 26.64 | 19.1 |
| 3. అనధీకృత కాలనీలు | 7.40 | 5.3 |
| 4. జుగ్గి జోప్డి పున:నివాస కాలనీలు | 17.76 | 12.7 |
| 5. గ్రామాలు | 7.4 | 5.3 |
| 6. క్రమబద్ధీకరించిన అనధీకృత కాలనీలు | 17.76 | 12.7 |
| 7. పట్టణ గ్రామాలు | 8.88 | 6.4 |
| 8. ప్రణాళికాబద్ధ కాలనీలు | 33.08 | 23.7 |
| మొత్తం | 139.64 | 100 |

1. పై పట్టిక దేనిని తెలియజేస్తుంది? జ. 2000 సంవత్సరంలో డిల్లీ జనాభా (అంచనా) ను, నివాస ప్రాంత రకాలను
2. 2000 సంవత్సరంలో డిల్లీ జనాభా (అంచనా) ఎంత? జ. 139.64 లక్షలు (1 కోటీ 39 లక్షల 64 వేలు)
3. జుగ్గి జోప్డి ప్రాంతాలు అంటే ఏమిటి? జ. చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని గుడిసెలు ఉండే ప్రాంతాలు
4. డిల్లీ లో ప్రణాళికాబద్ధ కాలనీలలో (పూర్తి చట్టబద్ధ కాలనీలలో) నివసిస్తున్న జనాభా శాతం ఎంత?
   జ. 23.7 శాతం (సుమారు 24 శాతం)
5. సమానమైన జనాభా నివసిస్తున్న ప్రాంతాలేవి?
   జ. అనధీకృత కాలనీలు (7.40 లక్షలు) మరియూ గ్రామాలు (7.40 లక్షలు) లేదా
   జుగ్గి జోప్డి పున:నివాస కాలనీలు (17.76 లక్షలు) మరియూ క్రమబద్ధీకరించిన అనధీకృత కాలనీలు (17.76 లక్షలు)
6. పై వాటిలో చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించబడని ప్రాంతాలేవి?
   జ. జుగ్గి జోప్డి ప్రాంతాలు, అనధీకృత కాలనీలు
7. పేద ప్రజలు కొన్ని ప్రాంతాలలో నివాసాలు ఏర్పరచుకొన్నారు. తర్వాత అధికారులు ఈ ప్రాంతాలను చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించారు. అవి ఏవి?
   జ. మురికివాడలుగా గుర్తించిన ప్రాంతాలు, జుగ్గి జోప్డి పున:నివాస కాలనీలు, క్రమబద్ధీకరించిన అనధీకృత కాలనీలు
8. జుగ్గి జోప్డి అంటే ఏమిటి? జ. గుడిసె
9. డిల్లీ కి మాస్టర్ ప్రణాళికలను తయారు చేసిన సంస్థ ఏది? జ. డిల్లీ అభివృద్ధి సంస్థ **(DDA – Delhi Development Authority)**
10. డిల్లీ కి ఇప్పటి వరకూ ఎన్ని మాస్టర్ ప్రణాళికలను తయారు చేసారు? జ. మూడు
11. చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించబడని ప్రాంతాలలో ఎంత శాతం జనాభా నివసిస్తున్నారు?
    జ. 20.1 శాతం (జుగ్గి జోప్డి ప్రాంతాలలో 14.8%, అనధీకృత కాలనీలలో 5.3%, మొత్తం 20.1%)
12. ఎక్కువ మంది జనాభా ఏ నివాస ప్రాంతంలో నివసిస్తున్నారు? ఎంత శాతం?
    జ. ఎక్కువ మంది జనాభా ప్రణాళికాబద్ధ కాలనీలు లో నివసిస్తున్నారు. అది 23.7 శాతం
13. క్రమబద్ధీకరించిన అనధీకృత కాలనీలలో ఎంత జనాభా నివసిస్తున్నారు? వారి శాతం ఎంత?
    జ. క్రమబద్ధీకరించిన అనధీకృత కాలనీలలో 17.76 లక్షల జనాభా నివసిస్తున్నారు. వారి శాతం 12.7
14. ఎక్కువ మంది పేద ప్రజలు ఏ నివాస ప్రాంతంలో నివసిస్తున్నారు? ఎంత శాతం?
    జ. ఎక్కువ మంది (26.64 లక్షలమంది) పేద ప్రజలు “మురికివాడలుగా గుర్తించిన ప్రాంతాలు” లో నివసిస్తున్నారు. అది 19.1%

**విశాఖపట్నం జనాభా**

| సంవత్సరం | జనాభా | మార్పు శాతంలో |
|---|---|---|
| 1901 | 40,892 | --- |
| 1911 | 43,414 | +6.2% |
| 1921 | 44,711 | +3.0% |
| 1931 | 57,303 | +28.2% |

| | | |
|---|---|---|
| 1941 | 70,243 | +22.6% |
| 1951 | 1,08,042 | +53.8% |
| 1961 | 2,11,190 | +95.5% |
| 1971 | 3,63,467 | +72.1% |
| 1981 | 6,03,630 | +66.1% |
| 1991 | 7,52,031 | +24.6% |
| 2001 | 13,45,938 | +78.97% |
| 2011 | 20,35,690 | +51.2% |

1. విశాఖపట్నం జనాభా గణనీయంగా పెరగడానికి గల కారణమేమి?

   జ. రేవు పట్టణం ఉండడం, రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందడం, విద్య, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండడం, వైద్య సదుపాయాలు ఎక్కువగా ఉండడం, వర్తక, వ్యాపారాలు అభివృద్ధి చెందడం మొదలైనవి.
2. ఏ దశకం నుంచి ఏ దశకానికి జనాభా పెరుగుదల (శాతంలో) అత్యధికంగా ఉంది?

   జ. 1941-51 దశకం నుంచి 1951-61 దశకానికి జనాభా పెరుగుదల (శాతంలో) అత్యధికంగా ఉంది. అది 95.5%
3. ఏ దశకం నుంచి ఏ దశకానికి జనాభా పెరుగుదల (శాతంలో) అతి తక్కువగా ఉంది?

   జ. జ. 1901-11 దశకం నుంచి 1911-21 దశకానికి జనాభా పెరుగుదల (శాతంలో) అతి తక్కువగా ఉంది. అది 3.0%
4. జనాభా సుమారుగా రెండు రెట్లు ఏ దశకంలో పెరిగింది? జ. 1951-61 దశకంలో
5. ఈ పట్టిక లో నీవు గమనించిన మార్పులేవి?

   జ. విశాఖపట్నం జనాభా పెరుగుతూనే ఉంది. అయితే పెరుగుదల రేటులో హెచ్చు తగ్గులు ఉన్నాయి.

---

( ఈ క్రింద ఇవ్వబడిన పట్టిక టెక్స్ట్ బుక్ లో లేదు. జూన్-2015 పరీక్షలలో ఇవ్వబడింది)

**ఢిల్లీ నగర జనాభా**

| సంవత్సరం | జనాభా (లక్షల్లో) |
|---|---|
| 1951 | 20 |
| 1961 | 35 |
| 1971 | 48 |
| 1981 | 68 |
| 1991 | 100 |
| 2001 | 120 |

1. ఢిల్లీ నగర జనాభా అనూహ్యంగా ఏ దశాబ్దంలో పెరిగింది? దానికి ప్రధాన కారణం ఏమై ఉండవచ్చని నీవు అనుకుంటున్నావు? (జూన్-2015 లో ఇచ్చిన ప్రశ్న)


   జ. 1. 1981-91 దశాబ్దంలో ఢిల్లీ నగర జనాభా అత్యధికంగా పెరిగింది.

   2. ఉపాధి అవకాశాలు, వలసలు, విద్య, వైద్య సదుపాయాలూ మొదలగు కారణాల వలన ఢిల్లీ జనాభా పెరిగింది.
2. ఢిల్లీ జనాభా 5 రెట్లు పెరగడానికి ఎన్ని దశాబ్దాలు పట్టింది?

   జ. 4 దశాబ్దాలు పట్టింది. 1951 దశకంలో 20 లక్షల జనాభా 1991 దశకంలో 100 లక్షలు అయింది.
3. 1991 దశకం నుంచి 2001 దశకానికి జనాభా ఎంత శాతం పెరిగింది? జ. 20%


# 8. ప్రజలు – వలసలు

పటం 1: పట్టణం నుంచి పట్టణానికి అంతర రాష్ట్ర నికర వలస అంచనా,
పట్టణ అంతర రాష్ట్ర వలస 2001-2011




1. పై పటం దేని గురించి తెలియచేస్తుంది?
   జ. 2001 -2011 మధ్య పట్టణం నుంచి పట్టణానికి అంతర రాష్ట్ర నికర వలస అంచనాను తెలియజేస్తుంది.
2. ఢిల్లీ కి ఏ రాష్ట్రం నుంచి వలసలు ఎక్కువగా ఉన్నాయి? జ. ఉత్తర ప్రదేశ్ నుంచి
3. ఢిల్లీ కి ఏ ఏ రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నారు? బీహార్, ఉత్తర ప్రదేశ్ ల నుంచి
4. ఏ ఏ రాష్ట్రాల నుంచి వలసలు ఎక్కువగా ఉన్నాయి? జ. ఉత్తరప్రదేశ్, బీహార్
5. ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఏ రాష్ట్రానికి వలసలు జరుగుతున్నాయి? జ. కర్ణాటక రాష్ట్రానికి
6. ఆంధ్ర ప్రదేశ్ నుంచి కర్ణాటక రాష్ట్రానికి వలసలకు కారణం ఏమి అయి ఉండవచ్చు?
    జ. కర్ణాటక రాష్ట్రం లోని బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది. ఆ పరిశ్రమ లో ఉద్యోగాలకోసం వలసలు జరుగుతున్నాయి.
7. బీహార్ నుంచి ఏ ఏ ప్రాంతాలకు వలసలు జరుగుతున్నాయి? జ. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ లకు
8. ఉత్తర ప్రదేశ్ నుంచి ఏ ఏ ప్రాంతాలకు వలసలు జరుగుతున్నాయి? జ. మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ లకు
9. ఢిల్లీకి అత్యధిక వలసలు ఎందుకు ఉన్నాయి?
    జ. ఢిల్లీ దేశానికి రాజధాని గా ఉండడం వల్ల అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయి. ఉద్యోగం కోసం అనేక మంది వలస వస్తారు. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండడం, విద్య, వైద్య సదుపాయాలూ ఎక్కువగా ఉండడం వల్ల వలసలు ఎక్కువగా ఉన్నాయి.
10. 2007 – 08 లో స్థూల రాష్ట్రోత్పత్తి అత్యంత తక్కువగా ఉన్న ఈశాన్య రాష్ట్రాల పేర్లు రాయండి.
     జ. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, మేఘాలయ
11. 2007 – 08 లో అసోం స్థూల రాష్ట్రోత్పత్తి ఎంత? జ. 0.2 – 0.6 లక్షల కోట్లు

పటం 2: గ్రామీణం నుంచి పట్టణానికి అంతర రాష్ట్ర నికర వలస అంచనా, పట్టణ అంతర రాష్ట్ర వలస 2001-2011




1. పై పటం దేని గురించి తెలియచేస్తుంది?

   జ. 2001 -2011 మధ్య గ్రామీణం నుంచి పట్టణానికి అంతర రాష్ట్ర నికర వలస అంచనాను తెలియజేస్తుంది.
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏ రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వస్తున్నారు? జ. కర్ణాటక రాష్ట్రం
3. డిల్లీ కి ఏ ఏ రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నారు? బీహార్, ఉత్తర ప్రదేశ్ ల నుంచి
4. బీహార్ నుంచి వలసలు ఏ ఏ ప్రాంతాలకు జరుగుతున్నాయి? జ. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, డిల్లీ
5. ఉత్తర ప్రదేశ్ లోకి ఏ ఏ రాష్ట్రాల నుంచి వలసలు వస్తున్నారు? జ. బీహార్, మధ్య ప్రదేశ్ ల నుంచి
6. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళటానికి ప్రధాన కారణం ఏమిటి?


   జ. గ్రామీణ ప్రాంతాలలో తగినన్ని ఉపాధి అవకాశాలు లేవు. గ్రామీణ ఉపాధిలో తగినంత ఆదాయం లేదు. అందువల్ల గ్రామీణ ప్రజలు పట్టణ ప్రాంతాలలో మెరుగైన ఉపాధి కోసం వలస వెళుతున్నారు.
7. జనగణన ప్రకారం భారతదేశంలో ప్రతి నలుగురిలో ఎంతమంది వలస వచ్చిన వాళ్ళుగా ఉన్నారు?

   జ. ఒకరు (జాతీయ జనాభా గణన ప్రకారం భారతదేశంలో ప్రతి నాల్గవ వ్యక్తి వలస వచ్చిన వాళ్ళే)
8. 2001 జనగణన ప్రకారం వలస వెళ్ళిన వాళ్ళల్లో ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వలస వెళ్ళిన వారి శాతం ఎంత? జ. 13.8%
9. 2001 జనాభా లెక్కల ప్రకారం ఎంత మంది వలస వెళ్ళారు? జ. 30.7 కోట్ల మంది లేదా 307 మిలియన్ల మంది
10. స్త్రీలు వలస వెళ్ళటానికి ప్రధాన కారణం ఏది? జ. వివాహం
11. పురుషులు వలస వెళ్ళటానికి ప్రధాన కారణం ఏది? జ. ఉపాధి లేదా ఉపాధికోసం అన్వేషణ
12. ఒక వ్యక్తిని వలస వెళ్ళిన వాళ్ళుగా గుర్తించటానికి జనాభా గణన ఉపయోగిస్తున్న ప్రామాణికాలేవి?

    జ. 1. జన్మస్థానం – ఒక వ్యక్తి పుట్టిన ప్రదేశం

    2. ఇంతకుముందు నివాసం ఉన్న స్థలం – ఒక వ్యక్తి ఆరు నెలలు లేదా అంతకు మించి ఎక్కువ కాలం పాటు ఉన్న ప్రదేశం

పటం 3: ప్రధాన అంతర రాష్ట్ర వలస మార్గాల అంచనా: 2001-2011




1. పై పటం దేని గురించి తెలియచేస్తుంది?

   జ. 2001 -2011 మధ్య ప్రధాన అంతర రాష్ట్ర వలస మార్గాల అంచనాను తెలియజేస్తుంది.
2. పై పటంలో ఎన్ని అంతర రాష్ట్ర ప్రధాన వలస మార్గాలను చూపించారు? జ. పది
3. ఉత్తర భారత దేశం లో అంతర రాష్ట్ర ప్రధాన వలస మార్గాలు ఏ ఏ రాష్ట్రాలలో ఉన్నాయి?


   జ. ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, హర్యానా, డిల్లీ
4. తూర్పు భారత దేశం లో అంతర రాష్ట్ర ప్రధాన వలస మార్గాలు ఏ ఏ రాష్ట్రాలలో ఉన్నాయి?

   జ. బీహార్, పశ్చిమ బెంగాల్
5. దక్షిణ భారత దేశం లో అంతర రాష్ట్ర ప్రధాన వలస మార్గాలు ఏ ఏ రాష్ట్రాలలో ఉన్నాయి? జ. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్
6. స్థూల రాష్ట్రోత్పత్తి అంటే ఏమిటి?

   జ. ఒక రాష్ట్రం లో ఒక సంవత్సరంలో తయారైన అన్ని అంతిమ వస్తు, సేవల విలువను ఆ రాష్ట్ర స్థూల రాష్ట్రోత్పత్తి అంటారు.
7. తమిళనాడు రాష్ట్రంలో అంతర, బాహ్య వలసలకు కారణాలు కనుగొనండి.

   జ. తమిళనాడు లో చిత్ర పరిశ్రమ బాగా అబివృద్ధి చెంది ఉంది. చలన చిత్ర పరిశ్రమలో ఉపాధి అవకాశాలు కోసం, ఇతర పరిశ్రమలలో, సంస్థలలో ఉపాధి అవకాశాల కోసం కేరళ నుంచి తమిళనాడుకు ఎక్కువగా వలస వస్తున్నారు. కేరళ రాష్ట్రంలోని పర్యాటక (టూరిజం) పరిశ్రమ లో ఉపాధి అవకాశాల కోసం తమిళ నాడు నుండి కేరళకు వలస వెళుతున్నారు.
8. అన్ని ప్రధాన అంతర రాష్ట్ర వలస మార్గాలలో ఏ మార్గంలో అత్యధిక వలసలు జరుగుతున్నాయి?

   జ. ఉత్తరప్రదేశ్ నుంచి డిల్లీ కి




1. ఈ గ్రాఫ్ దేనిని తెలియచేస్తుంది? జ. 1961 – 2011 ల మధ్య భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదలను తెలియచేస్తుంది.
2. 1991 – 2001 మధ్య పట్టణ జనాభా ఎంత పెరిగింది? జ. 67 మిలియన్లు (40+13+14) లేదా 6.7 కోట్లు
3. ఏ దశాబ్దం లో పట్టణ జనాభా పెరుగుదల లో ఖచ్చితంగా 5 వ వంతు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్ళటం వల్ల పెరిగింది?

   జ. 1971 – 81 దశాబ్దం లో (26+14+10 = 50 మిలియన్లు. 50 మిలియన్లలో 5 వ వంతు 10 మిలియన్లు)
4. 2001 – 2011 లో సహజ పెరుగుదల వలన పట్టణ జనాభా ఎంత పెరిగింది? జ. 40 మిలియన్లు లేదా 4 కోట్లు
5. ఏ దశాబ్దం లో సహజ పెరుగుదల వలన పట్టణ జనాభా అత్యధికంగా పెరిగింది? జ. 1961 – 71 దశాబ్దంలో

   (సహజ పెరుగుదల వలన ఎంతశాతం జనాభా పెరిగిందో ప్రతి దశాబ్దానికి లెక్కించాలి. ఉదా:- 1961 – 71 దశాబ్దంలో సహజ పెరుగుదల వలన పెరిగిన జనాభా 20 మిలియన్లు. మొత్తం 31 (20+5+6) మిలియన్ల జనాభా పెరిగింది. శాతం లెక్కించడం : 20 / 31 x 100 = 65%. ఈ విధంగా అన్ని దశాబ్దాలకు శాతం లెక్కిస్తే 1971 – 81 దశాబ్దానికి 52%, 1981 – 91 దశాబ్దానికి 63%, 1991 – 2001 దశాబ్దానికి 60%, 2001 – 2011 దశాబ్దానికి 44% వచ్చింది)
6. భారతదేశంలో పట్టణ జనాభా పెరుగుదలకు ప్రధాన కారణం ఏది?


   జ. సహజ పెరుగుదల. 2001 – 11 మధ్యకాలంలో సహజ పెరుగుదల వలన పట్టణ జనాభా 44% పెరిగింది.
7. పట్టణ జనాభా పెరుగుదలకు రెండవ ప్రధాన కారణం ఏది?

   జ. గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటించడం, పట్టణ ప్రాంతాలు విస్తరించడం. 2001 – 11 మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాలను పట్టణ ప్రాంతాలుగా ప్రకటించడం, పట్టణ ప్రాంతాలు విస్తరించడం వలన పట్టణ జనాభా 32% పెరిగింది.
8. పట్టణ జనాభా పెరుగుదలకు మూడవ ప్రధాన కారణం ఏది?

   జ. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్ళటం. 2001–11 మధ్యకాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్ళటం వలన పట్టణ జనాభా 24% పెరిగింది.
9. పట్టణాలకు వలస వెళ్ళే వాళ్ళల్లో ఎక్కువ మంది అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు. దీనికి కారణం ఏమిటి?

   జ. వ్యవస్థీకృత రంగంలో పని దొరకటం కష్టం. వ్యవస్థీకృత రంగంలో ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఆ ఉద్యోగాలకు ప్రత్యేక నైపుణ్యాలు అవసరం. కాబట్టి పట్టణాలకు వలస వెళ్ళే వాళ్ళల్లో ఎక్కువ మంది అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు.

చిత్రం 8.2 : 2007–08లో భారతదేశంలో కాలానుగుణ వలసదారుల నేపథ్యం




1. పైన ఇవ్వబడిన గ్రాఫును విశ్లేశించుము.

జ. 1. ఈ గ్రాఫు 2007 -08 లో భారత దేశంలో కాలానుగుణ వలసదారుల నేపథ్యం గురించి తెలియచేస్తుంది.

2. గ్రామీణ కార్మికులపై జాతీయ కమీషన్ 1990లలో ఇచ్చిన నివేదిక లో అసమాన అభివృద్ధి, ప్రాంతాల మధ్య అసమానతలు కాలానుగుణ వలసలకు కారణం అని పేర్కొంది.

3. కాలానుగుణ వలస వెళ్ళే వాళ్ళల్లో షెడ్యూల్డ్ కులాల వారు 19%, షెడ్యూల్డ్ తెగల వారు 23% ఇతర వెనుకబడిన తరగతుల వారు 40%, ఇతరులు 18% గా ఉన్నారు.

4. షెడ్యూల్డ్ కులాల వారు (SC), షెడ్యూల్డ్ తెగల వారు (ST) కలిసి 42% మంది కాలానుగుణ వలస వెళ్ళే వాళ్ళల్లో ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల వారు (OBC) 40% మంది కాలానుగుణ వలస వెళ్ళే వాళ్ళల్లో ఉన్నారు. అనగా తక్కువ కులాల వారు, తక్కువ ఆదాయం వచ్చే వాళ్ళే ఎకువగా కాలానుగుణ వలసలకు వెళుతున్నారు.

5. కొన్ని గిరిజన ప్రాంతాలలో బయటి వాళ్లు రావటం వల్ల, ఆనకట్టలు కట్టటానికి, గనుల తవ్వకానికి ప్రజలు నిర్వాసితులు కావటం వల్ల తాత్కాలికంగా తప్పనిసరిగా వలస వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది.

6. గ్రామాల నుంచి వ్యవసాయ కూలీలు, సన్నకారు రైతులు, తక్కువ ఆదాయం కలవారు, దళితులు, ఆదివాసీలు తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వలస వెళతారు.

7. వలస వెళ్ళే వాళ్ళల్లో ఎక్కువ మంది అవ్యవస్థీకృత రంగంలో తక్కువ వేతనాలకు పనిచేస్తుంటారు.

8. సవర గిరిజన జాతికి చెందిన మగవాళ్ళు అస్సాం లోని తోటల పనికి, ముండ, సంతాల్ జాతి పురుషులు ఓడిశాలోని గనులలో పని చేయటానికి, మహారాష్ట్ర లోని చేపల ప్రాసెసింగ్ కర్మాగారాలలో కేరళ నుంచి మహిళలు వలస వెళతారు.

9. వీరికి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం చేయడం, తక్కువ వడ్డీ కి అప్పులు ఇవ్వడం, ఉపాధి పనులు కల్పించడం వంటివి చేస్తే కొంతవరకూ ఈ వలసలను తగ్గించవచ్చు.

# 9. రాంపురం : ఆర్థిక వ్యవస్థ

భారతదేశంలో సాగు కింద ఉన్న భూమి

| సంవత్సరం | సాగు విస్తీర్ణం (మిలియన్ హెక్టార్లలో) |
|---|---|
| 1950 | 120 |
| 1960 | 130 |
| 1970 | 140 |
| 1980 | 140 |
| 1990 | 140 |
| 2000 | 140 |
| 2010 | 140 |

1. పై పట్టిక ఏమి తెలియచేస్తుంది?

   జ. భారతదేశంలో 1950 నుంచి 2010 వరకూ సాగు కింద ఉన్న భూమి విస్తీర్ణాన్ని హెక్టార్లలో తెలియజేస్తుంది.

2. పై పట్టిక నుంచి నీవు ఏమి గ్రహించావు? జ. సాగు విస్తీర్ణం 1970 నుంచి పెరగలేదు.

3. 1950 లో భారతదేశంలో సాగుభూమి విస్తీర్ణం ఎంత? జ. 120 మిలియన్ హెక్టార్లు

4. 1970 లో భారతదేశంలో సాగుభూమి విస్తీర్ణం ఎంత? జ. 140 మిలియన్ హెక్టార్లు

5. 1970 నుంచి సాగు భూమి విస్తీర్ణం ఎందుకు పెరగలేదు?

   జ. 1970 నాటికి దేశంలోని వ్యవసాయానికి పనికి వచ్చే భూములను వ్యవసాయ భూములు గా మార్చేసారు. మరింత భూమిని కొత్తగా సాగులోకి తీసుకురావటానికి అవకాశం లేదు. కావున 1970 నుంచి సాగు భూమి విస్తీర్ణం పెరగలేదు.

6. సాగు విస్తీర్ణం స్థిరంగా ఉన్నపుడు ఉత్పత్తిని ఏ విధంగా పెంచాలి? జ. హెక్టారుకు దిగుబడిని పెంచితే ఉత్పత్తి పెరుగుతుంది.

7. దుగుబడిని పెంచే మార్గాలేవి?

   జ. ఎరువులు ఉపయోగించడం, క్రిమి సంహారక మందులు ఉపయోగించడం, అధిక దుగుబడిని ఇచ్చే విత్తనాలు ఉపయోగించడం, బహుళ పంటల సాగు వంటి నూతన పద్ధతులను ఉపయోగించడం మొదలైనవి.

---

1. ఈ పట్టిక ను విశ్లేశించుము.

   జ. 1. ఈ పట్టిక భారతదేశంలో 1950 నుంచి 2010 వరకూ సాగు కింద ఉన్న భూమి విస్తీర్ణాన్ని హెక్టార్లలో తెలియజేస్తుంది.


   2. 1950 లో 120 మిలియన్ హెక్టార్లు గా ఉన్న సాగుభూమి విస్తీర్ణం 1970 నాటికి 140 మిలియన్ హేక్తార్లు వరకూ పెరిగింది

   3. 1970 నాటికి దేశంలోని వ్యవసాయానికి పనికి వచ్చే భూములను వ్యవసాయ భూములు గా మార్చేసారు. మరింత భూమిని కొత్తగా సాగులోకి తీసుకురావటానికి అవకాశం లేదు. కావున 1970 నుంచి సాగు భూమి విస్తీర్ణం పెరగలేదు.

   4. జనాభా మాత్రం దశాబ్దానికి దశాబ్దానికి పెరుగుతూనే ఉంది. జనాభాకు తగినట్టుగా ఉత్పత్తిని పెంచవలసిన అవసరం ఉంది

   5. హెక్టారుకు దిగుబడిని పెంచితే ఉత్పత్తి పెరుగుతుంది. ఎరువులు ఉపయోగించడం, క్రిమి సంహారక మందులు ఉపయోగించడం, అధిక దుగుబడిని ఇచ్చే విత్తనాలు ఉపయోగించడం, బహుళ పంటల సాగు వంటి నూతన పద్ధతులను ఉపయోగించడం వల్ల హెక్టారుకు దిగుబడి పెరిగి ఉత్పత్తి పెరుగుతుంది.


www.bestsocialteacher.com




1. 1 హెక్టారుకు ఎన్ని ఎకరాలు? జ. సుమారు 2 ½ ఎకరాలు.
2. 2 హెక్టార్ల కంటే తక్కువ సాగు భూమి విస్తీర్ణం కలిగిన రైతులను ఏమంటారు? జ. చిన్న రైతులు
3. 2 హెక్టార్ల కంటే ఎక్కువ సాగు భూమి విస్తీర్ణం కలిగిన రైతులను ఏమంటారు? జ. మధ్య తరగతి, పెద్ద రైతులు
4. దేశంలో ని మొత్తం రైతులలో చిన్న రైతుల శాతం ఎంత? జ. 87%
5. దేశంలో ని మొత్తం రైతులలో మధ్య తరగతి, పెద్ద రైతుల శాతం ఎంత? జ. 13%
6. దేశంలోని మొత్తం సాగు భూమిలో చిన్న రైతుల సాగు భూమి ఎంత శాతంగా ఉంది? జ. 48%
7. దేశంలోని మొత్తం సాగు భూమిలో మధ్య తరగతి, పెద్ద రైతుల సాగు భూమి ఎంత శాతంగా ఉంది? జ. 52%
8. దేశంలో సాగు భూమి పంపిణీ లో అసమానతలు ఉన్నాయని ఎలా చెప్పగలవు?
   జ. 87% చిన్న రైతులు 48% సాగుభూమిని సాగు చేయడం, 13% మధ్య తరగతి, పెద్ద రైతులు 52% సాగుభూమిని సాగు చేయడం అనేది దేశంలో సాగు భూమి పంపిణీ లో అసమానతలు ఉన్నాయని సూచిస్తుంది.
9. దేశంలో అనేకమంది రైతులకు చిన్న కమతాలు (చిన్న పొలాలు) ఉండడానికి కారణం ఏమిటి?
   జ. వ్యవసాయం తప్ప మిగతా రంగాలలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా లేకపోవడం మరియూ ఇతర కారణాల వలన ఎక్కువ మంది వ్యవసాయం పై ఆధారపడుతున్నారు. తండ్రి నుంచి వారసత్వంగా వచ్చే భూమినే కుమారులు పెద్ద అయిన తరువాత పంచుకుంటున్నారు. అందువల్ల పెద్ద కమతాలు చిన్న కమతాలుగా మారుతున్నాయి.
10. పైన ఇవ్వబడిన "పై గ్రాఫుల" లోని సమాచారాన్ని పట్టిక రూపం లో రాయండి.

| రైతుల రకాలు | సాగుభూమి విస్తీర్ణం | రైతుల శాతం | సాగుభూమి శాతం |
|---|---|---|---|
| చిన్న రైతులు | 2 హెక్టార్ల కంటే తక్కువ | 87% | 48% |
| మధ్య తరగతి, పెద్ద రైతులు | 2 హెక్టార్ల కంటే ఎక్కువ | 13% | 52% |

11. పై పట్టిక లోని సమాచారం ఆధారంగా "పై గ్రాఫులను తయారుచేయండి.




**డిశెంబరు 2011 లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్ లో రోజువారీ కూలి రెట్లు (రూపాయల్లో)**

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపుతీయటం | నాటు వేయటం | కోత | పోత | నూర్పిడి | పత్తిఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|


www.bestsocialteacher.com

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | -- | 164 | 168 | 152 | -- |
| స్త్రీలు | -- | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

1. పై పట్టిక దేని గురించి తెలియచేస్తుంది?
   జ. డిశెంబరు 2011 లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్ లో రోజువారీ కూలి రెట్లు (రూపాయల్లో) గురించి పై పట్టిక తెలియజేస్తుంది.
2. పురుషులకంటే స్త్రీలకు తక్కువ కూలీ ఇవ్వడానికి కారణం ఏమిటి?
   జ. స్త్రీలు పురుషుల కంటే శారీరకంగా తక్కువ బలం కలిగి ఉంటారని, పురుషులతో పోలిస్తే పనులు తక్కువ సామర్థ్యంతో చేస్తారనే కారణంతో పురుషులకంటే స్త్రీలకు తక్కువ కూలీ ఇస్తున్నారు.
3. స్త్రీలు చేయని పని ఏది? ఎందుకు ఆ పని చేయరు?
   జ. స్త్రీలు చేయని పని దున్నటం. దున్నటానికి ఎక్కువ శారీరక శ్రమ అవసరం. పురుషులతో పోలిస్తే స్త్రీలు అంతగా శారీరక శ్రమ చేయలేరనే కారణంతో స్త్రీలు దున్నటం అనే పనిని చేయరు.
4. స్త్రీలు మాత్రమే చేసే పనులేవి? జ. నాట్లు వేయటం, పత్తి ఏరడం
5. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ యజమానులు చెల్లించవలసిన కనీస కూలీరేట్లను ఎవరు ప్రకటిస్తారు? జ. రాష్ట్ర ప్రభుత్వం.
6. పురుషులు మాత్రమే చేసే పని ఏది? ఎందుకు?
   జ. పురుషులు మాత్రమే చేసే పని దున్నటం. దున్నటానికి ఎక్కువ శారీరక శ్రమ అవసరం. స్త్రీలతో పోలిస్తే పురుషులు శారీరకంగా బలంగా ఉంటారు. కాబట్టి పురుషులు మాత్రమే దున్నటం అనే పని చేస్తారు.
7. ఏ ఏ పనులలో స్త్రీ, పురుషుల వేతనాలలో వ్యత్యాసం ఉంది?
   జ. అన్ని పనులలో స్త్రీ, పురుషుల వేతనాలలో వ్యత్యాసం ఉంది. అన్ని పనులలో స్త్రీలు, పురుషుల కంటే తక్కువ వేతనాలు పొందుతున్నారు.
8. స్త్రీలకు, పురుషుల కంటే తక్కువ వేతనాలు ఇవ్వడాన్ని నీవు సమర్ధిస్తావా? ఎందుకు?
   జ. స్త్రీలకు, పురుషుల కంటే తక్కువ వేతనాలు ఇవ్వడాన్ని నేను సమర్ధించను. స్త్రీలు ఇప్పుడు అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. స్త్రీలు, పురుషుల కంటే తక్కువగా పని చేస్తారనేది కేవలం అపోహ మాత్రమే.
9. ప్రభుత్వం వివిధ పనులకు కనీస వేతనాలను ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది. కనీస వేతనాలను స్త్రీ, పురుషులకు వేరు వేరుగా ప్రకటిస్తుందా? ఎందుకు?
   జ. ప్రభుత్వం స్త్రీ, పురుషులకు వేరు వేరుగా కనీస వేతనాలను ప్రకటించదు. రాజ్యాంగం ప్రకారం స్త్రీ, పురుషులు సమానమే. కాబట్టి స్త్రీ, పురుషులకు ఒకే విధంగా కనీస వేతనాలను ప్రభుత్వం ప్రకటిస్తుంది.
10. పై పట్టిక లో పురుషులు చేసే వివిధ పనులలో దేనికి ఎక్కువ కూలీ లభిస్తుంది? ఎందుకు?
    జ. పై పట్టిక లో పురుషులు చేసే వివిధ పనులలో "కలుపు తీయడానికి" ఎక్కువ కూలీ లభిస్తుంది. కలుపు మొక్కలను తీయడానికి ఎక్కువ బలం అవసరం. కాబట్టి ఎక్కువ కూలీ లభిస్తుంది.
11. పై పట్టిక లో వివిధ వ్యవసాయ పనులకు ఇచ్చిన కూలీ రేట్లు రాష్ట్రం అంతా ఒకేలా ఉంటాయా?
    జ. పై పట్టిక్ లో వివిధ వ్యవసాయ పనులకు ఇచ్చిన కూలీ రెట్లు "సగటు కూలీ రేట్లు". ఇవి ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి.

# 11. ఆహార భద్రత


రేఖా చిత్రపటం 1 : ఎంపిక చేసిన ఆహార ధాన్యాల ఉత్పత్తి (మిలియన్ టన్నులలో)




1. ఈ గ్రాఫ్ దేని గురించి తెలియచేస్తుంది?
   జ. 1970 -71 నుండి 2010 – 11 వరకూ వరి, గోధుమ, జొన్న, నూనెగింజల ఉత్పత్తి ని తెలియజేస్తుంది.
2. ఆహార భద్రతకు ఆహార ఉత్పత్తికి గల సంబంధం ఏది?
   జ. ఆహార ఉత్పత్తి పెరిగితే ఆహార భద్రతను సమర్ధవంతగా అమలు చేయడానికి వీలవుతుంది. కాబట్టి ఆహార భద్రత కు సరిపోయేటంత ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయటం ముఖ్యమైన అవసరం.
3. 1970 – 71 లో వరి ఉత్పత్తి ఎంత ? జ. సుమారు 40 మిలియన్ టన్నులు
4. 2010 – 11 లో వరి ఉత్పత్తి ఎంత ? జ. సుమారు 96 మిలియన్ టన్నులు
5. ఉత్పత్తిని పెంచడానికి ఏమి చేయాలి?
   జ. హెక్టారుకి దిగుబడిని పెంచాలి. బహుళ పంటల సాగు చేయాలి. అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలు వాడాలి.
6. ఏ పంట యొక్క ఉత్పత్తి పెరిగి, తర్వాత తగ్గింది? జ. జొన్న
7. జొన్న పంట యొక్క ఉత్పత్తి పెరగకపోవడానికి కారణం ఏమిటి?
   జ. జొన్న వినియోగం తక్కువగా ఉండడం, ప్రభుత్వం సరియైన ప్రోత్సాహం ఇవ్వకపోవడం, లాభాలు తక్కువగా ఉండడం.
8. ఆహారధాన్యాలు అంటే ఏమిటి? జ. వంటనూనె, ధాన్యాలు, పప్పు దినుసులను కలిపి ఆహార ధాన్యాలు అంటారు
9. పై గ్రాఫ్ లో ఇవ్వబడిన ఆహారధాన్యాలలో ఏది "చిరుధాన్యం" లేదా "తృణ ధాన్యం"? జ. జొన్న
10. పై గ్రాఫ్ లో ఇవ్వబడిన ఆహారధాన్యాలలో ఏవి "ప్రధాన ఆహార ధాన్యాలు"? జ. వరి, గోధుమ
11. పై గ్రాఫ్ లో ఇవ్వడిన ఆహారధాన్యాలలో దేని ఉత్పత్తి ఎక్కువగా ఉంది? ఎందుకు?
    జ. పై గ్రాఫ్ లో ఇవ్వడిన ఆహారధాన్యాలలో వరి ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ఎక్కువమంది ప్రజలు ప్రధానంగా వరి ని ఆహారంగా వినియోగిస్తారు. కావున వరి కి ఎక్కువ డిమాండు ఉంటుంది. రైతులు ఎక్కువగా వరిని పండిస్తారు.
12. 40 సంవత్సరాల కాలంలో గోధుమ ఉత్పత్తి ఎంత నుంచి ఎంతకు పెరిగింది?
    జ. గోధుమ ఉత్పత్తి సుమారు 24 మిలియన్ టన్నుల నుంచి 88 మిలియన్ టన్నులకు పెరిగింది.
13. అంత్యోదయ కార్డు ఉన్న వాళ్లకు ప్రతి కుటుంబానికి, నెలకు ఎన్ని కిలోల ఆహారధాన్యాలు అందుతాయి? జ. 35 కిలోలు

www.bestsocialteacher.com

రేఖాచిత్ర పటం 2 : ఎంపిక చేసిన ఆహార ధాన్యాల దిగుబడి (హెక్టారుకు కిలోలలో)




1. ఈ గ్రాఫ్ దేని గురించి తెలియచేస్తుంది?

   జ. 1970 -71 నుండి 2010 – 11 వరకూ వరి, గోధుమ, జొన్న, నూనెగింజల దిగుబడిని (హెక్టారుకు) తెలియజేస్తుంద.

2. ఆహార భద్రత లో ఆహార దిగుబడి ప్రాముఖ్యత ఏమిటి?

   జ. ఆహార ఉత్పత్తి పెరిగితే ఆహార భద్రతను సమర్థవంతగా అమలు చేయడానికి వీలవుతుంది . 1970 నుంచి సాగు విస్తీర్ణం స్థిరంగా ఉంది. కాబట్టి అదే సాగు విస్తీర్ణం నుంచి ఎక్కువ ఉత్పత్తి చేయాలంటే దిగుబడిని పెంచాలి. దిగుబడి పెరిగితే ఉత్పత్తి పెరిగి ఆహార భద్రత కు సరిపోయేటంత ఆహారధాన్యాలు లభ్యమవుతాయి.

3. దిగుబడిని పెంచడానికి ఏ ఏ విధానాలను అవలంబిస్తున్నారు?

   జ. దిగుబడిని పెంచటానికి సాగునీటి వసతిని పెంచటం, రసాయనిక ఎరువులు వాడడం, పురుగు మందులను వాడడం, అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలను వాడడం, పంట మార్పిడి పద్ధతి, బహుళ పంటల పద్ధతి మొదలైన పద్ధతులను అవలంబించడం ద్వారా దిగుబడిని పెంచుతున్నారు.

4. ఏ పంటల దిగుబడులు హెచ్చు, తగ్గులకు లోనయ్యాయి?

   జ. జొన్న, నూనెగింజలు. జొన్న దిగుబడి 1990 – 91 వరకూ పెరిగింది. 2000 – 01 లో తగ్గింది. 2010 – 11 లో పెరిగింది. నూనె గింజల దిగుబడి 1980 – 81 లో తగ్గింది. ఆ తరువాత పెరుగుతూ ఉంది.

5. 2010 – 1 1 లో హెక్టారుకు 2000 కిలోలు కంటే ఎక్కువ దుగుబడిని ఇచ్చే పంటలేవి? జ. గోధుమ, వరి

6. తక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రధానంగా ఎటువంటి ప్రాంతాలలో సాగుచేస్తారు? జ. వర్షాధార ప్రాంతాలలో

7. 1980 – 81 లో ఏ పంట దిగుబడి తగ్గింది? జ. నూనెగింజలు

8. ఏ పంట దిగుబడి ఎక్కువగా ఉంది? జ. గోధుమ. (8A) 2010 – 11 లో గోధుమ దిగుబడి ఎంత? జ. 3000 కిలోలు

9. 1990 – 91 లో హెక్టారుకు సుమారు 1750 కిలోల దిగుబడి గా గల పంట ఏది? జ. వరి


**పట్టిక : తలసరి ఆహార ధాన్యాల లభ్యత**

| సంవత్సరం | జనాభా | నికర ఆహార | నికర | ప్రభుత్వ | ఆహారధాన్యాల | తలసరి |
|---|---|---|---|---|---|---|

www.bestsocialteacher.com


| | (మిలియన్లలో) | ధాన్యాల ఉత్పత్తి (మిలియన్ టన్నులలో) | దిగుమతులు (మిలియన్ టన్నులలో) | నిల్వల్లో మార్పు (మిలియన్ టన్నులలో) | నికర లభ్యత (మిలియన్ టన్నులలో) | లభ్యత ఒక రోజుకు (గ్రాములలో) |
|---|---|---|---|---|---|---|
| 1971 | 551 | 94.9 | 2 | 2.6 | 94.3 | 469 |
| 1991 | 852 | 154.3 | -0.1 | -4.4 | 158.6 | 510 |
| 2011 | 1202 | 214.2 | -2.9 | 8.2 | 203.1 | 463 |

1. 1971, 1991 ల జనాభాను, తలసరి లభ్యతను పోల్చండి.
   జ. 1971 నుంచి 1991 నాటికి జనాభా 551 మిలియన్ల నుంచి 852 మిలియన్లకు పెరిగింది. తలసరి లభ్యత కూడా ఒక వ్యక్తికీ ఒక రోజుకు 469 గ్రాముల నుంచి 510 గ్రాములకు పెరిగింది.
2. 1991, 2011 ల జనాభాను, తలసరి లభ్యతను పోల్చండి.
   జ. 1991 నుంచి 2011 నాటికి జనాభా 852 మిలియన్ల నుంచి 1202 మిలియన్లకు పెరిగింది. తలసరి లభ్యత మాత్రం ఒక వ్యక్తికీ ఒక రోజుకు 510 గ్రాముల నుంచి 463 గ్రాములకు తగ్గింది.
3. 2011 లో తలసరి ఆహారధాన్యాల లభ్యత తగ్గడానికి కారణం ఏమిటి?
   జ. దిగుమతులు కంటే ఎగుమతులు ఎక్కువగా ఉండడం, ప్రభుత్వం దగ్గర ఎక్కువగా నిల్వలు ఉండడం
4. సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలను ఏవిధంగా లెక్కిస్తారు?
   జ. సంవత్సరంలో లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలు = సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి + నికర దిగుమతులు – ప్రభుత్వ నిల్వలలో తేడా
5. సగటున ప్రతి వ్యక్తికీ, ప్రతి రోజు లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలను ఏవిధంగా లెక్కిస్తారు?
   జ. సంవత్సరానికి లభ్యతలో ఉన్న ఆహార ధ్యాన్యాలను జనాభా తో భాగిస్తే వస్తుంది
6. ఆహారధాన్యాల లభ్యత పెంచటానికి ఉన్న మార్గాలేవి?
   జ. ఉత్పతిని పెంచడం, దిగుమతులు పెంచటం, ప్రభుత్వ నిల్వలను ఉపయోగించుకోవటం ద్వారా ఆహారధాన్యాల లభ్యతను పెంచవచ్చు.
7. ఆహారధాన్యాల ఉత్పత్తి, లభ్యతల మధ్య తేడా ఎందుకు ఉంటుంది?
   జ. ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలలో కొంత వృధా అవుతుంది. కొంత పశువుల దాణాకు, కొంత విత్తనాలకు ఉపయోగిస్తారు. ఆహారధాన్యాలలో కొంత భాగాన్ని ఎగుమతి చేస్తారు. కొంత భాగాన్ని ప్రభుత్వం నిల్వ ఉంచుతుంది. అంటే ఉత్పత్తి అయినదంతా లభ్యతలో ఉండదు అని అర్థం.
8. నికర ఆహార ధాన్యాల ఉత్పత్తి అంటే ఏమిటి?
   జ. ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలలో నుండి "వృధా" అయిన దానిని, "పశువుల దాణా" కోసం ఉంచిన దానిని, "విత్తనాల కోసం" ఉంచిన దానిని తీసివేస్తే వచ్చే దానిని నికర ఆహారధాన్యాల ఉత్పత్తి అంటారు.
9. నికర దిగుమతులు అంటే ఏమిటి?
   జ. దిగుమతులలో నుండి ఎగుమతులను తీసివేయగా వచ్చే దానిని నికర దిగుమతులు అంటారు. దిగుమతులు కంటే ఎగుమతులు ఎక్కువగా ఉంటే నికర దిగుమతులు రుణాత్మకంగా ఉంటాయి.
10. "ప్రభుత్వ నిల్వలు" కి "ఆహార ధాన్యాల లభ్యత" కు గల సంబంధం ఏమిటి?
    జ. "ప్రభుత్వ నిల్వలు" పెరిగితే "ఆహార ధాన్యాల లభ్యత" తగ్గుతుంది.




1. ఈ గ్రాఫ్ దేని గురించి తెలియచేస్తుంది?
   జ. భారతదేశం లోని గ్రామీణ ప్రాంతాలలో వివిధ ఆదాయ వర్గాల వారు తీసుకుంటున్న ఆహారం (కాలరీలలో) గురించి తెలియజేస్తుంది.
2. శక్తి ని దేంట్లో కొలుస్తారు? జ. కాలరీలలో
3. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎంత శక్తిని ఇచ్చే ఆహారం ఒక రోజుకి తీసుకోవాలి? జ. 2400 కాలరీలు
4. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఎంత శక్తిని ఇచ్చే ఆహారం ఒక రోజుకి తీసుకోవాలి? జ. 2100 కాలరీలు
5. గ్రామీణ ప్రాంతాలలో ఎంతశాతం ప్రజలు కాలరీల దృష్ట్యా తినవలసినదాని కంటే తక్కువ ఆహారం తింటున్నారు? జ. 75%
6. గ్రామీణ ప్రాంతాలలోని ఏ వర్గాల ప్రజలు తీసుకోవలసిన దాని కంటే ఎక్కువ ఆహారం తీసుకుంటున్నారు?
   జ. ఉన్నత వర్గాల ప్రజలు
7. గ్రామీణ ప్రాంతాలలోని ఉన్నత వర్గాల ప్రజలు సగటున రోజుకి ఎంత శక్తిని ఇచ్చే ఆహారం తీసుకుంటున్నారు?
   జ. 2521 కాలరీలు
8. గ్రామీణ ప్రాంతాలలోని అట్టడుగు వర్గాల ప్రజలు సగటున రోజుకి ఎంత శక్తిని ఇచ్చే ఆహారం తీసుకుంటున్నారు?
   జ. 1624 కాలరీలు
9. గ్రామీణ ప్రజలు అవసరమైన దానికన్నా తక్కువ కాలరీల ఆహారం తీసుకోవడానికి కారణమేమిటి?
   జ. ప్రజల కొనుగోలు శక్తి తక్కువగా ఉండడం.
10. తీసుకోవలసిన కాలరీలకు, అట్టడుగు వర్గాల ప్రజలు తీసుకుంటున్న కాలరీలకు తేడా ఎంత ఉంది?
    జ. 876 (2500 – 1624)
11. కాలరీల దృష్ట్యా తినవలసినదాని కంటే తక్కువ ఆహారం తింటున్న ప్రజల విషయంలో ప్రభుత్వం ఏమి చేయాలి?
    జ. చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార ధాన్యాలను తక్కువ ధరకు నెలకి సరిపడా సరఫరా చేయాలి.
    కుటుంబం లో ఎంత మంది వ్యక్తులు ఉన్నా ప్రతి వ్యక్తికీ సరిపడా ఆహార ధాన్యాలు ఇవ్వాలి.
    ప్రతి నెలా సక్రమంగా సరియైన సమయానికి సరఫరా చేయాలి.
12. కాలరీల దృష్ట్యా తినవలసినదాని కంటే తక్కువ ఆహారం తింటే కలిగే పరిణామాలేమిటి?
    జ. సాధారణంగా తక్కువ ఆహారం తీసుకొనే వారిలో శారీరక శ్రమ, కష్టమైన పనులు చేసే వారే ఉంటారు. శ్రమకు తగినట్టుగా తినక పోవడం వలన వీరు తరచుగా అనారోగ్యానికి గురి అవుతూ ఉంటారు.

రేఖాచిత్ర పటం 4 : 2009-10లో బియ్యం, గోధుమల కొనుగోళ్లలో రేషను దుకాణాల నుంచి కొన్నశాతం.




1. పై గ్రాఫ్ దేనిని తెలియచేస్తుంది?

   జ. 2009 – 10 లో  బియ్యం, గోధుమల కొనుగోళ్లలో రేషన్ దుకాణాల నుంచి కొన్న శాతం గురించి తెలియ చేస్తుంది.
2. ప్రజాపంపిణీ వ్యవస్థ బాగా అమలు అవుతున్న రాష్ట్రాలేవి?  జ. ఆంధ్రప్రదేశ్, తమిళ నాడు
3. భారతదేశం మొత్తం మీద గోధుమ కొనుగోళ్ళులో చౌక ధరల దుకాణాల నుంచి కొనే శాతం ఎంత? జ. 28%
4. చౌక ధరల దుకాణాల ద్వారా అంత్యోదయ కార్డు ఉన్న కుటుంబానికి ఎన్ని కిలోల ఆహారధ్యానాలు నెలకు  అందిస్తారు?

   జ. 35 కిలోలు
5. ఏ రాష్ట్రం లో ప్రజల పోషకాహార స్థాయి తక్కువగా ఉండే అవకాశం ఉంది? ఎందుకు?

   జ. బీహార్ లో ప్రజలు కేవలం 13% గోధుమలను మాత్రమే రేషన్ షాపుల నుంచి కొంటున్నారు. కాబట్టి పేద ప్రజలు తమకు అవసరమైనదాని కన్నా తక్కువ ఆహారాన్ని తీసుకుంటారు. అందువల్ల వారి పోషకాహార స్థాయి తక్కువగా ఉండే అవకాశం ఉంది.
6. ప్రజాపంపిణీ వ్యవస్థ అంటే ఏమిటి?

   జ. నిత్యావసరాలైన ఆహారధాన్యాలను చౌక ధరల దుకాణాల ద్వారా పేద ప్రజలకు సరఫరా చేసే వ్యవస్థను ప్రజా పంపిణీ వ్యవస్థ అంటారు.
7. చౌక ధరల దుకాణాలను నిర్వహించే వ్యవస్థ ఏది?  జ. ప్రజా పంపిణీ వ్యవస్థ Public Distribution System
8. బఫర్ స్టాక్ ను నిర్వహించే సంస్థ ఏది?  జ. భారత ఆహార సంస్థ Food Corporation of India
9. బఫర్ నిల్వలు అంటే ఏమిటి?


   జ. భారత ప్రభుత్వం  భారత ఆహార సంస్థ (FCI) ద్వారా కొని నిల్వ చేసే ఆహార ధాన్యాలను బఫర్ నిల్వలు అంటారు
10. రేషన్ దుకాణాల నుంచి గోధుమ కొనుగోళ్లలో అఖిల భారత శాతం కంటే తక్కువ శాతం కల రాష్ట్రాలేవి?

    జ. బీహార్, రాజస్థాన్, పంజాబ్
11. రేషన్ దుకాణాల నుంచి గోధుమ కొనుగోళ్లలో అఖిల భారత శాతం కంటే ఎక్కువ శాతం కల రాష్ట్రాలేవి? జ. గుజరాత్
12. రేషన్ దుకాణాల నుంచి బియ్యం కొనుగోళ్లలో అఖిల భారత శాతం కంటే ఎక్కువ శాతం కల రాష్ట్రాలేవి?

    జ. తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
13. రేషన్ దుకాణాల నుంచి బియ్యం కొనుగోళ్లలో అఖిల భారత శాతం కంటే తక్కువ శాతం కల రాష్ట్రాలేవి?

    జ. అస్సోం, పశ్చిమ బెంగాల్

రేఖాచిత్రం 5: ఆంధ్రప్రదేశ్‌లో పిల్లల పోషణ స్థాయిని తెలుసుకోటానికి ఆంగన్‌వాడీలలో ఉపయోగించే బరువు చార్టు




1. పై రేఖా చిత్రం దేనిని తెలియచేస్తుంది?

   జ. ఆంధ్ర ప్రదేశ్ లో పిల్లల పోషణ స్థాయిని తెలుసుకోడానికి అంగన్ వాడీ లలో ఉపయోగించే బరువు చార్టును తెలియచేస్తుంది.

2. పై చార్టు ప్రకారం పిల్లల పోషణ స్థాయిని తెలుసుకోడానికి ఏమి అవసరం? జ. వయస్సు, బరువు

3. పిల్లల పోషకాహార స్థాయి ని తెలుసుకోడానికి పోషకాహార శాస్త్రజ్ఞులు ఉపయోగించే సూచికలేవి?

   జ. వయసుకు ఎదురుగా బరువు చూపించడం, వయస్సుకు ఎదురుగా ఎత్తు చూపించడం, ఎత్తుకు ఎదురుగా బరువు చూపించడం అనే మూడు రకాలైన సూచికలను ఉపయోగిస్తారు.

4. జాతీయ పోషకాహార సంస్థ (NIN- National Institute of Nutrition) ఎక్కడ ఉంది? జ. హైదరాబాద్ లో


5. దేశంలోని పిల్లల్లో వయసుకు తగ్గ బరువు లేనివాళ్ళు ఎంత శాతం ఉన్నారు? జ.45%

6. దేశంలోని పిల్లల్లో వయసుకు తగ్గ ఎత్తు లేనివాళ్ళు ఎంత శాతం ఉన్నారు? జ.41%

7. దేశంలోని పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేనివాళ్ళు ఎంత శాతం ఉన్నారు? జ.21%

# 12. సమానత – సుస్థిర అభివృద్ధి

**గ్రాఫ్ : భారత దేశంలో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ (లక్షల్లో) (2010 సర్వే)**




1. పై గ్రాఫ్ ను పరిశీలించి భారత దేశం లోని అంతరాలను గురించి క్లుప్తంగా వివరించండి.

జ. 1. భారతదేశం లో 30 లక్షల (3 మిలియన్ల) కుటుంబాలకు సంవత్సరానికి ఆదాయం 17 లక్షలకు పైగా ఉంది. వీరిని ధనికులుగా వర్గీకరించారు.

2. వార్షిక ఆదాయం 3.4 లక్షల రూపాయల నుండి 17 లక్షల రూపాయల వరకూ ఉండే కుటుంబాలు 3 కోట్ల 10 లక్షలు (31 మిలియన్లు) ఉన్నాయి. వీరిని మధ్యతరగతి ప్రజలు గా వర్గీకరించారు.

3. వార్షిక ఆదాయం 1.5 లక్షల రూపాయల నుండి 3.4 లక్షల రూపాయల వరకూ ఉండే కుటుంబాలు 7 కోట్ల 10 లక్షలు (71 మిలియన్లు) ఉన్నాయి. వీరిని దిగువ మధ్యతరగతి ప్రజలు గా వర్గీకరించారు.

4. వార్షిక ఆదాయం 1.5 లక్షల కంటే తాక్కువ ఉండే కుటుంబాలు 13 కోట్ల 50 లక్షలు (135 మిలియన్లు) ఉన్నాయి. వీరిని నిమ్న వర్గాలుగావర్గీకరించారు.

5. మొత్తం 24 కోట్ల (240 మిలియన్లు) కుటుంబాలలో కేవలం 30 లక్షల కుటుంబాలు మాత్రమే ధనికులుగా ఉండడం ఆదాయ అసమానతల తీవ్రతను సూచిస్తుంది.

6. మన దేశంలో 90% కి పైగా కార్మికులు అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారు. అవ్యవస్థీకృత రంగంలోని స్వయం ఉపాధి, రోజువారీ కూలీల ఆదాయం చాలా తక్కువగా ఉంటోంది.

7. శ్రామిక వర్గంలో అధిక శాతం తక్కువ ఆదాయం వచ్చే ఉపాధిలో ఉన్నప్పుడు స్థూల దేశీయోత్పత్తి పెరిగితే దాని వల్ల లాభ పాడేది కొద్ది మంది ధనికులు మాత్రమే.

8. అధిక ఆదాయం, సంపద ఉన్న కొద్ది మంది సర్వసుఖాలు అనుభవిస్తూ ఉంటే, చాలీ చాలని ఆదాయంతో అనేక మంది కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని స్థితి లో ఉన్నారు.

9. ఈ విధమైన ఆదాయ అసమానతలు అభివృద్ధికి ఆటంకం.

10. కాబట్టి ప్రభుత్వం ఆదాయ అసమానతలు తగ్గించడానికి సోషలిస్టు విధానాలను అవలంబించాలి.

1. పై గ్రాఫ్ దేనిని గురించి తెలియజేస్తుంది?

జ. 2010 సర్వే ప్రకారం భారత దేశం లో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ గురించి తెలియచేస్తుంది.

2. పై గ్రాఫ్ ద్వారా నీవు ఏమి గ్రహించావు?


జ. భారత దేశంలో ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది.

3. ఆదాయ అసమానతలు తగ్గించడానికి ప్రభుత్వం ఏమి చేయాలి?


   జ. ధనికుల ఆదాయాలపై ఆదాయపు పన్ను వంటి పన్నులను విధించాలి. భూ సంస్కరణలను సక్రమంగా అమలు చేయాలి. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కనీస వేతనాల చట్టం వంటి కార్మిక సంక్షేమ చట్టాలు సక్రమంగా అమలు చేయాలి.

4. భారతదేశంలో అవ్యవస్థీకృత రంగంలో ఎంతమంది కార్మికులు పనిచేస్తున్నారు? జ. 90 శాతానికి పైగా

గ్రాఫ్ 2: భారతదేశంలో శతకోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద (బిలియన్ రూ॥లలో)




గ్రాఫ్ 3: భారతదేశంలో శత కోటీశ్వరుల (బిలియనీర్ల) సంఖ్య పెరుగుదల




1. పై గ్రాఫ్ దేని గురించి తెలియ జేస్తుంది?

జ. భారతదేశంలో శతకోటీశ్వరులకు ఉన్న మొత్తం సంపద గురించి

2. పై గ్రాఫ్ ద్వారా నీవేమి గ్రహించావు?

జ. ఎక్కువ సంపద తక్కువ మంది చేతిలో కేంద్రీకృతమైందని, ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని.

3. 2004 నుంచి 2011 కి పెరుగుదల ఎక్కువగా ఉంది? కారణం ఏమిటి?

జ. ప్రపంచీకరణ ఎక్కువగా జరగడం, అన్ని రంగాలలో ప్రయివేట్ సంస్థలకు అవకాశం కల్పించడం

4. 2004 నుండి 2011 కి సంపద ఎన్ని రెట్లు పెరిగింది?

జ. సుమారు 9.5 రెట్లు పెరిగింది.

1. పై గ్రాఫ్ దేని గురించి తెలియ జేస్తుంది?

జ. భారత దేశంలో శతకోటీశ్వరుల సంఖ్య గురించి

2. పై గ్రాఫ్ ద్వారా నీవేమి గ్రహించావు?

జ. బిలియనీర్లు తక్కువ సంఖ్యలో ఉన్నారని, ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని.

3. 2004 నుంచి 2011 కి పెరుగుదల ఎక్కువగా ఉంది? కారణం ఏమిటి?

జ. ప్రపంచీకరణ ఎక్కువగా జరగడం, అన్ని రంగాలలో ప్రయివేట్ సంస్థలకు అవకాశం కల్పించడం

4. 2004 నుండి 2011 కి బిలియనీర్లు ఎన్ని రెట్లు పెరిగారు?

జ. సుమారు 9 రెట్లు పెరిగారు.

భారతదేశంలో కొన్ని కీలక ఖనిజాల తవ్వకం ( వేల టన్నులలో)

| ఖనిజం | 1997 -98 | 2008 - 09 |
|---|---|---|
| బాక్సైట్ | 6,108 | 15,250 |
| బొగ్గు | 2,97,000 | 4,93,000 |
| ఇనుప ఖనిజం | 75,723 | 2,23,000 |
| క్రోమైట్ | 1,515 | 3,976 |

1. పై పట్టికలోని వివరాలు దేనిని తెలియజేస్తాయి?

   జ. పై పట్టిక లోని వివరాలు భారతదేశంలో కొన్ని కీలక ఖనిజాల తవ్వకంలోని పెరుగుదలను తెలియజేస్తున్నాయి.

2. ఇతర ఖనిజాలతో పోల్చినపుడు ఏ ఖనిజం యొక్క వెలికితీత 2008 – 09 నాటికి రెండింతల కన్నా ఎక్కువ కాలేదు?

   జ. ఇతర ఖనిజలతో పోలిస్తే బొగ్గు యొక్క వెలికేతీత 2008 – 09 నాటికి రెండింతలు కన్నా ఎక్కువ కాలేదు.

3. గనుల తవ్వకం పెరగడానికి కారణాలేమై ఉంటాయి?

   జ. 1. పరిశ్రమల సంఖ్య విరివిగా పెరగటం;

   2. గనుల తవ్వకంలో ఆధునిక యంత్రాల వాడకం పెరగడం;

   3. జనాభా పెరగడం వల్ల వస్తువుల వినియోగం పెరగడం,

   4. కొంతమంది లాభాల కోసం గనులను విపరీతంగా తవ్వి వెలికితీయడం.

4. గనుల తవ్వకం వేగంగా అభివృద్ధి చెందటం వల్ల పర్యావరణానికి, మనుషులకు ఏ విధమైన నష్టాలు కలుగుతాయి?

   జ. 1. అడవులు అంతరించిపోయి పర్యావరణం దెబ్బతింటుంది.

   2. నదుల ప్రవాహ దిశ మారటం, ఫలితంగా తరచుగా వరదలు రావటం సంభవిస్తాయి.

   3. ఖనిజ వనరులు భవిష్యత్తరాలకు మిగలవు. తత్ఫలితంగా ఇతర దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాలి. విదేశీ మారక ద్రవ్యం ఖర్చయిపోతుంది.

   4. కాలుష్యం పెరిగిపోయి, భూగోళం వేడెక్కడం వలన మనుషులకు ఆరోగ్య సమస్యలు కలగడం

5. 1997 – 98 నుంచి 2008 – 09 కి గనుల తవ్వకం వేగంగా పెరిగింది. ఎందుకు?

   జె. భారత దేశ ఆర్థిక విధానంలో సరళీకరణ, ప్రపంచీకరణ చోటు చేసుకొన్న తర్వాత స్థానిక అవసరాల కోసం, ఎగుమతులకు ఖనిజాల తవ్వకం వేగంగా పెరిగంది.


6. ఇతర ఖనిజాలతో పోల్చినపుడు ఏ ఖనిజం యొక్క వెలికితీత 2008 – 09 నాటికి ఎక్కువగా ఉంది?

   జ. ఇనుప ఖనిజం. 1997 – 98 తో పోలిస్తే 2008 – 09 లో ఇనుప ఖనిజం సుమారు మూడు రెట్లు పెరిగింది.

7. ఇతర ఖనిజాలతో పోల్చినపుడు ఇనుప ఖనిజం యొక్క వెలికితీత ఎక్కువగా ఉండడానికి కారణం ఏమిటి?

   జ. పరిశ్రమల స్థాపనకు యంత్రాలు అవసరం. యంత్రాల తయారీకి ఇనుప ఖనిజం అవసరం. వాహనాలు, పనిముట్లు, భవన నిర్మాణం, గృహోపకరణాలు మొదలైన వాటి తయారీలో ఇనుము అవసరం. కాబట్టి మిగిలిన ఖనిజాలతో పోలిస్తే ఇనుప ఖనిజం వెలికితీత ఎక్కువగా ఉంది.

# 13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900 – 1950 : భాగం – 1




గ్రాఫ్ 1 యుద్ధ మరణాలు 1500 – 1999
యుద్ధ మరణాలు, మిలియన్లలో ప్రతి వెయ్యిమందికి మరణాలు

1. ఈ గ్రాఫు ఏమి తెలియచేస్తుంది? జ. 1500 – 1999 మధ్య కాలంలో యుద్ధ మరణాలు గురించి తెలియచేస్తుంది.
2. ఏ కాలంలో యుద్ధ మరణాలు ఎక్కువగా ఉన్నాయి? జ. 1900 -1999 లేదా 20 వ శతాబ్దం లో
3. ఏ కాలంలో ప్రతి 1000 మందికి మరణాల సంఖ్య తక్కువగా ఉంది? జ. 1500 – 1599 లేదా 16 వ శతాబ్దంలో
4. 20వ శతాబ్దంలో యుద్ధ మరణాలు ఎందుకు ఎక్కువగా ఉన్నాయి?
   జ. 1900 – 1999 మధ్య కాలంలో రెండు ప్రపంచ యుద్ధాలు జరిగినందున
   ఆధునిక ఆయుధాలు ఉపయోగించినందున ఉదా:- అణ్వాయుధాలు, విషవాయువులు
5. 18 వ శతాబ్దంలో యుద్ధ మరణాల సంఖ్య ఎంత? జ. 7 మిలియన్లు
6. 20 వ శతాబ్దంలో యుద్ధ మరణాల సంఖ్య ఎంత? జ. 109.7 మిలియన్లు
7. 20 వ శతాబ్దంలో ప్రతి వెయ్యి మంది లో ఎంతమంది యుద్ధాల వల్ల చనిపోయారు? జ. 44.4 మంది సుమారు 44 మంది
8. మొదటి ప్రపంచ యుద్ధంలో ఎంత మంది చనిపోయారు? జ. సుమారు 1 కోటి మంది
9. మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ తరపున పోరాడి ఆఫ్రికా, యూరప్ లో చనిపోయిన భారతీయ సైనికులు ఎంతమంది?
   జ. 75,000 మంది భారతీయ సైనికులు చనిపోయారు.
10. రెండవ ప్రపంచ యుద్ధంలో ఎంత మంది సైనికులు చనిపోయారు? జ. 2.2 – 2.5 కోట్ల సైనికులు
11. రెండవ ప్రపంచ యుద్ధంలో ఎంత మంది పౌరులు చనిపోయారు? జ. 4 – 5.2 కోట్ల పౌరులు
12. హోలో కాస్ట్ లో ఎంత మంది యూదులను చంపివేసారు? జ. సుమారు 60 లక్షల మందిని
13. జపాన్ లోని ఏ ఏ ప్రాంతాలపై అమెరికా అణుబాంబులు వేసింది? జ. నాగాసాకి, హిరోషిమా లపై
14. నాగసాకి, హిరోషిమా లపై అణుబాంబులు వేయగానే ఎంత మంది చనిపోయారు? జ. 1,50,000 నుండి 2,46,000 మంది.
15. అణుబాంబుల వల్ల దశాబ్దాల పాటు కొనసాగిన వ్యదులేవి? జ. ల్యుకీమియా, క్యాన్సర్ వంటి వ్యాధులు


కాల పట్టిక

| | | | | |
|---|---|---|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం జులై-28 | 1914 | | జర్మనీ లో హిట్లర్ ప్రాభవం | 1933 |
| రష్యా విప్లవం | 1917 | | రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం | 1939 |
| మొదటి ప్రపచ యుద్ధం ముగింపు | 1918 | | రష్యా పై జర్మనీ దండెత్తడం | 1941 |

| | | | | |
|---|---|---|---|---|
| వర్సయిల్స్ ఒప్పందం | 1919 | | ఐక్యరాజ్య సమితి ఏర్పాటు | 1945 |
| నానాజాతి సమితి ఏర్పాటు | 1919 | | రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు, ఆగస్టు | 1945 |

1. మొదటి ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలైంది? జ. 1914 జూలై 28 న
2. రెండవ ప్రపంచ యుద్ధం ఎప్పుడు మొదలైంది? జ. 1939 సెప్టెంబర్ 1 న
3. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమిటి?
   జ. 1914 జూన్ 28 న ఆస్ట్రియా యువరాజైన "ఆర్చ్ డ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్" ఒక సెర్బియన్ చేతిలో హత్య గావింపబడటం
4. ఆస్ట్రియా ఏ దేశంపై యుద్ధాన్ని ప్రకటించడంతో మొదటి ప్రపంచ యుద్ధం మొదలయింది? జ. సెర్బియా పై
5. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమిటి?
   జ. 1939 సెప్టెంబర్ 1 న డాంజింగ్ రేవును జర్మనీకి అప్పగించటానికి పోలాండ్ నిరాకరించటం
6. జర్మనీ ఏ దేశంపై యుద్ధాన్ని ప్రకటించడంతో రెండవ ప్రపంచ యుద్ధం మొదలయింది? జ. పోలాండ్ పై
7. 1917 లో రష్యా విప్లవ సమయంలో రష్యా చక్రవర్తి ఎవరు? జ. జార్ నికొలాస్-II
8. 1917 అక్టోబరులో వచ్చిన విప్లవంలో ఎవరు అధికారం చేజిక్కించుకున్నారు? జ. బోల్షివిక్కుల నాయకుడైన వ్లాదిమిర్ లెనిన్
9. మొదటి ప్రపంచ యుద్ధం ఏ ఒప్పందంతో ముగిసింది? జ. వర్సయిల్స్ ఒప్పందం
10. వర్సయిల్స్ ఒప్పందంలో ఏ దేశంపై భౌగోళిక పరిమితులను, సైనిక కోతలను విధించారు? జ. జర్మనీ దేశం పై
11. నానాజాతి సమితి ఎందుకు ఏర్పడింది? జ. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత భవిష్యత్ లో యుద్ధాలు నివారించటానికి
12. ఏ ఒప్పందం ప్రకారం నానాజాతి సమితి ఏర్పడింది? జ. వర్సయిల్స్ ఒప్పందం ప్రకారం
13. జర్మనీ లో 1933 లో జరిగిన రెండు ప్రధాన సంఘటనలేవి?
    జ. 1) 1933 జనవరి 30 న హిట్లర్ జర్మనీకి చాన్సలర్ అయ్యాడు. 2) 1933 మార్చి 24 న ఎనేబ్లింగ్ యాక్ట్ చేయబడింది.
14. హిట్లర్ యొక్క పార్టీ పేరేమిటి? జ. నాజీ పార్టీ (14A) వర్సయిల్స్ ఏ దేశంలో ఉంది? జ. ఫ్రాన్స్ లో
15. మొదటి ప్రపంచ యుద్ధ కాలమేది? జ. 1914 నుండి 1918 వరకూ
16. రెండవ ప్రపంచ యుద్ధం యొక్క కాలమేది? జ.1939 సెప్టెంబర్ నుండి 1945 ఆగస్టు వరకూ
17. రెండవ ప్రపచ యుద్ధం తర్వాత యుద్ధాలను నివారించటానికి ఏర్పడిన సంస్థ ఏది? జ. ఐక్యరాజ్యసమితి
18. **హిరోషిమా, నాగాసాకిలపై అమెరికా ఎప్పుడు అణుబాంబులు వేసింది? జ. 1945 ఆగస్టు 6 న హిరోషిమా పై, 9 న నాగసాకి పై**
19. ఐక్యరాజ్యసమితి ఎప్పుడు ఏర్పడింది? జ 1945 అక్టోబరు 24 న
20. ఐక్యరాజ్యసమితి యొక్క నాలుగు సిద్ధాంతాలేవి?
    జ. శాంతిని నెలకొల్పటం, మానవ హక్కులను కాపాడటం, అంతర్జాతీయ చట్టాలను గౌరవించటం,
    సామాజిక ప్రగతిని ప్రోత్సహించటం
21. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీకి వ్యతిరేకంగా అమెరికా, రష్యాలు భాగస్వాములవ్వడానికి కారణం ఏమిటి?
    జ. 1) 1941 లో రష్యా పై జర్మనీ దండెత్తడం 2) 1941 లో జర్మనీ మిత్ర దేశమైన జపాను అమెరికా పై దండెత్తడం
22. రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత ఏర్పడిన శాంతికాముక సంస్థలు ఏవి? జ. నానాజాతి సమితి, ఐక్య రాజ్య సమితి
23. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది? జ. న్యూయార్క్ లో (న్యూయార్క్ అమెరికా లో ఉంది)
24. రష్యా మొదటి ప్రపపంచ యుద్ధం నుంచి ఎప్పుడు వైదొలగింది? జ. 1917 లో

గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ




*1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)*

1. ఈ గ్రాఫు ఏమి తెలియచేస్తుంది?

   జ. 1880 – 1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్ ల సైనిక ఖర్చు గురించి

2. పై గ్రాఫ్ దేని నుంచి సేకరించబడింది? లేదా పై గ్రాఫ్ యొక్క మూలం ఏది? జ. టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాస్, లండన్, 1978

3. ఆయుధ పోటీకి కారణం ఏమిటి?

   జ. 1882 లో త్రైపాక్షిక కూటమి ఏర్పడటం, 1907 లో మిత్ర దేశాల కూటమి ఏర్పడటం, ఐరోపా దేశాలు ఒకదానినొకటి శంకించుకోవటం కారణంగా భవిష్యత్ లో యుద్ధం వస్తుందేమోనని విపరీతంగా ఆయుధాలను పెంచుకొన్నారు.

4. త్రైపాక్షిక కూటమి ఎప్పుడు ఏర్పడింది? అందులోని దేశాలేవి?

   జ. త్రైపాక్షిక కూటమి 1882 లో ఏర్పడింది. అందులోని దేశాలు జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ మరియు ఇటలీ

5. మిత్ర దేశాల కూటమి ఎప్పుడు ఏర్పడింది? అందులోని దేశాలేవి?

   జ. మిత్ర దేశాల కూటమి 1907 లో ఏర్పడింది. అందులోని దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్ మరియు రష్యా

6. 1914 లో ఏర్పడిన ప్రధాన సంఘటన ఏది? జ. మొదటి ప్రపంచ యుద్ధం మొదలయింది.

7. 1880 నుంచి 1914 నాటికి ఆరు ప్రధాన శక్తుల సైనిక ఖర్చు ఎంత శాతం పెరిగింది? జ. 300 శాతానికి పైగా

8. 1880 నుంచి 1914 నాటికి ఆరు ప్రధాన శక్తుల సైనిక ఖర్చు ఎన్ని రెట్లు పెరిగింది? జ. సుమారు 3 రెట్లు

9. 1910 నుంచి 1914 నాటికి ఆరు ప్రధాన శక్తుల సైనిక ఖర్చు ఎన్ని రెట్లు పెరిగింది? జ. సుమారు 2 రెట్లు

10. 1910 నుంచి 1914 నాటికి ఆరు ప్రధాన శక్తుల సైనిక ఖర్చు ఎంత పెరిగింది?


    జ. 192 మిలియన్ పౌండ్లు పెరిగింది. (397 మిలియన్ పౌండ్లు – 288 మిలియన్ పౌండ్లు)

11. పై గ్రాఫ్ వలన నీవు ఏమి గ్రహించావు? జ. ఆయుధ పోటీ యుద్ధాలకు దారి తీస్తుందని.

12. ఒక దేశ అభివృద్ధిని ఆయుధపోటీ ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?

    జ. ఆయుధాల కోసం విపరీతంగా ఖర్చు చేయడం వలన ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం పెట్టే ఖర్చు తగ్గిపోతుంది. ఫలితంగా అభివృద్ధి కుంటుపడుతుంది. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం కష్టం అవుతుంది.

గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ




*1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)*

1. పై గ్రాఫ్ ను విశ్లేశించుము.

జ. 1. 1880 – 1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్ ల సైనిక ఖర్చు గురించి పై గ్రాఫ్ తెలియచేస్తుంది.

2. 1880 లో ఈ ఆరు దేశాల సైనిక ఖర్చు 132 మిలియన్ పౌండ్లు ఉండగా అది 1914 నాటికి 397 మిలియన్ పౌండ్లకు చేరుకొంది. అనగా సైనిక ఖర్చు సుమారు 3 రెట్లు పెరిగింది.

3. త్రైపాక్షిక కూటమి 1882 లో ఏర్పడింది. అందులోని దేశాలు జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ మరియు ఇటలీ

4. మిత్ర దేశాల కూటమి 1907 లో ఏర్పడింది. అందులోని దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్ మరియు రష్యా


5. ఈ కూటములు ఏర్పడటం వలన ఐరోపా దేశాలు ఒకదానినొకటి అనుమానించుకోవడం మొదలు పెట్టాయి. ఆ భయంతో ఆయుధాలను సమకూర్చుకోవడం మొదలుపెట్టారు.

6. ఈ కూటములు నిజమైన శాంతికి దారి తీయలేదు. అందుకు విరుద్ధంగా యూరపులో “సాయుధ శాంతి”, భయ వాతావరణం నెలకొన్నాయి.

7. చివరికి 1914 లో మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది. సుమారు కోటి మంది చనిపోయారు. ఎంతో నష్టం జరిగింది.

8. అందువల్ల దేశాల మధ్య అనుమానాలు, అభిప్రాయ భేదాలు వస్తే వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. అంతే గాని ఈ విధంగా యుద్ధం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తే యుద్ధం లో పాల్గొన్న అన్ని దేశాలు విపరీతంగా నష్టపోతాయి.

9. ఈ సత్యాన్ని గ్రహించి భవిష్యత్ లో యుద్ధాలను నివారించడానికి 1919 లో నానాజాతి సమితి ఏర్పడింది. అయితే దురదృష్ట వశాత్తు నానాజాతి సమితి సరిగా పనిచేయలేకపోవడం వలన రెండవ ప్రపంచ యుద్ధం వచ్చింది.




1. ఈ పటం దేని గురించి తెలియచేస్తుంది? జ. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ సామ్రాజ్యం గురించి
2. ఈ పటం లో చూపబడిన మిత్రదేశాలేవి?
   జ. యునైటెడ్ కింగ్ డమ్ (U.K.), ఐస్ లాండ్ మరియు సైప్రస్. సోవియట్ యూనియన్ కూడా మిత్ర దేశాల వైపే ఉంది.
3. నవంబర్ 1940 లో జర్మనీ ఆక్రమించుకొన్న దేశాలేవి? జ. హంగరీ, రుమేనియా దేశాలను
4. జర్మనీ బల్గేరియాను ఎప్పుడు ఆక్రమించుకొంది? జ. 1941 మార్చి లో
5. 1941 ఏప్రిల్ లో జర్మనీ ఏ దేశాన్ని తన సామ్రాజ్యంలో కలులుకోంది? జ. యుగోస్లేవియా దేశాన్ని
6. 1941 ఏప్రిల్ లో ఇటలీ ఏ దేశాన్ని తన సామ్రాజ్యంలో కలులుకోంది? జ. గ్రీస్ దేశాన్ని
7. "క్రీట్" ను జర్మనీ ఎప్పుడు ఆక్రమించింది? జ. 1941 మే లో
8. "ఫిన్ లాండ్" అనే దేశం ఎప్పుడు జర్మనీ సామ్రాజ్యంలో కలుపుకోబడింది? జ. 1941 జూన్ లో
9. ఈ పటాన్ని పరిశీలించడం ద్వారా నీవేమి గ్రహించావు?
   జ. 1941 నాటికి జర్మనీ యూరప్ లోని చాలా ప్రాంతాన్ని ఆక్రమించిందని తెలుస్తోంది. ఈ ఆక్రమణలను బట్టి జర్మనీ అప్పటికి చాలా బలంగా ఉందని అర్థమవుతోంది.
10. ప్రస్తుతం యుగోస్లేవియా దేశం ఎన్ని దేశాలుగా విడిపోయింది? జ. 7 దేశాలుగా విడిపోయింది.
    ( బోస్నియా-హెర్జ్ గోవినా, క్రోయేషియా, మసిడోనియా, మాంటెనెగ్రో, సెర్బియా, స్లోవేనియా, కొసోవో)
11. క్రీట్ అనేది ఏ దేశంలోని భాగం? జ. క్రీట్ అనేది గ్రీస్ దేశం లోని ఒక ప్రాంతం
12. యునైటెడ్ కింగ్ డమ్ (U.K.) యొక్క రాజధాని ఏది? జ. లండన్ (12A) ఇటలీ రాజధాని ఏది? జ. రోమ్
13. రష్యా రాజధాని ఏది? జ. మాస్కో (13A) జర్మనీ రాజధాని ఏది? బెర్లిన్
14. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ ఏ ఏ దేశాలుగా విడిపోయింది?
    జ. జర్మన్ గణతంత్ర ప్రజాస్వామ్యం (జర్మనీ తూర్పు భాగం), జర్మన్ గణతంత్ర సమాఖ్య ( జర్మనీ పశ్చిమ భాగం)
15. U.S.S.R. ఎప్పుడు విడిపోయింది? ఎని దేశాలుగా విడిపోయింది? జ. 1991 లో 15 దేశాలుగా విడిపోయింది.


| | | | | |
|---|---|---|---|---|
| రష్యాలో సోషలిజం పై చర్చలు | 1850 – 1880 | | మార్చి 2 – జారు చక్రవర్తి పరారీ<br>అక్టోబరు 24 – పెట్రోగ్రాడ్ లో బోల్షివిక్కులు తిరుగుబాటు | 1917 |
| రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ ఏర్పాటు | 1898 | | పౌర యుద్ధం | 1918 – 20 |
| రక్తసిక్త ఆదివారం | 1905 | | కొమిన్ టర్న్ ఏర్పాటు | 1919 |
| | | | భూముల ఏకీకరణ ప్రారంభం | 1929 |

1. సోషలిజం (సామ్యవాదం) అంటే ఏమిటి?
   జ. ఉత్పత్తి సాధనాలకు సమాజం మొత్తం యజమానిగా ఉండాలి లేదా ఉత్పత్తి సాధనాలను సమాజం మొత్తం నియంత్రించాలి. ఇటువంటి విధానాన్నే సోషలిజం లేదా సామ్యవాదం అంటారు.
2. "రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ" నుండి వ్లాడిమిర్ లెనిన్ నాయకత్వంలో విడిపోయిన బృందంని ఏమంటారు?
   జ. బోల్షివిక్కులు
3. రక్త సిక్త ఆదివారం అంటే ఏమిటి? ఇది ఏ దేశంలో జరిగింది?
   జ. రక్త సిక్త ఆదివారం సంఘటన రష్యా లో జరిగింది. ఒక చర్చి ఫాదర్ నాయకత్వంలో కార్మికులు తమ సమస్యల గురించి విన్నవించడానికి రష్యా చక్రవర్తి అయిన జార్ నికొలాస్-II దగ్గరికి ప్రదర్శన గా వెళుతున్న సమయంలో సైనికులు కాల్పులు జరపగా అనేక మంది చనిపోయారు. ఈ సంఘటన ఒక ఆదివారం జరిగింది. కావున దీనిని రక్తసిక్త ఆదివారం అంటారు.
4. మార్చి 2 న పరారీ అయిన జార్ చక్రవర్తి ఎవరు? ఎందుకు పరారీ అయ్యాడు?
   జ. మార్చి 2 న పరారీ అయిన జార్ చక్రవర్తి నికొలాస్-II. 1917 ఫిబ్రవరి 23న సెంట్ పీటర్స్ బర్గ్ లో పదివేల మంది మహిళలు రొట్టె, శాంతి కావాలని ఊరేగింపు చేసారు. వారితో కార్మికులు చేరారు. క్రమంగా విప్లవం తీవ్రరూపం దాల్చింది. దాంతో జారు చక్రవర్తి నికొలాస్-II మార్చి 2 న పరారీ అయ్యాడు
5. బోల్షివిక్ ల నాయకుడు ఎవరు? అతడు ఎప్పుడు చనిపోయాడు? జ. వ్లాడిమిర్ లెనిన్. ఇతను 1924 లో చనిపోయాడు.
6. పెట్రో గ్రాడ్ యొక్క ప్రస్తుత పేరు ఏమిటి? జ. సెయింట్ పీటర్స్ బర్గ్
7. పౌర యుద్ధం అంటే ఏమిటి?
   జ. ఒకే దేశంలోని పౌరుల మధ్య ( రెండు పౌర సమూహాల మధ్య) జరిగిన యుద్ధం లేదా ఒక దేశం లోని ప్రభుత్వానికి ఆ దేశ పౌరులకు మధ్య జరిగిన యుద్ధం
8. రష్యాలో పౌర యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది? జ. రష్యా రాచరిక వాదుల తెల్ల సైన్యం కి, బోల్షివిక్కుల ఎర్ర సైన్యం కి మధ్య
9. రష్యాలో పౌర యుద్ధం ఎందుకు జరిగింది?
   జ. రష్యాలో బోల్షివిక్ ల నాయకత్వం లో 1917 అక్టోబర్ లో ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వాన్ని వ్యతిరేకించే రష్యా రాచరికవాదులకు కమ్యూనిస్టు సిద్ధాంతానికి వ్యతిరేకమైన బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, జపానులు సహాయం చేసారు. అందువల్ల రష్యా రాచరిక వాదుల తెల్ల సైన్యం కి, బోల్షివిక్కుల ఎర్ర సైన్యం కి మధ్య పౌర యుద్ధం జరిగింది.
10. కమ్యూనిస్టులచే ఏర్పాటు చేయబడిన అంతర్జాతీయ సంస్థ ఏది? జ. కొమిన్ టర్న్
11. కొమిన్ టర్న్ ఎందుకు స్థాపించబడింది?
    జ. వివిధ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలకు మద్దతు ఇచ్చి, ఆ దేశాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి.
12. భూముల ఏకీకరణ అంటే ఏమిటి?
    జ. రైతులందరూ తమ తమ భూములను ఉమ్మడి క్షేత్రాలకు అప్పజెప్పాలి. అంటే రైతులెవరికీ భూములపై వ్యక్తిగత హక్కు ఉండదు. అందరూ కలిసి వ్యవసాయం చేసి, ఉత్పత్తిని పంచుకోవాలి. ఈ విధానాన్నే భూముల ఏకీకరణ అంటారు.
13. భూముల ఏకీకరణ ఎవరి ఆధ్వర్యం లో జరిగింది? జ. జోసెఫ్ స్టాలిన్

| | | | | |
|---|---|---|---|---|
| వైమర్ గణతంత్ర రాజ్యంగా ప్రకటన | నవంబర్ 9, 1918 | | యూదులపై సామూహిక హత్యాకాండ | జూన్ 23, 1941 |
| హిట్లర్ జర్మనీకి చాన్సలర్ కావడం | జనవరి 30, 1933 | | అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడం | డిసెంబర్ 8, 1941 |

| | | | | |
|---|---|---|---|---|
| పోలాండ్ పై జర్మనీ దండెత్తడం, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 | | సోవియట్ సేనలు ఔష్ విడ్జ్ కు విముక్తి కల్పించడం | జనవరి 27, 1945 |
| యు. యస్. యస్. ఆర్ పై జర్మనీ దండెత్తడం | జూన్ 22, 1941 | | యూరప్ లో కూటమిగా సాధించిన విజయం | మే 8, 1945 |


1. వైమర్ గణతంత్ర రాజ్యం ఏ దేశానికి సంబంధించినది? జ. జర్మనీ
2. వైమర్ గణతంత్ర రాజ్యం అంటే ఏమిటి?
   జ. వైమర్ అనేది జర్మనీ లోని ఒక ప్రదేశం పేరు. వైమర్ లో సమావేశమయి నూతన రాజ్యాంగాన్ని రచించారు. దీని ప్రకారం జర్మనీని గణతంత్ర రాజ్యంగా ప్రకటించారు. కాబట్టి దీనిని వైమర్ గణతంత్ర రాజ్యం అంటారు.
3. గణతంత్ర రాజ్యం అంటే ఏమిటి?
   జ. ఒక దేశ అధ్యక్షుడిని ప్రజలు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎన్నుకొంటే ఆ దేశాన్ని గణతంత్ర రాజ్యం అంటారు.
4. జర్మన్ సామ్రాజ్యం ఎప్పుడు అంతరించిపోయింది? జ. 1918 లో
5. జర్మన్ సామ్రాజ్యం అంతరించి పోవడానికి కారణం ఏమిటి? జ. మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓడిపోవడం
6. జర్మనీ లో నియంతృత్వం ఏర్పడడానికి దారి తీసిన చట్టం ఏది? జ. ఎనేబ్లింగ్ యాక్ట్ (1933 మార్చి 24 న చేయబడింది)
7. పోలాండ్ పై జర్మనీ ఎందుకు దండెత్తింది? జ. డాంజింగ్ రేవు పట్టణాన్ని పోలాండ్ జర్మనీకి అప్పజెప్పడానికి నిరాకరించడం
8. యు. యస్. యస్. ఆర్. ని విస్తరించుము.
   జ. సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్కుల సమాఖ్య (యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్స్)
9. యు. యస్. యస్. ఆర్. ఎప్పుడు ఏర్పడింది? జ. 1924 లో
10. జర్మనీ, రష్యా పరస్పరం దండెత్తకుండా ఉండటానికి ఎప్పుడు ఒప్పందం చేసుకున్నాయి? జ. 1939 లో
11. యూదులను హిట్లర్ ఎందుకు చంపించాడు?
    జ. జర్మనీ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకూ యూదులే కారణం అని హిట్లర్ నమ్మకం. కమ్యూనిజం, పెట్టుబడి దారీ విధానం రెండింటినీ యూదుల కుట్రగా భావించాడు. దీనికి ప్రతీకారంగా వారందరినీ చంపించాడు.
12. అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో చేరడానికి దారితీసిన పరిస్థితి ఏమిటి?
    జ. జర్మనీ మిత్ర దేశమైన జపాన్ అమెరికా పై దాడి చేయడం (అమెరికాకు చెందిన పెరల్ హార్బర్ పై దాడి చేయడం)
13. ఔష్ విడ్జ్ అంటే ఏమిటి?
    జ. ఔష్ విడ్జ్ అనేది ప్రస్తుతం పోలాండ్ లోని ఒక ప్రదేశం. ఇక్కడ నిర్మించిన హత్యా కేంద్రాలలో యూదులను చంపారు.
14. యూదులను ఏ విధంగా చంపారు?
    జ. ఔష్ విడ్జ్ లోని హత్యా కేంద్రాలలో యూదులను గదులలోకి పంపి దాంట్లోకి గ్యాసు పంపించడం ద్వారా చంపేసేవాళ్ళు.
15. 1943 లో స్టాలిన గ్రాడ్ యుద్ధంలో ఓటమిపాలైన దేశం ఏది? జ. జర్మనీ
16. రెండవ ప్రపంచ యుద్ధం లో యూరప్ లో మిత్రరాజ్యాల కూటమి ఎప్పుడు విజయం సాధించాయి? జ. మే 8, 1945
17. రెండవ ప్రపంచ యుద్ధం ఎప్పటితో ముగిసింది? జ. 1945 ఆగస్టు
18. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్ లను అమెరికా ఏవిధంగా ఆదుకొంది?
    జ. మార్షల్ ప్రణాళిక ద్వారా జర్మనీ, జపాన్ లకు అమెరికా నిధులు సమకూర్చింది.
19. జపాన్ పార్లమెంట్ పేరేమిటి? జ. డైట్
20. జర్మనీ పార్లమెంట్ పేరేమిటి? జ. రీచ్ స్టాగ్




1. ఈ గ్రాఫ్ దేనిని తెలియచేస్తుంది? జ. 1942 వసంత కాలంలో జపాను నియంత్రణ లో ఉన్న ప్రాంతం గురించి తెలియచేస్తుంది.
2. 1942 లో చైనా లోని ఏ ప్రాంతం జపాన్ నియంత్రణలో ఉంది? జ. మంచూరియా
3. ప్రస్తుతం డచ్ ఈస్ట్ ఇండీస్ ని ఏ దేశంగా వ్యవహరిస్తున్నారు? జ. ఇండోనేషియా
4. జపాన్ ఆధీనంలో ఉన్న రెండు ద్వీప సముదాలేవి? జ. డచ్ ఈస్ట్ ఇండీస్ మరియూ ఫిలప్పైన్ దీవులు
5. ఇండోనేషియా రాజధాని ఏది? జ. జకార్తా
6. సుమత్ర దీవులు ఏ దేశానికి చెందినవి? జ. ఇండోనేషియా
7. 1942 లో జపాన్ నియంత్రణలో లేని ఏవైనా రెండు ఆసియా దేశాల పేర్లు చెప్పండి.
   జ. ఇండియా, నేపాల్, భూటాన్, టిబెట్, మంగోలియా, యు.యస్.యస్.ఆర్.
8. 1942 లో జపాన్ నియంత్రణ లో లేని దక్షిణార్ధ గోళం లోని దేశాల పేర్లు చెప్పండి. జ. ఆస్ట్రేలియా, ఫిజీ, న్యూజిలాండ్
9. 1942 నాటికి తైవాన్ ఏ దేశానికి చెందిన భూభాగం? జ. చైనా
10. 1942 లో జపాన్ నియంత్రణ లో ఉన్న ఏవైనా రెండు దేశాల పేర్లు చెప్పండి.
    జ. బర్మా, థాయ్ లాండ్, సింగపూర్, డచ్ ఈస్ట్ ఇండీస్ (ఇండోనేషియా), మలయా (మలేషియా), ఫ్రెంచ్ ఇండో చైనా, కొరియా, తైవాన్, ఫిలప్పైన్ దీవులు మొదలైనవి.
11. భారతదేశానికి పొరుగున ఉన్న ఏ దేశం జపాన్ చే ఆక్రమించబడింది? జ. బర్మా (ప్రస్తుతం బర్మా దేశం పేరు మయన్మార్)
12. జపాన్ ఆధీనంలో ఉన్న అధిక ప్రాంతం ఏ మహా సముద్రం లో భాగం? జ. పసిఫిక్ మహా సముద్రం
13. భారతదేశంతో భూభాగ సరిహద్దు కలిగి ఉండి జపాన్ నియంత్రణలో లేని దేశాల పేర్లు రాయండి. జ. నేపాల్, భూటాన్, టిబెట్
14. ఆసియా, ఉత్తర అమెరికా ఖండాలను వేరు చేయు జలసంధి ఏది? జ. బేరింగ్ జలసంధి
15. ఫ్రెంచ్ ఇండో చైనా లో ఏ ఏ దేశాలు ఉండేవి? జ. వియంత్నాం, కంబోడియా, లావోస్
16. హాంగ్ కాంగ్ ఏ దేశంలోని భాగం? చైనా.
17. చైనా రాజధాని ఏది? జ. బీజింగ్

# 15. వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

కింది పటంలో బ్రిటన్ వలసపాలిత ప్రాంతాలు ఊదా రంగులోనూ, ఫ్రాన్స్ కి చెందినవి నీలం రంగులోనూ, హాలెండ్ కి చెందినవి లేత గోధుమ రంగులోనూ ఉన్నాయి. ఆసియా, ఆఫ్రికాలలో కొన్ని దేశాలు స్వతంత్రంగానే ఉన్నాయి, ఇవి బూడిద రంగులో ఉనాయి.




పటం 1 : 1914లో వలసపాలిత ప్రాంతాలు

1. ఈ పటం దేని గురించి తెలియచేస్తుంది? జ. 1914 లో వలసపాలిత ప్రాంతాలు గురించి తెలియచేస్తుంది.
2. నైజీరియా ఏ దేశానికి వలసపాలిత ప్రాంతం? జ. బ్రిటన్
3. నైజీరియా రాజధాని ఏది? జ. అబుజా
4. వియత్నాం ఏ దేశానికి వలసపాలిత ప్రాంతం? జ. ఫ్రాన్స్
5. వియత్నాం రాజధాని ఏది? జ. హనోయి
6. చైనా ఏ దేశానికి వలసపాలిత ప్రాంతం? జ. చైనా ఏ దేశానికీ ప్రత్యక్షంగా వలసపాలిత ప్రాంతం కాదు.
7. ఇండోనేషియా ఏ దేశానికి వలసపాలిత ప్రాంతం? జ. హాలండ్
8. ఇండోనేషియా రాజధాని ఏది? జ. జకార్తా
9. డచ్ వారు ఏ దేశానికి చెందినవారు? జ. హాలెండ్ లేదా నెదర్లాండ్స్ దేశానికి చెందిన వారిని డచ్ వారు అంటారు.
10. ఆస్ట్రేలియా ఏ దేశానికి చెందిన వలస పాలిత ప్రాంతం? జ. బ్రిటన్
11. ఏ దేశానికి వలసపాలిత ప్రాంతంగా లేని ఆసియా ఖండం లోని దేశాలు ఏవి?
    జ. నేపాల్, భూటాన్, చైనా, థాయిలాండ్, ఇరాన్, సౌదీఅరేబియా మొదలైనవి
12. ఏ దేశానికి వలసపాలిత ప్రాంతంగా లేని ఆఫ్రికా ఖండం లోని దేశాలు ఏవి? జ. ఇథియోపియా, లైబీరియా
13. 1914 నాటికి ఆసియా ఖండం లోని బ్రిటన్ కి చెందిన వలసపాలిత ప్రాంతాలు ఏవి?
    జ. ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, మయన్మార్, సింగపూర్, మలేషియా మొదలైనవి.
14. 1914 నాటికి ఆఫ్రికా ఖండంలోని బ్రిటన్ కి చెందిన వలసపాలిత ప్రాంతాలు ఏవి?
    జ. ఈజిప్ట్, సూడాన్, దక్షిణ సూడాన్, ఉగాండా, కెన్యా, దక్షిణ ఆఫ్రికా, జింబాబ్వే, జాంబియా, మలాయి, నైజీరియా, ఘనా
15. 1914 నాటికి ఫ్రాన్స్ కి చెందిన వలసపాలిత ప్రాంతాలు ఏవి?
    జ. ఆసియా ఖండం లోని వియత్నాం, కంబోడియా, లావోస్ మరియూ ఆఫ్రికా ఖండంలోని మొరాకో, అల్జీరియా, చాద్, నైజర్, మాలి, గబోన్. మడగాస్కర్, ఐవరీ కోస్ట్ మొదలైనవి.





పటం 2 : వియత్నాం

1. వియత్నాం ఏ ఖండం లో ఉంది? జ. ఆసియా ఖండం లో
2. వియత్నాంకి ఉత్తరాన సరిహద్దుగా ఉన్న దేశం ఏది? జ. చైనా
3. వియత్నాంకి పడమర సరిహద్దుగా గల దేశాలేవి? జ. లావోస్, కంబోడియా,
4. వియత్నాం కి ఏ దేశంతో ఎక్కువ భూ సరిహద్దు కలదు? జ. లావోస్
5. వియత్నాంకి ఏ ఏ సముద్రాలతో సరిహద్దు గలదు?
   జ. తూర్పున "టోన్ కిన్" గల్ఫ్ మరియు "దక్షిణ చైనా సముద్రం", దక్షిణాన "దక్షిణ చైనా సముద్రం", నైరుతి లో "థాయ్ లాండ్ గల్ఫ్" అనే సముద్రములు కలవు. ఈ మూడు సముద్రాలూ పసిఫిక్ మహాసముద్రం లోని భాగాలే.
6. వియత్నాం లో ప్రవహిస్తున్న ప్రధాన నది ఏది? జ. మెకాంగ్ నది
7. వియత్నాంలోని ప్రధానమైన మూడు ప్రాంతాలేవి? జ. ఉత్తరంలో "టోన్ కిన్", మధ్యలో "అన్నాం", దక్షిణంలో "కోచిన్ చినా"
8. వియత్నాం ను పాలించిన రెండు వలసపాలక దేశాలేవి? జ. ఫ్రాన్స్ మరియు జపాన్
9. వియత్నాం ను మొదటగా వలసపాలిత ప్రాంతంగా పరిపాలించిన దేశం ఏది? ఫ్రాన్స్
10. జపాను వియత్నాం ను ఎప్పుడు ఆక్రమించింది? జ. 1940 లో
11. ఇండో-చైనా అంటే ఏమిటి? జ. లావోస్, వియత్నాం, కంబోడియాలను కలిపి ఇండో-చైనా అంటారు.
12. 1954 లో వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రంకి, ఫ్రెంచ్ వారికి మధ్య యుద్ధం ఎక్కడ జరిగింది? జ. "డీన్ బీన్ ఫు" వద్ద
13. వియత్నాం ప్రజాస్వామ్య గణతంత్రంకి, ఫ్రెంచివారికి మధ్య శాంతి సంప్రదింపులు ఎప్పుడు, ఎక్కడ జరిగాయి?
    జ. 1954 లో జెనీవా లో (స్విట్జర్లాండ్ లో ఉంది)
14. 1974 జనవరిలో అమెరికా వియత్నాంల మధ్య శాంతి ఒప్పందం ఎక్కడ జరిగింది? జ. పారిస్ లో





1. నైజీరియా ఏ ఖండం లో ఉంది? జ. ఆఫ్రికా ఖండంలో
2. నైజీరియ ఆఫ్రికా ఖండంలో ఏ తీరం లో ఉంది.? జ. పశ్చిమ తీరంలో ఉంది.
3. పటం లో చూపబడిన నది ఏది? జ. నైజర్ నది
4. నైజీరియా దేశ రాజధాని ఏది? జ. అబుజా
5. నైజీరియాని వలసీకరించిన దేశం ఏది? బ్రిటన్
6. నైజీరియా లో ప్రవహిస్తున్న ప్రధానమైన నది ఏది? జ. నైజర్
7. నైజర్ నది ఏ సముద్రం లో కలుస్తుంది? జ. అట్లాంటిక్ మహా సముద్రంలో
8. నైజీరియా లో మొట్ట మొదట ఏ ప్రాంతం లో బ్రిటిష్ వారు వలస ఏర్పాటు చేసారు? జ. లాగోస్ అనే పట్టణంలో
9. లాగోస్ ఏ సముద్ర తీరం లో ఉంది? అట్లాంటిక్ మహాసముద్ర తీరంలో
10. నైజీరియా లో ఉత్తరాన ఉన్న ప్రజలు ఎవరు? జ. హౌసా-ఫులాని ప్రజలు
11. నైజీరియా లో దక్షిణాన ఉన్న ప్రజలు ఎవరు? జ. యొరుబా మరియు ఈబో జాతి ప్రజలు
12. నైజీరియా లో నైరుతి భాగంలో ఉన్న ప్రజలు ఎవరు? జ. యోరుబా జాతి ప్రజలు
13. నైజీరియా లో ఆగ్నేయ భాగంలో ఉన్న ప్రజలు ఎవరు? జ. ఈబో జాతి ప్రజలు
14. నైజీరియా కు దక్షిణంలో ఉన్న సముద్రం ఏది? అట్లాంటిక్ మహా సముద్రం
15. బ్రిటిష్ పాలకులు తమ విభజించి పాలించు సిద్ధాంతాన్ని నైజీరియలో ఏ విధంగా అమలుపరచ గలిగారు?
    జ. 1939 లో బ్రటిష్ పాలకులు పశ్చిమ, తూర్పు నైజీరియాలను ఏర్పరచి యోరుబా, ఈబు తెగల మధ్య ఘర్షణలు ఏర్పడేటట్లు చేస్నారు. ఈ విధంగా “విభజించి, పాలించు” అన్న సిద్ధాంతానికి అనుగుణంగా మూడు ప్రధాన గిరిజన తెగలైన “హౌసా-ఫులాని”, “యొరుబా”, “ఈబు” ల మధ్య పోటీని, ఘర్షణని ప్రోత్సహించారు.
16. నైజీరియా దేశానికి సరిహద్దులు రాయుము. జ. నైజీరియా దేశానికి ఉత్తరాన నైజర్, ఈశాన్యంలో చాద్, తూర్పున కామెరూన్, పశ్చిమాన బెనిన్, దక్షిణాన అట్లాంటిక్ మహా సముద్రం కలవు.
17. నైజీరియా కు ఎప్పుడు స్వాతంత్ర్యం వచ్చింది? జ. 1963 అక్టోబరు 1 న
18. నైజర్ డెల్టాలో చమురును ఎప్పుడు కనుగొన్నారు? జ. 1950లలో
19. నైజర్ డెల్టాలో చమురును వెలికితీసే హక్కులు ఏ కంపెనీకి ఇవ్వబడ్డాయి?
    జ. “డచ్ షెల్ కంపెనీ” నేతృత్వంలోని వివిధ బహుళజాతి కంపెనీలకు చమురును వెలికితీసే హక్కులు ఇవ్వబడ్డాయి.

## 17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం




రేఖాచిత్రం 1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.

1. ఈ గ్రాఫ్ దేని గురించి తెలియజేస్తుంది.
   జ. 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి 2013 వరకూ రాజ్యాంగానికి చేసిన సవరణలు గురించి
2. రాజ్యాంగాన్ని 1950 జనవరి 26 నుంచి అమలు లోకి తేవడానికి కారణం ఏమిటి?
   జ. భారత జాతీయ కాంగ్రెస్ 1930 జనవరి 26 రోజును సంపూర్ణ స్వరాజ్ దినంగా జరుపుకోవాలని ప్రకటించింది. దీన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని 1950 జనవరి 26 నుండి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చారు.
3. రాజ్యాంగాన్ని ఎప్పుడు ఆమోదించారు? జ. 1949 నవంబర్ 26 న
4. ఏ ఏ దశాబ్దాలలో రాజ్యాంగానికి సమానంగా సవరణలు జరిగాయి? జ. 1971 - 80 మరియు 1981 - 1990
5. 1951 - 60 దశాబ్దంలో తక్కువ సవరణలు జరగడానికి కారణమేమిటి?
   జ. రాజ్యాంగం అమలులోకి వచ్చి కొద్ది కాలమే అయింది. దేశ పరిస్థితులలో అంత ఎక్కువగా మార్పులు చోటుచేసుకోలేదు. కావున రాజ్యాంగానికి ఎక్కువ సవరణలు చేయవలసిన అవసరం రాలేదు.
6. 1971 – 80 లో చోటు చేసుకున్న ప్రధానమైన రాజ్యాంగం సవరణ ఏది? జ. 42 వ రాజ్యాంగ సవరణ
7. 1971 – 80 లో రాజ్యాంగ చరిత్రలో జరిగిన రెండు ప్రధాన ఘట్టములు ఏవి?
   జ. మొదటి ఘట్టం:- రాజ్యాంగం ప్రవేశిక లో లౌకిక, సామ్యవాద అనే పదాలను చేర్చటం;
   రెండవ ఘట్టం :- కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు
8. రాజ్యాంగం కి 2013 నాటికి ఎన్ని సవరణలు జరిగాయి? జ. 99 సవరణలు జరిగాయి.
9. రాజ్యాంగాన్ని ఎందుకు సవరించాల్సిన అవసరం వస్తుంది? జ. దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక రంగాలలో మార్పులు చోటుచేసుకుంటాయి. వాటికి అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం వస్తుంది.
10. రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఎవరికి ఉంది? జ. పార్లమెంట్ కి
11. పార్లమెంట్ చేసిన సవరణలను ఎవరు ఆమోదించాలి? జ. దేశ అధ్యక్షుడు (రాష్ట్రపతి లేదా ప్రెసిడెంట్)
12. రాజ్యాంగ ప్రవేశిక లో లౌకిక, సామ్యవాద అనే పదాలను ఎన్నవ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు? 42వ సవరణ
13. 42 వ రాజ్యాంగ సవరణను ఏ సంవత్సరం లో చేసారు? 1976 లో
14. రాజ్యాంగంలోని మౌళిక అంశాలను లేదా మౌలిక సూత్రాలను మార్చటానికి వీలు లేదని సుప్రీం కోర్టు ఏ కేసు లో తీర్పు చెప్పింది? జవాబు: కేశవానంద భారతి కేసు
15. ఇప్పటికి (2020 జనవరి నాటికి) రాజ్యాంగానికి ఎన్ని సవరణలు చేసారు? 104




*రేఖాచిత్రం 1 : 1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుంచి 2013 వరకు దాదాపు 99 సవరణలు చేశారు.*

1. పై గ్రాఫ్ ను పరిశీలించి మీరు గమనించిన విషయాలను రాయండి.

జ. 1. ఈ గ్రాఫ్ 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి 2013 వరకూ రాజ్యాంగానికి చేసిన సవరణలు గురించి తెలియచేస్తుంది.

2. భారత జాతీయ కాంగ్రెస్ 1930 జనవరి 26 రోజును సంపూర్ణ స్వరాజ్ దినంగా జరుపుకోవాలని ప్రకటించింది. దీన్ని ప్రజలందరూ గుర్తుంచుకోవాలని 1950 జనవరి 26 నుండి రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చారు.

3. 1951 – 60 లో తక్కువగా 7 సవరణలు జరిగాయి. రాజ్యాంగం అమలులోకి వచ్చి కొద్ది కాలమే అయింది. దేశ పరిస్థితులలో అంత ఎక్కువగా మార్పులు చోటుచేసుకోలేదు. కావున రాజ్యాంగానికి ఈ కాలంలో తక్కువ సవరణలు జరిగాయి.

4. 1961 – 70 లో 15 సవరణలు, 1971 – 80 లో 22 సవరణలు, 1981 – 90 లో 22 సవరణలు, 1991-2000 లో 16 సవరణలు, 2001 – 13 లో 17 సవరణలు జరిగాయి.

5. 1971 – 1990 ల మధ్య రాజకీయ పరిస్థితులలో మార్పులు చోటుచేసుకోవడం వలన ఎక్కువగా 44 సవరణలు జరిగాయి.

6. 1971 – 80 లో రాజ్యాంగ చరిత్రలో రెండు ప్రధాన ఘట్టములు చోటు చేసుకున్నాయి. మొదటిది రాజ్యాంగం ప్రవేశిక లో లౌకిక, సామ్యవాద అనే పదాలను చేర్చటం; రెండవది కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు.

7. రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుండి 2013 వరకూ రాజ్యాంగానికి మొత్తం 99 సవరణలు జరిగాయి. 2020 జనవరి నాటికి 104 సవరణలు జరిగాయి.


8. దేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక రంగాలలో మార్పులు చోటుచేసుకుంటాయి. వాటికి అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం వస్తుంది.

9. రాజ్యాంగానికి సవరించే అధికారం పార్లమెంట్ కు మాత్రమే ఉంటుంది. రాజ్యాంగ సవరణకు రాజ్యసభ, లోక్ సభల రెండింటిలో "మూడింట రెండు వంతుల" (2/3 వ వంతు) సభ్యుల ఆమోదం అవసరం.


10. కొన్ని అధికరణలను రాష్ట్ర శాసన సభలు అంగీకరించిన తరువాత మాత్రమే సవరించవచ్చు. పార్లమెంట్ చేసిన సవరణలను రాష్ట్రపతి ఆమోదించాలి.

# 18. స్వతంత్ర భారత దేశం (మొదటి ముప్పై సంవత్సరాలు 1947 – 977)

గ్రాఫ్ 1 : 1952, 1962 ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీలు గెలుచుకున్న స్థానాలు




1. భారతదేశంలో మొదటి సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగాయి? జ. 1952 లో
2. 1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలు ఎన్నవ సార్వత్రిక ఎన్నికలు? జ. మూడవ సార్వత్రిక ఎన్నికలు
3. మొదటి లోక్ సభలో ఎన్ని స్థానాలు ఉన్నాయి? జ. 489 (364+37+16+12+9+7+6+38)
4. మూడవ లోక్ సభలో ఎన్ని స్థానాలు ఉన్నాయి? జ. 494 (361+29+20+18+14+12+7+6+27)
5. రాజ్యాంగం ప్రకారం లోక్ సభలో గరిష్ఠంగా ఎన్ని స్థానాలు ఉండవచ్చు? జ. 550 స్థానాలు వరకూ ఉండవచ్చు.
6. 17 వ లోక్ సభ (ప్రస్తుత లోక్ సభ) లో ఎన్ని స్థానాలు ఉన్నాయి? జ. 545 స్థానాలు
7. మొదటి మూడు సార్వత్రిక ఎన్నికలలో ఏ పార్టీ ఘన విజయం సాధించింది? జ. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ
8. మొదటి లోక్ సభలో రెండవ అతి పెద్ద పార్టీ ఏది? జ. భారత కమ్యూనిస్ట్ పార్టీ (16 స్థానాలు గెలుచుకుంది)
9. మూడవ లోక్ సభలో రెండవ అతి పెద్ద పార్టీ ఏది? జ. భారత కమ్యూనిస్ట్ పార్టీ (29 స్థానాలు గెలుచుకుంది)
10. 1952 తో పోలిస్తే 1962 లో తమ సంఖ్యాబలాన్ని కోల్పోయిన రాజకీయ పార్టీలేవి?
    జ. భారతజాతీయ కాంగ్రెస్, సోషలిస్టు పార్టీ, కిసాన్ మజ్దూర్ పార్టీ, పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్, గణతంత్ర పరిషత్ పార్టీలు
11. 1952, 1962 ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎంత శాతంకి పైగా స్థానాలు గెలుచుకుంది? జ. 70 శాతం కి పైగా
    (1952 ఎన్నికలలో 74% (364 /489 x 100 = 74%); 1962 ఎన్నికలలో 73% (361 / 494 X 100 = 73%)
12. పై గ్రాఫులలో "ఇతరులు" అంటే అర్థం ఏమిటి?
    జ. 5 లేదా 5 కంటే తక్కువ స్థానాలను గెలుచుకున్న రాజకీయ పార్టీలను అన్నింటినీ కలిపి "ఇతరులు" గా చూపించారు.
13. "స్వతంత్రులు" అంటే అర్థం ఏమిటి? జ. ఏ రాజకీయ పార్టీ తరపున కాకుండా స్వతంత్రంగా పోటీ చేసి గెలిచిన వారు.
14. రాజకీయ పార్టీల సూచిక లో 1962 ఎన్నికలలో కిసాన్ మజ్దూర్ పార్టీ, పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్, గణతంత్ర పరిషత్ పార్టీలను చూపించకపోవడానికి కారణం ఏమై ఉండవచ్చు?
    జ.ఈ పార్టీలు 1962 ఎన్నికల్లో పోటీచేసి ఉండకపోవచ్చు లేదా ఒక్కొక్కపార్టీకి 5 లేదా 5 కంటే తక్కువ స్థానాలు వచ్చి ఉండవచ్చు
15. ఏ పార్టీ 1952 ఎన్నికలలో గెలుచుకున్న స్థానాలలో 50% (సగం) స్థానాలను1962 లో గెలుచుకొంది? జ. సోషలిస్టు పార్టీ
    (1952 లో 12 స్థానాలను గెలుచుకుంటే 1962 ఎన్నికలలో 6 స్థానాలను గెలుచుకొంది)




పటం 1 : రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలను చూపించే పటం.

1. పై పటం దేనిగురించి తెలియచేస్తుంది?
   జ. రాష్ట్రాల పున:వ్యవస్థీకరణకు ముందు ద్వీపకల్ప దక్షిణ ప్రాంతంలో వివిధ ప్రాంతాలను ఈ పటం లో చూపించడం జరిగింది.
2. పై పటంలో చూపబడిన ప్రాంతాలలో అతి చిన్న ప్రాంతం ఏది? జ. పాండిచ్చేరి
3. ఆంధ్రరాష్టం ఎప్పుడు ఏర్పడింది? జ. 1953 అక్టోబరు 1 వ తేదీన
4. ఇప్పటి తెలంగాణా రాష్ట్రం అప్పుడు ఏ రాష్ట్రంలో ఉండేది? జ. హైదరాబాదు రాష్ట్రంలో
5. ప్రస్తుత తమిళనాడు రాష్ట్రం అప్పుడు ఏ రాష్ట్రంలో ఉండేది? జ. మద్రాసు రాష్ట్రంలో
6. ట్రావెన్ కోర్-కొచ్చిన్ ఇప్పుడు ఏ రాష్ట్రంగా మారింది? జ. కేరళ రాష్ట్రం
7. "కూర్గ్" ప్రస్తుతం ఏ రాష్ట్రంలో భాగంగా ఉంది? జ. కర్నాటక రాష్ట్రంలో
8. బోంబే రాష్ట్రం ప్రస్తుతం ఏ రాష్ట్రంలో భాగంగా ఉంది? జ. మహారాష్ట్ర లో
9. ఆంధ్రరాష్ట్రం తో సరిహద్దులు గల రాష్ట్రాలేవి? జ. హైదరాబాద్ రాష్ట్రం, మైసూర్ రాష్ట్రం, మద్రాసు రాష్ట్రం
10. రాష్ట్రాల పున:వ్యవస్థీకరణ ఎప్పుడు జరిగింది? 1956 నవంబర్ 1 వ తేదీన
11. రాష్ట్రాల పున:వ్యవస్థీకరణ చట్టం 1956 ప్రకారం ఎన్ని రాష్ట్రాలు, ఎన్ని కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి?
    జ. 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు
12. రాష్ట్రాల పున:వ్యవస్థీకరణ చట్టం 1956 ప్రకారం పైన ఇవ్వబడిన పటంలోని ప్రాంతాలు ఏ ఏ రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి?
    జ. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు గా ఏర్పడ్డాయి.
13. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 1956 నవంబరు 1 వ తేదీన
14. ఏ ఏ ప్రాంతాలతో కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది? జ. ఆంధ్ర రాష్ట్రం, హైదరాబాద్ రాష్టంలోని తెలంగాణా ప్రాంతం
15. తెలంగాణా రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది? జ. 2014 జూన్ 2 వ తేదీన
16. పటంలో సూచించిన ప్రాంతాలలో ఏది బ్రిటిష్ వారి పరిపాలనా కాలంలో "సంస్థానం"గా ఉండేది? జ. ట్రావెన్ కోర్-కొచ్చిన్
17. పటంలో సూచించిన ఏ ప్రాంతం బ్రిటిష్ వారి పరిపాలనా కాలంలో బ్రిటిష్ ఇండియాలో భాగం కాదు? జ. పాండిచ్చేరి
18. భారతదేశంలో కలవక ముందు పాండిచ్చేరి ఎవరి పరిపాలనలో ఉండేది? జ. ఫ్రెంచ్ వారి పరిపాలనలో

## 19.రాజకీయ ధోరణుల ఆవిర్భావం : 1977 – 2000

| | | | | |
|---|---|---|---|---|
| అత్యవసర పరిస్థితి ముగింపు, మొరార్జీ దేశాయి, చరణ్ సింగ్ ల కింద జనతాపార్టీ ప్రభుత్వాల ఏర్పాటు | 1977 | | పంజాబ్ పై హెచ్ ఎస్ లాంగోవాల్ తోనూ, అస్సాంపై ఎ ఎ యస్ యు తోనూ రాజీవ్ గాంధీ ఒప్పందాలు | 1985 |
| ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు | 1980 | | మిజో నేషనల్ ఫ్రంట్ తో ఒప్పందం | 1986 |
| టి డి పి ఏర్పాటు | 1982 | | శ్రీలంకతో ఒప్పందం | 1987 |
| ఆపరేషన్ బ్లూ స్టార్, ఇందిరాగాంధీ హత్య | 1984 | | విపి సింగ్, చంద్రశేఖర్ లతో జనతాదళ్ ప్రభుత్వాల ఏర్పాటు | 1989 |

1. అత్యవసర పరిస్థితి కాలం ని పేర్కొనండి? జ. 1975 – 1977 (తేది.25-06-1975 నుండి తేది.21.03.1977 వరకూ)
2. అత్యవసర పరిస్థితిని విధించిన ప్రధానమంత్రి ఎవరు? జ. ఇందిరాగాంధీ
3. 1977 ఎన్నికలలో ఏ పార్టీ విజయం సాధించింది? జ. జనతాదళ్ పార్టీ
4. స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా కాంగ్రెస్ ఏ సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయింది? జ. 1977 ఎన్నికలలో
5. స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటి సారిగా కాంగ్రెసేతర ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడింది? జ. 1977 లో
6. మొట్ట మొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి ఎవరు? జ. మొరార్జీ దేశాయి (తేది.24.03.1977 నుండి 28.07.1979 వరకూ)
7. మొరార్జీ దేశాయి తర్వాత ప్రధానమంత్రి ఎవరు? జ. చరణ్ సింగ్ (తేది.28.07.1979 నుండి 14.01.1980 వరకూ)
8. 1980 ఎన్నికలలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చింది? జ. భారత జాతీయ కాంగ్రెస్
9. ఇందిరాగాంధీ రెండవసారి ప్రధానమంత్రి గా పనిచేసిన కాలమేది? జ. 1980 – 1984 (dt.14.01.1980 to dt.31.10.1984)
10. టి డి పి (తెలుగుదేశం పార్టీ) ని ఎవరు ఏర్పాటు చేసారు? జ. N T రామారావు
11. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాశనసభ కు 1983లో జరిగిన ఎన్నికలలో ఏ పార్టీ ఘనవిజయం సాధించింది? జ. తెలుగుదేశం పార్టీ
12. ఆపరేషన్ బ్లూ స్టార్ అంటే ఏమిటి?
    జ. పంజాబ్ లోని గోల్డెన్ టెంపుల్ (స్వర్ణ దేవాలయం) లో సిక్కు తీవ్రవాదులు తలదాచుకున్నారు. వారిని అంతం చేయడానికి సైన్యాన్ని వినియోగించారు. ఈ కార్యక్రమానికి ఆపరేషన్ బ్లూ స్టార్ అని పేరు పెట్టారు.
13. ఇందిరాగాంధీ హత్యచేయబడడానికి ప్రధాన కారణం ఏమిటి? జ. ఆపరేషన్ బ్లూ స్టార్ కి ఇందిరాగాంధీ అనుమతించడం
14. 1984 ఎన్నికలలో ఏ పార్టీ ఘన విజయం సాధించింది? జ. భారత జాతీయ కాంగ్రెస్
15. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా పనిచేసిన కాలం ఏది? జ. 1984 – 1989 (Dt.31.10.1984 to 02.12.1989)
16. హెచ్ ఎస్ లాంగోవాల్ ఏ పార్టీకి అధ్యక్షుడు? జ. శిరోమణి అకాలీ దళ్ (ఈ పార్టీ పంజాబ్ లో ఉంది)
17. ఎ ఎ యస్ యు ని విస్తరింపుము. జ. అఖిల అసోం విద్యార్థి సంఘం (All Asom Students Union)
18. ఎ ఎ యస్ యు కి అనుబంధంగా ఏర్పడిన రాజకీయ పార్టీ ఏది? జ. అసోం గణ పరిషత్ (AGP – Asom Gana Parishad)
19. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక ఏ దేశం తో శాంతి ఒప్పందం చేసుకున్నాడు? జ. శ్రీలంక
20. శాంతి ఒప్పందం చేసుకున్న తర్వాత రాజీవ్ గాంధీ శ్రీలంక కి భారతదేశ సైన్యాన్ని ఎందుకు పంపించాడు?
    జ. శ్రీలంకలో వేర్పాటువాద తమిళులకు , శ్రీలంక ప్రభుత్వానికి మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు పక్షాల మధ్య శాంతిని నెలకొల్పడానికి రాజీవ్ గాంధీ శ్రీలంకకి భారతదేశ సైన్యాన్ని పంపించాడు.
21. స్వాతంత్ర్యానంతరం మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడింది? జ. 1989 లో
22. రాజీవ్ గాంధీ తర్వాత ప్రధానమంత్రి ఎవరు? జ. వి పి సింగ్ (తేది. 02.12.1989 నుండి 10.11.1990 వరకూ)
23. వి పి సింగ్ తర్వాత ప్రధానమంత్రి ఎవరు? జ. చంద్రశేఖర్ (తేది. 10.11.1990 నుండి 21.06.1991 వరకూ)

| | | | | |
|---|---|---|---|---|
| మండల కమిషన్ సిఫారసుల అమలుకు నిర్ణయం | 1989 | | బాబ్రీమసీదు కూల్చివేత | 1992 |
| రామజన్మ భూమి రధయాత్ర | 1990 | | దేవెగౌడ, ఐ కె గుజ్రాల్ లు ప్రధానమంత్రులు గా యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం | 1996 |
| రాజీవ్ గాంధీ హత్య, పి వి నరసింహారావు ప్రధానమంత్రి గా కాంగ్రెస్ ప్రభుత్వం | 1991 | | | |

| | | | | |
|---|---|---|---|---|
| ఆర్థిక సరళీకరణ విధానాలు | 1991 | | ఎబి వాజ్ పేయి నేతృత్వంలో ఎన్ డి ఏ ప్రభుత్వం | 1998 |

1. మండల కమీషన్ చేసిన సిఫారసు ఏమిటి?
    జ. ఇతర వెనుకబడిన తరగతులకు (OBC – Other Backward Classes) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 27% రిజర్వేషన్లు కల్పించమని మండల కమీషన్ సిఫారసు చేసింది.
2. మండల కమిషన్ సిఫారసుల అమలుకు నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి ఎవరు? జ. వి పి సింగ్
3. ఏ ప్రభుతం మండల కమిషన్ సిఫారసుల అమలుకు నిర్ణయం తీసుకుంది? జ. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం
4. రామజన్మ భూమి రథయాత్రను ప్రారంభించిన బి జె పి నాయకుడెవరు? జ. ఎల్ కె అద్వానీ
5. రామజన్మ భూమి రథయాత్రను ఎక్కడి నుంచి ప్రారంభించారు? జ. గుజరాత్ లోని సోమనాథ్ నుంచి
6. రామజన్మ భూమి రథయాత్ర జరుగుతున్న సమయంలో ప్రధానమంత్రి ఎవరు? జ. వి పి సింగ్
7. రామజన్మ భూమి రథయాత్ర చేస్తున్న ఎల్ కె అద్వానీ ని ఎక్కడ అరెస్టు చేసారు? జ. బీహార్ లో
8. రాజీవ్ గాంధీ హత్య ఎక్కడ జరిగింది? జ. తమిళనాడు లోని శ్రీ పెరంబుదూర్ లో
9. పి వి నరసింహారావు ప్రధానమంత్రిగా పనిచేసిన కాలమేది? జ. 1991 – 1996 (dt.21.06.1991 – 16.05.1996)
10. ఆర్థిక సరళీకరణ విధానాలను ప్రారంభించిన ప్రధానమంత్రి ఎవరు? జ. పి వి నరసింహారావు
11. ఆర్థిక సరళీకరణ విధానం అంటే ఏమిటి?
    జ. ప్రభుత్వ ఖర్చును తీవ్రంగా తగ్గించుకోవడం, దిగుమతుల మీద పరిమితులను, పన్నులను తగ్గించడం, విదేశీ పెట్టుబడులపై పరిమితులను తగ్గించడం (అంటే విదేశీ పెట్టుబడులు ఎక్కువగా వచ్చేటట్లు చేయడం), ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం రూపొందించిన విధానాన్ని ఆర్థిక సరళీకరణ విధానం అంటారు.
12. బాబ్రీమసీదు కూల్చివేత సమయంలో ప్రధానమంత్రి ఎవరు? జ. పి వి నరసింహారావు
13. బాబ్రీ మసీదు ఎక్కడ ఉంది? జ. ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్య లో
14. బాబ్రీ మసీదు వివాదం ఏమిటి?
    జ. అయోధ్యలో బాబ్రీ మసీదు ఉన్న చోటు రాముని జన్మ స్థలం అని హిందువుల విశ్వాసం. బాబ్రీ మసీదు ను తొలగించి రాముని మందిరం నిర్మించాలని హిందువుల కోరిక. ఈ విషయంలో తలెత్తిన వివాదమే బాబ్రీ మసీదు వివాదం.
15. ఇటీవల బాబ్రీ మసీదు వివాదం విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఏమిటి?
    జ. బాబ్రీ మసీదు ను తొలగించి అక్కడ రాముని మందిరం నిర్మించుకోవచ్చు. మరొక ప్రదేశంలో మసీదు నిర్మాణానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలి.
16. 1996 లో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం ఏది? జ. యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వం
17. యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వం లో ఎవరెవరు ప్రధానమంత్రులు గా చేసారు? జ. హెచ్. డి. దేవెగౌడ, ఐ కె గుజ్రాల్
18. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఎప్పటి నుండి ఎప్పటి వరకూ అధికారంలో ఉంది? జ. 1996 – 1998
19. ఎన్ డి ఏ ని విస్తరించుము. జ. జాతీయ ప్రజాస్వామ్య కూటమి ( నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్)
20. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ కి నేతృత్వం వహిస్తున్న పార్టీ ఏది? జ. భారతీయ జనతా పార్టీ
21. ఎబి వాజ్ పేయి ఏ పార్టీకి చెందిన నాయకుడు? జ. భారతీయ జనతా పార్టీ
22. 1998లో ఎన్ డి ఏ ప్రభుత్వంలో పనిచేసిన ప్రధానమంత్రి ఎవరు? జ. ఎబి వాజ్ పేయి

*1980ల నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు కొన్ని రాజకీయ పార్టీలు*

| నేషనల్ ఫ్రంట్ 1989-1990 | యునైటెడ్ ఫ్రంట్ 1996-1998 | నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ 1998-2004 |
|---|---|---|
| అధికారంలో ఉన్న పార్టీలు<br>జెడి, డిఎంకె, ఎజిపి, టిడిపి జమ్ము & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ (జెకె ఎన్‌సి) | అధికారంలో ఉన్న పార్టీలు<br>జెకెఎన్‌సి, టిడిపి, టిఎంసి, సిపిఐ, ఎజిపి, డిఎంకె, ఎంజిపి, | అధికారంలో ఉన్న పార్టీలు<br>జెడియు, ఎస్ఎడి, ఎఐఎడిఎంకె, జెకెఎన్‌సి, తృణమూల్ కాంగ్రెస్, బిజూ జనతా దళ్, శివసేన |
| **మద్దతునిచ్చిన పార్టీలు**<br>**సిపిఎం, సిపిఐ, బిజెపి** | **మద్దతునిచ్చిన పార్టీలు**<br>**సిపిఎం** | **మద్దతునిచ్చిన పార్టీలు**<br>**టిడిపి** |

ఇది ప్రభుత్వంలో భాగస్వాములైన లేదా మద్దతు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీల జాబితా కాదు. తరచు, అయిదుగురు లేదా అంతకంటే ఎక్కువ ఎంపీలు ఉన్న పార్టీలను పేర్కొన్నాం.

1. సంకీర్ణ ప్రభుత్వం అంటే ఏమిటి? జ. రెండు లేదా అంతకంటే ఎక్కువ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం
2. భారత రాజకీయ చరిత్ర లో ఏర్పడిన మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఏది? జ. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం
3. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఎవరు? జ. వి. పి. సింగ్ (విశ్వనాథ్ ప్రతాప్ సింగ్)
4. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం ఎప్పుడు ఏర్పడింది? జ. 1989 లో
5. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం లో ఏ పార్టీ అతి పెద్ద పార్టీ? జ. జనతాదళ్
6. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతునిచ్చిన పార్టీలు ఏవి?

   జ. సిపిఎం (**C**ommunist **P**arty of India (**M**arxist)), సిపిఐ (**C**ommunist **P**arty of **I**ndia), బిజెపి (**B**harathiya **J**anata **P**arty)
7. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో అధికారంలో (భాగస్వామిగా) ఉన్న పార్టీలేవి?


   జ. జెడి (జనతా దళ్), డిఎంకె (ద్రవిడ మున్నేట్ర కజగం), ఎజిపి (అసోం గణ పరిషత్), టిడిపి (తెలుగు దేశం పార్టీ), జె కె ఎన్ సి (జమ్మూ & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్)
8. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఎవరు పనిచేసారు? జ. వి.పి. సింగ్
9. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో అధికారంలో (భాగస్వామిగా) ఉన్న పార్టీలేవి?

   జ. జె కె ఎన్ సి, టి డి పి, తమిళ మానిల కాంగ్రెస్ (టి ఎం సి), సి పి ఐ, ఎ జి పి, డి ఎం కె, మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎం జి పి)
10. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతునిచ్చిన పార్టీలు ఏవి? జ. సిపిఎం
11. యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వం లో ఎవరెవరు ప్రధానమంత్రులు గా చేసారు? జ. హెచ్. డి. దేవెగౌడ, ఐ కె గుజ్రాల్
12. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ ప్రభుత్వంలో అధికారంలో (భాగస్వామిగా) ఉన్న పార్టీలు ఏవి?

    జ. జెడియు (జనతాదళ్-యునైటెడ్), ఎస్ ఎ డి (శిరోమణి అకాలీ దళ్) ఎఐఎడిఎంకె (ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం), జె కె ఎన్ సి, తృణమూల్ కాంగ్రెస్, బిజు జనతాదళ్, శివ సేన పార్టీలు
13. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతునిచ్చిన పార్టీలు ఏవి? జ. టి డి పి
14. నేషనల్ డెమోక్రాటిక్ అలయన్స్ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఎవరు పనిచేసారు? జ. ఎ బి వాజ్ పేయి
15. ఎ బి వాజ్ పేయి ప్రధానమంత్రిగా పనిచేసిన కాలమేది? జ. 1998 నుంచి 2004 వరకూ
16. పైన ఇచ్చిన మూడు సంకీర్ణ ప్రభుత్వాలలో అధికారంలో ఉన్న పార్టీ ఏది? జ. జమ్మూ & కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్
17. సి పి ఐ పార్టీ ఏ సంకీర్ణ ప్రభుత్వంలో అధికారంలో ఉంది? జ. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం
18. ప్రస్తుతం తృణమూల్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉంది? జ. పశ్చిమ బెంగాల్
19. పైన పేర్కొన్న పార్టీలలో ప్రస్తుతం ఏవి జాతీయ పార్టీలు?

    జ. సిపిఎం, సిపిఐ, బిజెపి మరియూ ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్


## 20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం, భారతదేశం




రేఖాచిత్రం 1 : అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

1. ఈ గ్రాఫ్ దేని గురించి తెలియచేస్తుంది? జ. 1945–2005 మధ్య అమెరికా, రష్యాల వద్ద ఉన్న అణ్వాయుధ నిల్వలు గురించి
2. యు.యస్.యస్.ఆర్. కి రష్యా కి తేడా ఏమిటి?
   జ. బోల్షివిక్ ల విప్లవం తర్వాత రష్యన్ సామ్రాజ్యం (జార్ సామ్రాజ్యం) లో ఉన్న దేశాలన్నీ స్వతంత్రం పొందాయి. ఈ దేశాలన్నీ తిరిగి "రష్యా" దేశంతో కలిసి 1924 లో "యు.యస్.యస్.ఆర్." గా ఏర్పడ్డాయి. 1991 లో మళ్ళీ విడిపోవడం వల్ల "యు.యస్.యస్.ఆర్." రద్దు అయింది. మళ్ళీ "రష్యా" దేశం ఏర్పడింది.
3. యు.యస్.యస్.ఆర్. కి, అమెరికా కి మధ్య ఆయుధ పోటీకి కారణం ఏమిటి?
   జ. యు.యస్.యస్.ఆర్. శిబిరం కి అమెరికా శిబిరం కి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సంభవించడం
4. 1975 – 2005 మధ్య కాలంలో ఏ దేశం యొక్క అణ్వాయుధాల సంఖ్య ఎక్కువగా ఉన్నది? జ. రష్యా
5. 1955 -1975 మధ్య కాలంలో ఏ దేశం యొక్క అణ్వాయుధాల సంఖ్య ఎక్కువగా ఉన్నది? జ. అమెరికా
6. 1985లో ఏదేశం దగ్గర అణ్వాయుధాలు ఎక్కువగా ఉన్నాయి?ఎన్ని ఉన్నాయి? జ. రష్యా వద్ద సుమారు 45000 ఉన్నాయి
7. 1965లో ఏదేశం దగ్గర అణ్వాయుధాలు ఎక్కువగా ఉన్నాయి?ఎన్ని ఉన్నాయి?జ. అమెరికా వద్ద సుమారు 32000 ఉన్నాయి
8. 1985 సం. తరువాత నుండి అణ్వాయుధాల నిల్వలలో తగ్గుదల ఎందుకు వచ్చింది?
   జ. ఆయుధ పోటీని తగ్గించి, అణ్వాయుధాలను నాశనం చెయ్యవలసిందిగా యు యస్ యస్ ఆర్, అమెరికా లపై ప్రజలు ఒత్తిడి చేయడం వల్ల ఈ రెండు దేశాలు సంప్రదింపులు జరిపి ఆయుధ పోటీని, నిల్వలను తగ్గించుకొన్నాయి. 1985 – 1991 మధ్య అణు పరీక్షలపై నిషేధం విధించారు. 1991 లో వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం మీద సంతకాలు చేసారు. ఈ ఒప్పందం 2001 లో అమలు అయినపుడు అప్పటికున్న అన్ని వ్యూహాత్మక అణ్వాయుధాలలో 80 శాతాన్ని తొలగించారు.
9. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ దేశాలు రెండు శిబిరాలుగా విడిపోవడానికి దారితీసిన పరిస్థితులేమిటి?
   జ. సమానత్వం అన్న భావన, ప్రభుత్వ నియంత్రిత అభివృద్ధి అనేవి కమ్యూనిస్ట్ సిద్ధాంతంలోని ముఖ్యమైన అంశాలు. పలుపార్టీల ప్రజాస్వామ్యం, ప్రైవేట్ పెట్టుబడిదారులు నియంత్రిత అభివృద్ధి అనేవి పజాస్వామిక-పెట్టుబడిదారీ సిద్ధాంతంలోని ముఖ్య అంశాలు. ఈ రెండు సిద్ధాంతాలకు మధ్య ఉన్న వైరుధ్యం కారణంగా ప్రపంచ దేశాలు రెండు శిబిరాలు గా విడిపోయాయి. ఒకటి యు యస్ యస్ ఆర్ నేతృత్వంలోని కమ్యూనిస్టు శిబిరం, మరొకటి అమెరికా నేతృత్వంలోని పజాస్వామిక-పెట్టుబడిదారీ శిబిరం.
10. ప్రచ్ఛన్న యుద్ధం అంటే ఏమిటి?
    జ. ప్రపంచంలో ఏ రెండు చిన్న దేశాల మధ్య ఘర్షణ తలెత్తినపుడు యు యస్ యస్ ఆర్, అమెరికాలు చేరొక పక్షం వహించి మాటలు, ప్రచారం ద్వారా యుద్ధం చేశాయి. ఈ రెండు దేశాలూ ఒకదానిపై ఒకటి భౌతిక దాడులకు దిగలేదు. ఒకదానితో ఒకటి నేరుగా యుద్ధంలోకి దిగలేదు. కాబట్టి దీనిని ప్రచ్ఛన్న యుద్ధం అంటారు.
11. ప్రచ్ఛన్నయుద్ధ కాలం పేర్కొనండి. జ.1945-1991 (1991లో యు యస్ యస్ ఆర్ రద్దు అవడంతో ప్రచ్ఛన్నయుద్ధం ముగిసింది)

www.bestsocialteacher.com



రేఖాచిత్రం 1 : అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

1. పై గ్రాఫ్ ను విశ్లేశించుము.

జ. 1. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రెండు ప్రధాన సైద్ధాంతిక, రాజకీయ శిబిరాలు ఏర్పడ్డాయి. యు యస్ యస్ ఆర్ నేతృత్వంలో కమ్యూనిస్టు శిబిరం, అమెరికా నేతృత్వంలో ప్రజాస్వామిక-పెట్టుబడిదారీ శిబిరం.

2. సమానత్వం అన్న భావన, ప్రభుత్వ నియంత్రిత అభివృద్ధి, ఈ సిద్ధాంతాలను వ్యతిరేకించే వాళ్ళ అణిచివేత వంటివాటిని రష్యా అవలంబించింది. ఇంకో వైపున పలు పార్టీల ప్రజాస్వామ్యం, ప్రైవేట్ పెట్టుబడిదారులు నియంత్రిత అభివృద్ధి అన్న భావనలను అమెరికా ప్రోత్సహించింది.

3. ప్రపంచంలోని దేశాలను తమ శిబిరంలో చేర్చుకోవటానికి ఈ రెండు అగ్రదేశాలు ఒకదానితో ఒకటి పోటీపడసాగాయి.

4. ప్రపంచంలో ఏ రెండు చిన్న దేశాల మధ్య ఘర్షణ తలెత్తినపుడు యు యస్ యస్ ఆర్, అమెరికాలు చేకొక పక్షం వహించి మాటలు, ప్రచారం ద్వారా యుద్ధం చేశాయి. ఈ రెండు దేశాలూ ఒకదానిపై ఒకటి భౌతిక దాడులకు దిగలేదు. ఒకదానితో ఒకటి నేరుగా యుద్ధంలోకి దిగలేదు. కాబట్టి దీనిని ప్రచ్చన్న యుద్ధం అంటారు.

5. ఈ ప్రచ్చన్న యుద్ధం వల్ల అమెరికా, రష్యా ల మధ్య తీవ్ర ఘర్షణపూరిత వాతావరణం ఉండేది. ఒకదానితో ఒకటి పోటీపడి అణ్వాయుధాల నిల్వలను పెంచుకోసాగాయి.

6. 1945 నుండి రెండు దేశాల వద్ద అణ్వాయుధాల నిల్వలు పెరిగిపోయాయి.

7. 1965 నాటికి అమెరికా వద్ద అత్యధిక అణ్వాయుధాల నిల్వలు సుమారు 32000 ఉన్నాయి.

8. 1985 నాటికి రష్యా వద్ద అత్యధిక అణ్వాయుధాల నిల్వలు సుమారు 45000 ఉన్నాయి.

9. 1985 సం. తరువాత నుండి అణ్వాయుధాల నిల్వలలో తగ్గుదల వచ్చింది.

10. ఆయుధ పోటీని తగ్గించి, అణ్వాయుధాలను నాశనం చెయ్యవలసిందిగా యు యస్ యస్ ఆర్, అమెరికా లపై ప్రజలు ఒత్తిడి చేయడం వల్ల ఈ రెండు దేశాలు సంప్రదింపులు జరిపి ఆయుధ పోటీని, నిల్వలను తగ్గించుకొన్నాయి.

11. 1985 – 1991 మధ్య అణు పరీక్షలపై నిషేధం విధించారు.


12. 1991 లో వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం మీద సంతకాలు చేసారు. ఈ ఒప్పందం 2001 లో అమలు అయినపుడు అప్పటికున్న అన్ని వ్యూహాత్మక అణ్వాయుధాలలో 80 శాతాన్ని తొలగించారు.

13. 1991లో యు యస్ యస్ ఆర్ రద్దు అవడంతో ప్రచ్చన్నయుద్ధం ముగిసింది.

14. 2005 నాటికి అమెరికా వద్ద అణ్వాయుధాల నిల్వలు సుమారు 10000, రష్యా వద్ద సుమారు 15000 ఉన్నాయి.


15. యుద్ధం అంటూ వస్తే ఇరు పక్షాలకూ తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి సంప్రదింపులు, చర్చలు ద్వారా దేశాల మధ్య తగువులను పరిష్కరించుకోవాలి.

www.bestsocialteacher.com





1. పై పటం దేని గురించి తెలియచేస్తుంది?
   జ. ప్రచ్ఛన్న యుద్ధంలో సైనిక ఒప్పందాలైన నాటో, వార్సా ఒప్పందాల గురించి తెలియచేస్తుంది.
2. నాటో ని విస్తరించండి. జ. ఉత్తర అట్లాంటిక్ సంధి వ్యవస్థ (NATO - North Atlantic Treaty Organistion)
3. నాటో ఎప్పుడు ఏర్పడింది? జ. 1949 లో
4. నాటో స్థాపన దేశాలేవి? లేదా నాటో ను స్థాపించిన దేశాలేవి?
   జ. యూరప్ లోని యునైటెడ్ కింగ్ డమ్, ఫ్రాన్స్, నార్వే, డెన్మార్క్, ఐస్ లాండ్, బెల్జియం, నెదర్లాండ్స్, పోర్చుగల్, ఇటలీ మరియూ లగ్జెంబర్గ్ మరియూ ఉత్తర అమెరికా లోని అమెరికా, కెనడా లు కలిసి నాటో ను స్థాపించాయి.
5. నాటో లో ఉన్న ఆసియా దేశం ఏది? జ. టర్కీ (టర్కీ ఆసియా లో ఎక్కువగా, యూరప్ లో కొద్దిగా విస్తరించి ఉంది)
6. నాటో లో 1952 లో చేరిన దేశాలేవి? జ. గ్రీస్, టర్కీ
7. నాటో లో పశ్చిమ జర్మనీ ఎప్పుడు ప్రవేశించింది? జ. 1955
8. నాటో లో స్పెయిన్ ఎప్పుడు ప్రవేశించింది? జ. 1982 లో
9. వార్సా ఒప్పందం ఎప్పుడు జరిగింది? జ. 1955
10. వార్సా ఏ దేశానికి రాజధాని? జ. పోలాండ్
11. వార్సా ఒప్పందంలోని ప్రారంభ దేశాలేవి? జ. రష్యా, బల్గేరియా, చెకోస్లోవేకియా, పోలాండ్, హంగరీ, రుమేనియా, అల్బేనియా
12. వార్సా ఒప్పందం లో తూర్పు జర్మనీ ఎప్పుడు చేరింది? జ. 1956 లో
13. వార్సా ఒప్పందం నుంచి అల్బేనియా ఎప్పుడు వైదొలగింది? జ. 1968 లో
14. నాటో లో గాని, వార్సా ఒప్పందం లో గాని లేని యూరప్ దేశాలను పేర్కొనండి.
    జ. స్వీడన్, ఫిన్ లాండ్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఐర్లాండ్, మాల్టా, సైప్రస్, శాన్ మారినో, వాటికన్ సిటీ, మొనాకో, అండొర్రా
15. నాటో లో గాని, వార్సా ఒప్పందం లో గాని లేని ఆఫ్రికా దేశాలను పేర్కొనండి. జ. మొరాకో, అల్జీరియా, ట్యునీషియా

పటం 2 : 1947 నుంచి నేటివరకు పాలస్తీనా కోల్పోయిన భూమి





1. పై పటం ఏమి తెలియ చేస్తుంది? జ. 1947 నుండి నేటి వరకూ పాలస్తీనా కోల్పోయిన భూమిని తెలియచేస్తుంది.
2. పాలస్తీనా తన భూభాగాన్ని క్రమంగా కోల్పోవడానికి కారణం ఏమిటి?
   జ. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న యూదులు పాలస్తీనా భూభాగంలోకి వచ్చి స్థిరపడి ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పరచుకోవడం
3. పాలస్తీనా భూభాగం లో యూదులు ఏర్పరచిన దేశం ఏది? జ. ఇజ్రాయిల్
4. యూదులు పాలస్తీనా ను ఏ విధంగా భావిస్తారు? జ. వాగ్దత్త భూమి గా భావిస్తారు.
5. అరబ్బులు, యూదులు మధ్య ఏర్పడిన ఘర్షణ ను ఏమంటారు? జ. పశ్చిమ ఆసియా సంక్షోభం అంటారు.
6. 1947 విభజన ప్రణాళిక గురించి రాయండి.
   జ. 1947లో ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీని ప్రకారం పాలస్తీనాను రెండుభాగాలుగా చేసి ఒకటి అరబ్బులకు, మరొకటి యూదులకు కేటాయించారు.
7. ఇజ్రాయిల్ ఎప్పుడు ఏర్పడింది? జ. 1948 లో
8. 1967 లో అరబ్బులకు, ఇజ్రాయిల్ కు మధ్య జరిగిన యుద్ధంలో ఇజ్రాయిల్ ఏ ఏ భూభాగాలను ఆక్రమించింది?
   జ. గాజా, గోలాన్ హైట్స్, వెస్ట్ బ్యాంక్
9. 1967 యుద్ధంలో ఇజ్రాయిల్ ఏ దేశం పై దాడి చేసి దాని వాయుదళాన్నంతటినీ విధ్వంసం చేసింది? జ. ఈజిప్టు పై
10. ఈజిప్టు, ఇజ్రాయిల్ పై దాడి చేయడానికి కారణం ఏమిటి?
    జ. పాలస్తీనా లో ఉన్నవారు అరబ్బులు. ఈజిప్టులో ప్రజలు కూడా అరబ్బులే. అందుకే అరబ్బు దేశాలైన ఈజిప్టు, జోర్డాన్, సిరియా, ఇరాక్, లెబనాన్ దేశాలు పాలస్తీనా లోని అరబ్బుల కోసం ఇజ్రాయిల్ పై దాడి చేశాయి.
11. PLO ని విస్తరించుము. జ. పాలస్తీనా విముక్తి సంఘం (PLO – Palestinian Liberation Organisation)
12. పాలస్తీనా విముక్తి సంఘం ఎప్పుడు, ఎక్కడ ఆవిర్భవించింది? జ. 1964 లో జోర్డాన్ దేశంలో
13. ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా ఉగ్రవాద చర్యలకు పాలడిన పి. ఎల్. ఓ. నాయకుడెవరు? జ యాసర్ అరాఫత్
14. పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి అంతిమంగా యాసర్ అరాఫత్ ఏమి చేసాడు?
    జ. యాసర్ అరాఫత్ ఉగ్రవాదాన్ని విడిచిపెట్టాడు. ఇజ్రాయిల్ ను గుర్తించాడు. పాలస్తీనియన్ల స్వయంపాలనకు సబంధించి అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాడు.
15. పాలస్తీనియన్ దేశానికి అధ్యక్షుడుగా ఎవరు పనిచేసారు? జ. యాసర్ అరాఫత్




1. పై గ్రాఫు దేనిని తెలియచేస్తుంది? జ. 1988 నుంచి 2011 వరకూ ఇండియా, పాకిస్తాన్ దేశాలు చేసిన సైనిక ఖర్చు గురించి.
2. పై గ్రాఫు కి ఆధారం ఏది? జ. స్టాక్ హోం అంతర్జాతీయ శాంతి పరిశోధన సంస్థ ప్రచురణలు ( ఈ సంస్థ స్వీడన్ లో ఉంది)
3. భారతదేశ సైనిక ఖర్చు (రూపాయలలో), పాకిస్తాన్ సైనిక ఖర్చు (రూపాయలలో) లను పోల్చండి?
   జ. 1988 నుంచి 2011 వరకూ భారత దేశ సైనిక ఖర్చు, పాకిస్తాన్ సైనిక ఖర్చు కంటే ఎక్కువగా ఉంది.
4. భారతదేశ సైనిక ఖర్చు (రూపాయలలో), పాకిస్తాన్ సైనిక ఖర్చు (రూపాయలలో) కంటే ఎందుకు ఎక్కువగా ఉంది?
   జ. జనాభా లోనూ, వైశాల్యం లోనూ భారతదేశం, పాకిస్తాన్ కంటే పెద్దది. కాబట్టి భారత దేశ సైనిక ఖర్చు ఎక్కువగా ఉంది.
5. జిడిపి లో శాతంగా భారతదేశ సైనిక ఖర్చు, పాకిస్తాన్ సైనిక ఖర్చులను పోల్చండి.
   జ. జిడిపి లో శాతంగా భారతదేశ సైనిక ఖర్చు, పాకిస్తాన్ సైనిక ఖర్చు కంటే 1988 నుంచి 2008 వరకూ తక్కువగానే ఉంది. 2009 నుంచి రెండు దేశాల సైనిక ఖర్చులు జిడిపి లో శాతంగా ఇంచుమించు సమానంగా ఉన్నాయి.
6. జిడిపి లో శాతంగా భారతదేశ సైనిక ఖర్చు గురించి విశ్లేషించండి.
   జ. 1988 నుంచి జిడిపి లో శాతంగా భారతదేశ సైనిక ఖర్చు హెచ్చు తగ్గులకు లోనవుతూ ఉంది.
   1988 లో సైనిక ఖర్చు జిడిపి లో సుమారు 3.5 శాతం ఉండగా అది 2011 నాటికి సుమారు 3 శాతంకి తగ్గింది.
7. జిడిపి లో శాతంగా పాకిస్తాన్ సైనిక ఖర్చు గురించి విశ్లేషించండి.
   జ. 1988 నుంచి జిడిపి లో శాతంగా పాకిస్తాన్ సైనిక ఖర్చు హెచ్చు తగ్గులకు లోనవుతూ ఉంది.
   1988 లో సైనిక ఖర్చు జిడిపి లో సుమారు 6 శాతం ఉండగా అది 2011 నాటికి సుమారు 3 శాతంకి తగ్గింది.
8. ఇండియా, పాకిస్తాన్ ల మధ్య ఎన్నిసార్లు యుద్ధం వచ్చింది? జ. 4 సార్లు (1947-48 లో, 1965 లో, 1971 లో, 1999 లో)
9. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ని, భారతదేశం ఆధీనంలో ఉన్న జమ్మూ కాశ్మీర్, లడఖ్ ప్రాంతాలనీ వేరు చేసే రేఖ ఏది?
   జ. వాస్తవాధీన రేఖ
10. 1965 యుద్ధ సమయం లో భారతదేశ ప్రధాని ఎవరు? జ. లాల్ బహదూర్ శాస్త్రి
11. 1965 యుద్ధ సమయం లో పాకిస్తాన్ లో అధికారంలో ఉన్న సైనిక నియంత ఎవరు? జ. జనరల్ ఆయూబ్ ఖాన్
12. 1965 లో కాల్పుల విరమణకు అంగీకరించేటట్లు భారతదేశం, పాకిస్తాన్ లను ఒప్పించిన ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఎవరు?
    జ. యుథాంట్
13. 1971 లో భారతదేశం, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం ఎందుకు జరిగింది?
    జ. తూర్పు పాకిస్తాన్ (బంగ్లాదేశ్) ని పాకిస్తాన్ నుంచి విముక్తి చేయటం కోసం భారతదేశం, పాకిస్తాన్ ల మధ్య యుద్ధం వచ్చింది.
14. కార్గిల్ యుద్ధం ఎప్పుడు వచ్చింది? జ. 1999 లో

# 21. సమకాలీన సామాజిక ఉద్యమాలు




1. పై పటం దేని గురించి తెలియ చేస్తుంది? జ. నర్మదా నది పరీవాహక ప్రాంతంలో జల విద్యుత్తు పథకాలు గురించి
2. నర్మదా నది ఏ ఏ రాష్ట్రాల గుండా ప్రవహిస్తుంది? జ. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల గుండా
3. నర్మదా నది ఏ సముద్రం లో కలుస్తుంది? జ. అరేబియా సముద్రం లో
4. నర్మదా నది ఏ వైపు నుండి ఏ వైపుకి ప్రవహిస్తుంది? జ. తూర్పు నుంచి పడమర వైపుకి
5. నర్మదా నది ఎక్కడ పుట్టింది? జ. మధ్యప్రదేశ్ లోని అమర్ కంటక్ వద్ద
6. నర్మదా నది ఏ ఏ పర్వతాల మధ్య ఉన్న పగులు లోయ ద్వారా ప్రవహిస్తుంది? జ. వింధ్య, సాత్పురా పర్వతాల మధ్య
7. నర్మదా నది గుజరాత్ లోని ఏ ప్రాంతం దగ్గర అరేబియా సముద్రంలో కలుస్తుంది? జ. బ్రోచ్ (బారుచ్)
8. నర్మదా నది పై నిర్మించిన అన్ని ఆనకట్టల లో కెల్లా పెద్ద ఆనకట్ట ఏది? జ. సర్దార్ సరోవర్ ఆనకట్ట
9. సర్దార్ సరోవర్ ఆనకట్ట ఏ రాష్ట్రం లో ఉంది? జ. గుజరాత్
10. ఈ పటం లో చూపబడిన జలవిద్యుత్ పథకాలు ఏవి?

    జ. మధ్య ప్రదేశ్ లోని జలవిద్యుత్ పథకాలు:- బార్గి జలవిద్యుత్ పథకం, రాణి అవంతి బాయి జల విద్యుత్ పథకం, తవ జలవిద్యుత్ పథకం, ఇందిరాసాగర్ జల విద్యుత్ పథకం, ఓంకారేశ్వర్ జల విద్యుత్ పథకం.

    గుజరాత్ లోని జల విద్యుత్ పథకం:- సర్దార్ సరోవర్ జల విద్యుత్ పథకం.
11. సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళన ను ఏమంటారు? జ. నర్మదా బచావో ఆందోళన్
12. **CHPH, RBPH అంటే ఏమిటి? జ. Canal Head Power House, River Bed Power House ఈ రెండూ సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ లో భాగాలు**
13. ఇందిరాసాగర్ ప్రాజెక్ట్ ఏ నది పై, ఏ రాష్ట్రంలో కలదు? జ. ఇందిరాసాగర్ ప్రాజెక్ట్ నర్మదా నది పై, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కలదు.
14. నర్మదా నదిపై ఆనకట్టలు కట్టడానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడానికి కారణాలేమిటి?

    జ. ప్రజలు నిర్వాసితులు కావడం, ప్రజలు ఉపాధి కోల్పోవడం, జీవ వైవిధ్యత దెబ్బతినడం, సారవంతమైన భూభాగం కోల్పోవడం, అడవులు, పొలాలు, ప్రజలు, జంతువులు నివసించే ప్రాంతాలు మునిగిపోవడం మొదలైనవి.
15. నర్మదా బచావో ఆందోళన్ తో సంబంధమున్న నాయకురాలు ఎవరు? జ. మేధా పాట్కర్
16. బహుళార్థ సాధక ప్రాజెక్ట్ అనగానేమి?

    జ. ఈ ప్రాజెక్ట్ వలన విశాల భూభాగాలకు సాగునీరు అందించడం, పెద్ద మొత్తంలో విద్యుత్తును ఉత్పత్తి చేయడం, వరదలు, కరువులను నియంత్రించడం మొదలైన అనేక ఉపయోగాలు ఉన్నాయని దీనికి బహుళార్థ సాధక ప్రాజెక్ట్ అనే పేరు వచ్చింది.